

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్ : fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-9-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 227 పేజీలు: 10+4 వెల: 6.50



కేంద్రం నిర్వహిస్తున్నా రాష్ట్రం ముందుకు రాదా? విమోచన దినోత్సవంపై ప్రశ్నించిన కిషన్‌రెడ్డి 2

అంతరిక్షంలో అమెరికా ఆయుధాల మోహరింపు 5


# రూ.2 వేలు దాకా లావాదేవీలు ఉచితం




యుపిఐ చెల్లింపులపై కేంద్రం కీలక ఆదేశాలు

రూపే డెబిట్ కార్డుకు కూడా వర్తింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** దేశవ్యాప్తంగా కోట్లాది మంది యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.2వేల వరకు జరిపే యుపిఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు విధించరాదని స్పష్టం చేసింది. ఇదే నిబంధన రూపే ఆధారిత డెబిట్ కార్డుల ద్వారా చేసే చెల్లింపులకు కూడా వర్తిస్తుందని పేర్కొంటూ సోమవారం అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007లోని సెక్షన్ 10ఏ కింద ఈ >>2

# 22ఏపై అసెంబ్లీలో నేడే చర్చ

## విపక్షాలకు కౌంటర్‌పై మంత్రులతో సిఎం రేవంత్ సుదీర్ఘ మంతనాలు

**హైదరాబాద్,సెప్టెంబరు15,ప్రభాతవార్త:** బుధవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశం జరుగనుంది. సభా సమావేశంలో 22ఏపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమాధానం ఇవ్వనున్నారు. రెండు రోజుల క్రితం జరిగిన చర్చలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మూడు గంటల పాటు మాట్లాడి విపక్షాలు లేవనెత్తిన అంశాలపై సమాధానం ఇచ్చారు. అయితే 22ఏపై మరింత మాట్లాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటులో ఉన్న మంత్రులతో భేటీ అయ్యారు. మంగళవారం సాయంత్రం ఎంసీహెచ్‌ఆర్డీలో సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో 22ఏతో పాటు ఇతర ముఖ్యమైన అంశాలపైనా చర్చించినట్లు సమాచారం. 22ఏ భూముల అంశంపై తెలంగాణ ప్రభుత్వం కీలక కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. అసెంబ్లీలో 22ఏ అంశంపై చర్చ జరగనున్న నేపథ్యంలో నిషేధిత భూముల విషయంలో నెలకొన్న సమస్యలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వాటికి పరిష్కారం చూపే మార్గాలపై మంత్రుల సలహాలను సీఎం రేవంత్ రెడ్డి తీసుకోనున్నారని తెలుస్తోంది. ఈ సందర్భంగా 22ఏ జాబితాపై సీఎం రేవంత్‌కు రెవెన్యూ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, >>2



మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో సిఎం రేవంత్‌తో భేటీ అయిన రహీమ్ ఆగా ఖాన్

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి..

సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రిని పునరుద్ధరించండి

ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5తో సిఎం రేవంత్ రెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రిన్స్ రహీమ్ ఆగా >>2

# సిఎంతో ఎలాంటి గొడవల్లేవు



భిన్నాభిప్రాయాలొచ్చినా సర్దుకుంటాయి..

బిసి మహిళా మంత్రి బర్తరఫ్ బాధకలిగించింది

నెలాఖరులోగా వర్కింగ్‌ప్రెసిడెంట్ల నియామకం

మీడియాతో చిట్‌చాట్‌లో పిసిసి చీఫ్ మహేష్ గౌడ్

**హైదరాబాద్,సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో నావేవ్‌లెంగ్త్ మ్యాచ్ అయిందనీ ఆయనతో నాకు ఎక్కడా గొడవ జరగలేదు టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సిఎల్‌పిలో విలేఖరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ పార్టీలో డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ సహజమే మా మధ్య గ్యాప్ ఉందని పత్రికల్లో వస్తుంది కానీ గొడవ లేదు సిఎం తో అభిప్రాయ భేదాలు వచ్చినా సాయంత్రానికే సరిచేసుకున్నామనీ పార్టీ విషయంలో సిఎం ఎప్పుడూ జోక్యం చేసుకోలేదనీ వివరణ ఇచ్చారు. టిపిసిసి రెండేళ్ల ప్రయాణం ఎంతో ఉత్సాహంగా సాగింది టిపిసిసి పదవిని బాధ్యతగా, సంతృప్తిగా నిర్వహించా అని సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యకర్తలకు భరోసా కల్పించాను పార్టీకి బలాన్ని చేకూర్చాను పార్టీని బూత్ స్థాయి వరకు బలోపేతం చేశాను, రెండేళ్లు సాఫీగా పార్టీని ముందుకు తీసుకెళ్లాను చిన్నచిన్న ఇబ్బందులు వచ్చినా అవలీలగా అధిగమించాను >>2



# రేపు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ రాక

తెలంగాణ విమోచన దినోత్సవానికి హాజరు

**హైదరాబాద్, సెప్టెంబరు15, ప్రభాతవార్త:** ఈనెల 17వ తేదీన హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ >>2

# 'శాంతా'పై సర్కార్‌కు చుక్కెదురు



పిటిషన్‌ను కొట్టివేసిన 'సుప్రీం'

సర్వే పూర్తయ్యాక వాస్తవాలు తెలుస్తాయి: హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. హైదరాబాద్‌లోని 40 ఎకరాల భూమి శాంతా శ్రీరామ్ సంస్థకే చెందుతుందని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్‌కు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. హైకోర్టు తీర్పును సకాలంలో సవాలు చేయలేదన్న సుప్రీంకోర్టు తగిన సమయంలో దాఖలు చేయకపోవడంతో విచారణకు తీసుకోలేమని స్పష్టం చేసింది. దీంతో జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. సికింద్రాబాద్ ప్రాంతంలో వివాదాస్పద భూమి ప్రైవేటు(శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్) వారికి చెందినదే అని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కేవియట్ దాఖలు చేసింది. కాగా ఈ భూమి వ్యవహారంలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కేసు నమోదైన సంగతి తెలిసిందే.. >>2





Creative Visualisation. Images used are for illustration purposes only. | Applicable T&C available at the dealership. | **As certified by Kantar IMRB for an OEM platform for end-to-end usage as on November 28, 2025. | #543 km range: Certified range; actual results may vary by driving conditions and usage. | Assured buyback plan is available on payment basis with the option of 3 years/45 000 km or 4 years/60 000 km ownership plans (whichever is earlier). The program is offered through an insurance company. e VITARA comes with standard warranty of 3 years/1 00 000 km (whichever is earlier) with an option of extending the same on payment basis to 5 years/1 40 000 km and service activated coverage for 6th to 8th year for EV related components. Offers are subject to availability of stock, and valid till limited period.



పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ రాత పరీక్షను మళ్లీ నిర్వహించాలంటూ మంగళవారం పాట్నాలో ఆందోళన చేస్తున్న అభ్యర్థులు

## 22ఎపై అసెంబ్లీలో నేడే చర్చ

>> ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతోపాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. సిఎం వద్ద జరిగిన సమీక్షలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం అసెంబ్లీలో 22ఎ, ఎల్ ఎన్‌ఓపై చర్చ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహం గురించి వారు చర్చించారు. కాగా, 22ఎ జాబితాలో ఉన్న భూముల విషయంలో నిజమైన భూ యజమానులు, కొనుగోలు దారులు ఇబ్బందులు పడకుండా అవసరమైన వెసులుబాటు కల్పించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అసెంబ్లీలో కొనసాగనున్న చర్చలో 22ఎపై ప్రభుత్వం తరఫున స్పష్టత ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

గతంలో 22ఎ భూముల విషయంలో జరిగిన పరిణామాలు, ప్రస్తుతం ఉన్న సమస్యలు,ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభలో వివరించే అవకాశం ఉంది. అదే విధంగా అసెంబ్లీలో 22ఎ అంశాన్ని ఎలా ప్రస్తావించాలి, ప్రతిపక్షాల విమర్శలకు ఏ విధంగా సమాధానం ఇవ్వాలనే దానిపైనా మంత్రులతో చర్చించారని సమాచారం. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న భూ అక్రమాల అంశాన్ని కూడా బుధవారం సభలో ప్రస్తావించాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. 22ఎ భూముల వ్యవహారంలో అసలు సమస్యకు కారణాలేంటి? గతంలో భూముల కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి? ఎవరి హయాంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు? అనే అంశాలను సభా వేదికగా సీఎం వివరించే అవకాశం ఉంది.

ఒకవైపు ప్రభుత్వ నిర్ణయంపై స్పష్టత ఇవ్వడంతోపాటు, మరోవైపు నిజంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులకు వెసులుబాటు కల్పించేలా పరిష్కార మార్గాలను మంత్రులతో సమావేశంలో అన్వేషించినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ ఈ సమస్య లేదు కదా? 22ఎ సమస్య ఎందుకొచ్చింది? వివాదాంగా మారడానికి అసలు కారణాలు ఏంటి? అని సీఎం అధికారులను ప్రశ్నించినట్లు సమాచారం. దీనిపై రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేశ్ కుమార్ వివరాలు తెలియజేసినట్లు తెలిసింది. 22ఎ సమస్యలు ఎప్పటి నుంచో ఉన్నాయని పేర్కొన్నారు. నిషేధిత భూముల జాబితాను అప్‌డేట్ చేయాలంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకే గతేడాది చివర్లో జిల్లా కలెక్టర్లు సంతకాలు చేసిన ప్రతులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారని సీఎంకు వివరించారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉత్పన్నమయ్యాయి? ఏ మేరకు పరిష్కరించామనే వివరాలను కూడా ఆయన సీఎంకు చెప్పారు. హైదరాబాద్ పరిసర జిల్లాల్లోనే సమస్య ఎక్కువగా కనిపించిందని, వచ్చిన దరఖాస్తుల్లోనన్నిటిని పరిష్కరించినట్లు వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ భూ సమస్యల పరిష్కారంపై ఎక్కువగా దృష్టి సారించాలంటూ సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రికి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## గ్లోబల్ సమ్మిట్‌కు రండి

>> ఖాన్-5ను కోరారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు రామకృష్ణారావుతో పాటు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, అగా ఖాన్ ఫౌండేషన్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 తండ్రి, దివంగత ఆగా ఖాన్-4 మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఫౌండేషన్ తరఫున చేపడుతున్న కార్యక్రమాలను ఆయన కొనియాడారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకుని ఇటీవలే ప్రారంభించుకున్న విషయాన్ని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు సీఎం గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో పునరుద్ధరించిన కుతుబ్ షాహీ టూంబ్స్ ప్రారంభోత్సవంలో తాము కలిసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. మూసీ పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసా, మూసా నదుల సంగమంగా ఏర్పడిన మూసీ ఆక్రమణలకు గురికావడంతో పాటు కాలుష్య కోరల్లో చిక్కుకుందన్నారు. మూసీని పునరుజ్జీవింపజేసి నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని సీఎం కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా గుర్తించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-5 ఆసక్తి కనబరిచారు. ఫ్యూచర్ సిటీని ఎక్కడ నిర్మిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే అమెజాన్ వంటి ప్రముఖ సంస్థలు ఫ్యూచర్ సిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం వెల్లడించారు. డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు సీఎం తెలిపారు. సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5ను సీఎం ఆహ్వానించారు. సమ్మిట్‌లో 100కు పైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటారని, వ్యాపార అవకాశాల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని సీఎం వివరించారు. ఇటీవల బ్రిటన్, అమెరికా పర్యటనల్లో వివిధ ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల గురించి సీఎం సలహాదారు రామకృష్ణారావు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు వివరించారు. మరోవైపు, ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా కోరారు. పర్యాటక రంగంలో ఆలగా ఖాన్ ఫౌండేషన్ పాత్రను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ గుర్తు చేశారు.

### రూ.2 వేలు దాకా

## లావాదేవీలు ఉచితం

>> మార్పులను నోటిపై చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం, రూ. 2వేల వరకు చేసే యూపీఐ, రూపే డెబిట్ కార్డు చెల్లింపులపై బ్యాంకులు గానీ, ఇతర పేమెంట్ సంస్థలు గానీ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయకూడదు.

ఈ విధానాల్లో డబ్బులు పంపే వారిపైనా, స్వీకరించే వారిపైనా ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించింది. ఇటీవల యుపిఐ లావాదేవీలపై ఛార్జీలు విధించవచ్చనే ప్రచారం జరగడంతో వినియోగదారులలో ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

**నెమ్మదిగా చార్జీలకు తెరతీశారు: రాహుల్‌గాంధీ మండిపాటు**

యుపిఐపై చార్జీల విధింపునకు కేంద్ర ప్రభుత్వం తలుపులు తెరిచిందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. రూ. 2వేలకు మించిన యుపిఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) విధించే అవకాశం కల్పించారని ఆరోపించారు.

ప్రధాని నరేంద్ర మోడీపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "యుపిఐపై చార్జీలు విధించేందుకు మోడీ ప్రభుత్వం నిశ్శబ్దంగా తలుపులు తెరిచింది. రూ. 2వేలకు మించిన యుపిఐ వ్యాపార లావాదేవీలపై ఇప్పుడు ఎండిఆర్ విధించవచ్చు అని రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఇలాంటి లావాదేవీలు మొత్తం యుపిఐ లావాదేవీల్లో పరిమాణం పరంగా ఐదు శాతం మాత్రమే ఉన్నా.. మొత్తం లావాదేవీల విలువలో దాదాపు 65శాతం వాటా కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు.

వ్యాపారులపై ఎండిఆర్ విధించినా ఆ భారాన్ని చివరకు వినియోగదారులే భరించాల్సి వస్తుందని రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తంచేశారు.

### వారం - వర్జ్యం

16-09-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, శుక్లపక్షం, ఉత్తర కార్తె,
తి.పంచమి ఉ.9.01, న.విశాఖ సా.5.25
వ.రా.9.50 - రా.11.36
దు : ఉ.11.37 - మ.12.26
రాహు మ.12.00-మ.1.30
శుభ స. ఉ.6.00 - ఉ.7.00

### వార్తాఫలం

**మేషం** : అగ్రిమెంట్స్ వాయిదా పడతాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలుగుతారు.

**వృషభం** : ఆధ్యాత్మిక సంబంధమైన కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం.

**మిథునం** : సన్నిహిత వర్గం వలన లబ్ధి పొందగలుగుతారు. మధ్యవర్తి వ్యవహారాలు లాభిస్తాయి. శుభవార్తా శ్రవణం.

**కర్కాటకం** : తనఖాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. సన్నిహిత వర్గం వలన లబ్ధి పొందగలుగుతారు.

**సింహం** : అలంకార సంబంధమైన వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**కన్య** : మాట మీద నిలబడే వ్యక్తిగా పేరును పొందుతారు. క్రొత్త ప్రణాళికలను రూపొందించుకుంటారు.

**తుల** : క్రయవిక్రయాలలో లబ్ధిని పొందుతారు. బంధుమిత్రుల ప్రశంసలను అందుకుంటారు. ఉద్యోగస్తులకు అనుకూలం.

**వృశ్చికం** : మౌనాన్ని ఎక్కువగా పాటిస్తారు. అదృష్టాన్ని కన్నా కృషిని ఎక్కువగా నమ్ము కుంటారు. టెండర్స్, కాంట్రాక్టర్స్ లభిస్తాయి.

**ధనుస్సు** : న్యాయపరమైన వివాదాలకు సంబంధించి కొన్ని ఋజువులు లభిస్తాయి. ముక్కుసూటితనంగా వ్యవహరిస్తారు.

**మకరం** : నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేసే సూచనలు గోచరిస్తున్నాయి. శుభ వార్తలను వింటారు. కాంట్రాక్టర్స్ లభిస్తాయి.

**కుంభం** : మౌఖిక ఒప్పందాలు జరుగవలసిన చోట అగ్రిమెంట్స్ జరుగుతాయి. వ్యాపారస్తులకు అనుకూలం.

**మీనం** : చేతి వృత్తి పనివారికి, ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్తులకు సానుకూలం. సహాయ సహకారాలను అందుకుంటారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 'శాంతా'పై సర్కార్‌కు చుక్కెదురు


>> కాగాలోతుకుంటలో 40 ఎకరాల భూవివాదంలో రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. కాలపరిమితి ముగియడంతో సాంకేతిక కారణాలతో సుప్రీంకోర్టు ఆపిటిషన్‌ను కొట్టివేసిందని పేర్కొన్న రంగనాథ్ సుప్రీంకోర్టు ఆదేశాలతో అన్ని భాగస్వామ్య వర్గాలు, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అలాగే జనరల్ ల్యాండ్ రిజిస్టర్ 243లో పేర్కొన్న 119 ఎకరాల భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని, సర్వే ద్వారా లోతుకుంట భూమి హద్దులు, వాస్తవ పరిస్థితులు స్పష్టంగా బయటపడతాయన్నారు. అలాగే లోతుకుంటలోని సర్వే నంబరు 1, 2లోని శాంతాశ్రీరాం బిల్డర్స్ లేఔట్‌కు ప్రస్తుతం హైడ్రా కాపాడిన ప్రభుత్వ భూమికి మధ్య దూరం దాదాపు 3 కిలోమీటర్ల వరకూ ఉందని హైడ్రా హైకోర్టుకు విన్నవించింది. సర్వే నంబర్ 1, 2 కు సంబంధించి ప్రైవేట్ భూమిపై ఉన్న కోర్టు ఉత్తర్వులకు జీఎల్‌ఆర్ నంబర్ 243, 255కు ఎలాంటి సంబంధం లేదని హైడ్రా వాదించింది. ఈ వివాదంపై ఇటు ప్రభుత్వం, అటు నిర్మాణ సంస్థ ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించడంతో విచారణ జరిపిన సుప్రీంకోర్టు సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసింది.

## సిఎంతో ఎలాంటి గొడవల్లేవు

>> ఇదంతా ఒక టీం వర్క్‌గా అందరు సహకరించడం వల్లే జరిగిందని చెప్పుకొన్నారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్, దీపాదాస్ మున్షీ సహకారంతో పార్టీని నడిపాను. సిఎం రేవంత్ తో కలిసి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం అని ఆకాంక్షను వ్యక్తంచేశారు. డీలిమిటేషన్ లేకపోతే తెలంగాణలో 17కి 17 లోక్‌సభ సీట్లు గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కుల సర్వేతో తెలంగాణలో నిజమైన సామాజిక న్యాయం జరిగిందనీ,రాహుల్ గాంధీ ఆశయం కుల సర్వేను శాస్త్రీయంగా, సమర్థవంతంగా నిర్వహించిన రేవంత్‌కు ధన్యవాదాలు అని అన్నారు. కుల సర్వేను కేంద్రం తొక్కిపెట్టడం దురదృష్టకరం అని ఆవేదన చెందారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమనీ అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా కుల సర్వే అమలు చేస్తామనీ తెలిపారు. ఎఐసిసి ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని బూత్ స్థాయి వరకు తీసుకెళ్లామనీ సర్పంచ్ ఎన్నికల్లో 57 శాతం వరకు బిసిలు గెలిచారని వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా బిసిలకు 50 శాతం సీట్లు ఇచ్చామనీ ఎఐసిసి ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపికలో కొత్త విధానం అమలు చేశామనీ ఢిల్లీ నుంచి అబ్జర్వర్లను పంపించి సమీక్షించిన తర్వాత డిసిసి అధ్యక్షులను ప్రకటించామనీ తన హయాంలో నిర్ణయాలను మనం చేసుకొన్నారు. బిసి మంత్రిని తొలగించి నప్పుడు నేను కూడా బాధపడ్డా సురేఖను తొలగించడానికి కారణాలు మీకు తెలుసు ఎఐసిసి నిర్ణయం మేరకే సురేఖపై చర్యలు తీసుకున్నాం అని వ్యాఖ్యనించారు. క్రమశిక్షణ తప్పి హద్దు దాటితే ఎవరిపైనా చర్యలు తప్పవు, క్రమశిక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఎఐసిసి నిర్ణయించిందని ఆయన తెలిపారు. నా అధ్యక్షతన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించామనీ ఇదొక తృప్తి అని అన్నారు. రెండేళ్ల ప్రయాణం ఎలాంటి లోటుపాట్లు లేకుండా సాగిందనీ పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లామనీ అన్నారు. ఈ నెలాఖరులోపు వీలైనంత త్వరగా వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం పూర్తి చేస్తాం అని చెప్పారు. సొసైటీ నియామకాల్లో మండల అధ్యక్షుల నిర్ణయానికే ప్రాధాన్యత,కార్యకర్తల విషయంలో ఎమ్మెల్యేలు కొంత ఇబ్బంది పెట్టినా మండల అధ్యక్షుల అభిప్రాయానికి ప్రాధాన్యం ఇచ్చామనీ మండల అధ్యక్షుల నిర్ణయానికి ప్రాధాన్యంపై ఎఐసిసి నుంచి ప్రత్యేక అనుమతి తీసుకున్నా మనీ తెలిపారు. ఎంఎల్ఎ టికెట్ల విషయంలో డిసిసి అధ్యక్షుల అభిప్రాయం కీలకం అనిచెప్పారు. పిఎసిలో ఎంఎల్ఎ టికెట్ చర్చకు ముందు డిసిసి అధ్యక్షుడి అభిప్రాయం తీసుకుంటామనీ తెలిపారు. కాంగ్రెస్‌లో పదవులు కోరుకుంటేరావు.. మనం చేసే పనిని బట్టి పదవులు వస్తాయి అని అన్నారు. కేబినెట్‌లో 4-5 మంది బిసిలకు చోటు కల్పించాలని డిమాండ్ చేస్తున్నా కానీ నాకు మంత్రి పదవి ఇవ్వాలని ఎవరినీ సంప్రదించలేదు అని తెలిపారు. భవిష్యత్‌లో తెలంగాణకు బిసి సిఎం అయ్యే అవకాశం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారుప్రస్తుతం బిసిసిఎం లేకపోయినా.. భవిష్యత్‌లో ఎప్పుడైనా బిసిసిఎం కావడం ఖాయం వచ్చే ఎన్నికల్లో నా జిల్లా నుంచే పోటీ చేస్తాను అని ధీమా వ్యక్తంచేశారు. బిజెపి కనీసం రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా బిసిని చేయలేదనీ బిసిని సిఎం చేస్తామంటే బిజెపిని ఎలా నమ్మాలి? అని ప్రశ్నించారు. ఏఐ టెక్నాలజీని మంచికంటే చెడుకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారుప్రస్తుతం ఏది నిజమో.. ఏది అబద్ధమో తెలియని పరిస్థితి ఉందనీ అన్నారు. సిఎంగా కెసి ఆర్ ఫెయిల్ అయ్యారుఫోర్త్ సిటీ రేపోమాపో పూర్తయ్యే సిటీ కాదు ఫోర్త్ సిటీపై హరీశ్‌రావు వంటి వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారనీ ఆవేద చెందారు.కాంగ్రెస్ గ్రౌండ్‌లో బలంగా ఉందనీ, హైడ్రా మూసీ ప్రాజెక్టు లక్ష కోట్ల ప్రాజెక్టు కాదు మూసీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారనీ అన్నారు. 22ఎ ఎక్కడ ప్రారంభమైందీ,ఎవరు తీసుకొచ్చారో పూర్తిగా చదివితే అర్థ మవుతుందనీ సామాన్యులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం మా బాధ్యత అని చెప్పారు.

### రేపు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ రాక

>> ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత కార్యదర్శులు, పోలీసు అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, ఈనెల 17న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ వస్తున్నారని తెలిపారు. 17న ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకొని ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖలు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నాయని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీపీ సీవీ ఆనంద్, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ, హైదరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమీషనర్లు సజ్జనార్, సుమతి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అన్నా దురై జయంతి సందర్భంగా మంగళవారం చెన్నైలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉధయనిధి స్టాలిన్, కనిమొళి, ఎ రాజా తదితరులు

### అఫ్ఘాన్‌పై భారత్

## విజయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** పర్యాటక అఫ్ఘనిస్తాన్ జట్టుతో మూడు మ్యాచ్ టీ-20 సిరీస్‌లో భాగంగా మంగళవారం ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో జరిగిన రెండో టి20 మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధించింది. 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే టాస్ గెలిచిన భారత జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా, అఫ్ఘనిస్తాన్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 159 పరుగులు మాత్రమే చేసింది. అఫ్ఘన్ బ్యాటర్లలో కెప్టెన్ ఇబ్రహీం జద్రమ్ (37), రషీద్ ఖాన్ (28), డార్విష్ ఒమర్జాయ్ (26), మొహమ్మద్ నబీ(20) మినహా ఎవరూ రాణించలేదు. భారత బౌలర్లలో నితీశ్ కుమార్ రెడ్డి 3 వికెట్లు పడగొట్టగా, అర్ష్‌దీప్ రెండు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం 160 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి భారత జట్టు 14.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. సంజూశాంసన్ (57) అర్ధసెంచరీతో రాణించగా, అభిషేక్ శర్మ(39), ఇషాన్ కిషన్ 38 సమయోచితంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు.


**AU SMALL FINANCE BANK**

**నమోదిత కార్యాలయం: 19-A ధులేశ్వర్ గార్డెన్, జైపూర్, రాజస్థాన్, ఇండియా, 302001.**
**www.au.bank.in**

**బంగారంపై రుణం-"ఏది ఎక్కడ ఎలా ఉన్నదీ అక్కడ అలా" ప్రాతిపదికపై వేలం ప్రకటన**

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") నుండి బంగారంపై రుణ సౌకర్యాలు పొందిన క్రింద పేర్కొన బడిన రుణగ్రహీత/లు వారి రుణ బకాయి మొత్తాలను చెల్లించవలసినదిగా నోటీసులు జారీ చేయడమైనది. రుణ గ్రహీత/లు అతని/వారి బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఇందులో నిర్దేశించబడిన పద్ధతి ప్రకారం క్రింద పేర్కొనబడిన శాఖలలో 16 అక్టోబర్ 2026న ఉ.11.00 - మ.3.00 (సమయం) మధ్య తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు/వస్తువులు యొక్క వేలం మేము బలవంతపు చర్యగా నిర్వహించటానికి వస్తోంది. దివంగతులైన రుణగ్రహీతల విషయంపై వారి చట్టబద్ధమైన వారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి. పై వేలం నిర్వహించడం ఒకవేళ విఫలమైతే బ్యాంక్ పేర్కొన్నట్లుగా తెలియపరచవలసిన అవసరం లేకుండానే మరొక వేలం నిర్వహించటానికి దానికి హక్కు రిజర్వ్ అయుతన్నదని దయచేసి గమనించవలసినదిగా ఇందుమూలముగా తెలియజేస్తున్నాము.

**భౌతిక వేలం శాఖ వివరాలు**

నర్సంపేట - L25660002291292 L26660000056568 L25660002137404 L25660002203900 L25660002134669 L25660002247406 | నక్కలగుట్ట వరంగల్ L26660000661929 L9001090159444230 L25660002155759 L25660002292700 L9001090159315734 L9001090158637348 L26660000161400 | ఖమ్మం L25660002177477 L25660002152225 L25660002201374 L25660002151766 L25660002247146 బోధన్ - L25660002293798 L25660002229301 L25660002060357 L25660002228203 L26660000252419 L9001090158370032 L25660002178865 L25660002152705 | జగిత్యాల్ - L26660000659024 L26660000473173 L9001090458023808 L25660002104716 L25660002252996 L25660002243064 L25660002088845 పరకాల - L25660002186290 L25660002132923 L25660002202012 L9001090158994397 L25660002130826 L25660002287420 L26660000157018 L25660002172586 L25660002130436 L25660002213401 L26660000461096 L25660002124378 L26660000032554 మహబూబాబాద్- L25660002182037 L9001090158922770 L25660002160289 L25660002125966 L25660002247016 L25660002251358 L26660000679986 L25660000903797 L25660002290074 L25660002212743 L25660002110955 L25660000934538 L25660002289146 L25660002129979 | జనగాం - L25660002048481 L9001090158361550 L25660002138342 L25660002238074 L25660002139970 L25660002134539 L25660002208061 | కాటారం - L26660000400222 L25660002248655 L25660002168685 వనపర్తి - L25660002153943 L26660000185185 L25660002080659 L25660002238254 | సిద్దిపేట - L25660002084402 L25660002139210 L25660002283797 L25660002254463 L25660002097047 L25660002249873 | నాగర్ కర్నూల్ -L25660002131615 L25660000882095 L25660002242355 L25660002250280 L25660002241017 L9001090158569204 L25660002250990 | కొడంగల్ - L25660002099544 L25660002282579 L25660002071946 L25660002091848 L25660002207743 | జహీరాబాద్ - L25660002190642 | సంగారెడ్డి -L25660002184604 L25660002184344 L25660002295555 L25660002184174 L25660002284165 | ఆర్మూర్ -L25660002143952 L26660000188869 L25660002050506 L26660000030827 L25660002164862 L26660000195906 L26660000189307 L25660000925835 షాద్‌నగర్ - L25660002272258 | కరీంనగర్ - L25660002152435 L25660000877885 L25660002154151 L25660002154611 | హుజూరాబాద్ కరీంనగర్ -L25660002234241 L25660002141325 L25660002286512 L25660002233713 L25660002114567 L25660002205906 L25660002213091 L25660002269785 L25660002088415 L25660002183655 L25660002213031 L26660000308526 L25660002105665 | యాదాద్రి భువనగిరి - L25660002170830 L25660002132203 L25660002186320 | హన్మకొండ, వరంగల్ - L25660002284365 L25660002061895 L25660002191410 L9001090159380153 L25660002084542 L25660002178085 L25660002277839 L25660002060317 L25660002149941 L25660002196521 L26660000214992 L25660002277919 L9001090158714471 L25660002284745 | సూర్యాపేట - L25660002044198 L25660002116794 L25660002104826 L25660002153093 L25660002207823 L25660002218032 L25660002152595 L25660000822809 L25660002064180 | వేములవాడ - L25660002132303 L9001090159120081 L26660000293311 L25660002086468 L25660002052413 L25660002087436 L25660002291582 L25660000801269 L25660002211585 L25660002280383 L25660002164952 L25660002218672 L25660002276821 L26660000183018 L25660002078334 | గజ్వేల్ - L26660000739824 L9001090459434891 L25660002252096 L26660000086191 మణుగూరు - L25660002123800 L25660002106273 | చౌటుప్పల్ - L25660000793952 మిర్యాలగూడ - L25660002282359 L9001090458022685 L25660002220357 L9001090157604724 L9001090158494355 L25660002269665 | ఘన్‌పూర్ - L25660002236967 L25660002255271 L25660000918859 L25660002198327 L25660002161427 L25660002222354 L26660000198200 | నల్గొండ - L25660000928340 L25660002104156 L25660001688203 L25660002128431 | గద్వాల్ - L25660002049359 | జోగిపేట - L25660002286932 L25660002192378 L25660002216395 L25660002273186 L25660000771204 L25660002074481 L25660002292040 L25660002235099 L25660002115595 | కామారెడ్డి -L26660000196404 L9001090158379330 L25660002284825 L25660002158844 L26660000045869 L25660002091708 | మెదక్ - L26660000121626 L25660002146376 L25660002050626 L25660002062574 L25660002265452 L25660002194115 L25660002195843 L25660002271020 L25660002282479 | వికారాబాద్ - L25660002096335 L25660002064260 | భూపాలపల్లి -L25660002271810 L25660002199745 | ములుగు - L25660002277859 | వనస్థలిపురం -L25660002245210 L25660002173955 L25660002267778 | చిట్యాల -L25660002150408 L25660002223902 L25660002101992 నారాయణపేట - L9001090458562222 L25660002084222 L25660002158114 L25660002221615 L25660002197029 | మంథని - L25660002182017 L25660002179584 L25660002186420 L9001090158855622 L25660002157805 L25660002220447 L25660002218552 L25660001458596 L25660002064270 | బాన్సువాడ - L25660002129709 L25660002153813 L25660002148673 అచ్చంపేట - L26660000217176 L25660002193026 L25660002087746 | తొర్రూరు - L25660002060767 L25660002277359 L25660002119568 L25660002154521 L25660002289426 L25660002268806 L25660002228253 | ధర్మారం - L25660002156127 L25660002179324 L9001090158779412 L25660002234501 దుబ్బాక - L9001090159400103 | సుల్తానాబాద్ -L9001090157118653 రోడ్ నం. 1 బంజారా హిల్స్ హైదరాబాద్- L25660002170180 | మహబూబ్‌నగర్ -L9001090158733512 L26660000572066 | హుస్నాబాద్ - L26660000228006 L25660002256239 | కోదాడ - L25660002294826 | తల్లాడ - L25660002064030 పెద్దపల్లి - L25660002266390 L25660002259684 L25660002072745 L25660002158624 L25660002220337 L25660002210656 | మోత్కూరు - L25660002235159 L25660002278897 రామాయంపేట - L25660002191350 | జమ్మికుంట - L26660000814613 | కొత్తగూడెం - L25660002230628 L25660000786495 | సత్తుపల్లి - L25660002070728 | నారాయణఖేడ్ - L25660002134239 | వివేకానంద నగర్ కూకట్‌పల్లి - L25660002127903 | హిమాయత్ నగర్ హైదరాబాద్ -L9001090158415855

గమనిక : 1. ఒకవేళ భౌతికంగా వేలం విఫలమైతే వెబ్‌లింక్ - https://gold.samil.in ఉపయోగించటం ద్వారా ఇ-వేలం నిర్వహించవచ్చును.
2. ఒకవేళ ప్రతిపాదించబడిన వేలం విఫలమైతే తర్వాతి వేలం కొరకు ఈ నోటీసును ముందస్తు-ప్రకటనగా దయచేసి పరిగణించవలెను.
3. వేలం యొక్క ప్రారంభానికి ముందు అందుబాటులో ఏర్పాటు చేసిన బిడ్ ఫారమ్‌లోని రూఢీ అయిన నియమాలు మరియు నిబంధనలకు లోబడి వేలం ఉంటుంది.

సం/- మేనేజర్, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 07382361574, E-mail: ECHSSTNHQSECBAD@GMAIL.COM**

**EMPLOYMENT NOTICE**

1. ECHS Cell, Headquarters Telangana and Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical staff on contractual basis for a period of 12 months for ESMs/ Widows of deceased soldiers and 11 months for civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana and Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary | Vac | Location of Vacancies |
|---|---|---|---|---|
| Medical Specialist | MD/MS in General Medicine | 1,30,000/- | 04 | Chittoor, Giddalur, Golconda & Secunderabad-I |
| Medical Officer | MBBS | 95,000/- | 22 | Anantapur, Giddalur (03), Guntur (02), Kadapa, Khammam, Kurnool, Mahabubnagar, Nellore, Secunderabad-I (08), Secunderabad-II, Sainikpuri & Vijayawada |
| Dental Officer | BDS | 95,000/- | 10 | Eluru, Golconda, Guntur, Karimnagar, Kurnool, Nellore, Secunderabad-I (2), Sainikpuri & Vijayawada |
| Officer-in-Charge | Graduate (Retired Defence Offr Drawing Pension from CDA) | 95,000/- | 03 | Chittoor, Guntur & Khammam |
| Dental A/T/H | Diploma in Dental Hygienist/ Class-I DH/DORA Course (Armed Forces) | 36,500/- | 06 | Anantapur, Eluru, Kadapa, Karimnagar, Khammam, & Nellore |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 36,500/- | 12 | Anantapur, Chittoor, Golconda, Guntur, Kadapa, Khammam, Mahabubnagar, Nellore, Secunderabad-I (02), Secunderabad-II & Vijayawada |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 36,500/- | 07 | Anantapur, Karimnagar, Khammam, Mahabubnagar, Sainikpuri, Secunderabad-I, Secunderabad-II |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 36,500/- | 01 | Secunderabad-II |
| Nursing Assistant | BSc Nursing, GNM/ Diploma/ Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 36,500/- | 03 | Chittoor, Golconda & Mahabubnagar |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 36,500/- | 03 | Giddalur, Golconda & Secunderabad-I |
| Data Entry Operator/Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 29,200/- | 04 | Anantapur, Eluru, Golconda & Secunderabad-I |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 21,800/- | *02 (In lieu vac) | Secunderabad-I (*01 x RCH) |
| Female Attendant | Literate | 21,800/- | 02 | Mahabubnagar & Sainikpuri |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 21,800/- | 04 | Eluru, Golconda, Secunderabad-II & Sainikpuri |
| Safaiwala | Literate | 21,800/- | 08 | Anantapur, Eluru, Golconda, Karimnagar, Khammam, Mahabubnagar, Sainikpuri & Secunderabad-II |
| Peon | 8th Class or GD Trade (Armed Forces) | 21,800/- | 05 | Eluru, Guntur, Karimnagar, Secunderabad-II & Sainikpuri |

**PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY**

**2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES.** For additional details, contact on Tele No **07382361574** & email ID : **echsstnhqsecbad@gmail.com** during working hours. Preference will be given to the Ex-Servicemen as per merit. **3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad-500010, Telangana by **04 Oct 2026 (1800 hours)**. Any application received after **04 Oct 2026** will not be accepted. **Online applications will not be accepted. 4) Written Test cum Interview Date, Timing & Venue. Date & time of written test will be intimated to all accepted applicants through email. Candidates meeting the Qualitative Requirements will only be called for written test. Subsequently only written test qualified candidates will be called for interview.** Candidates must bring all the original educational certificates, work experience certificate, registration certificate (medical and para medical staff) discharge book, PPO, Service Records, PAN Card, Aadhar Card and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible. **5)** Final selection is based on the overall merit. No representation in this regard will be entertained. **6)** Selected candidates will have to undergo 10 days On Job Training (OJT) without pay and allowances.

**NOTE : CANDIDATES NOT SUBMITTING COMPLETE / INCORRECT DOCUMENT WILL NOT BE CALLED FOR WRITTEN TEST/INTERVIEW**

# బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోండి

## రాష్ట్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకురాలు ఇందిరాశోభన్ ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** అసెంబ్లీ ప్రాంగణంలో విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులు, ఇతర అధికారుల పట్ల అత్యంత అసభ్యంగా ప్రవర్తించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి ఆమె ఒక లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు. చట్టసభల పవిత్రతను మంటగలుపుతూ, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన సదరు ప్రజా ప్రతినిధులపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వారు పోటీ చేయకుండా అడ్డుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఎన్నికల సంఘం ద్వారానే ఏ పౌరుడికైనా ఓటు హక్కు లభిస్తుందని, అలాంటి ఓటర్ల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులే, ఇలా ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమంటే ఓట్లను దుర్వినియోగపరచడమే అవుతుందన్నారు. ఈ నెల 7న తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణం వద్ద బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన పేరుతో సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించారని ఇందిరాశోభన్ తన ఫిర్యాదులో ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసుల ముందే కనీస ఇంగితజ్ఞానం లేకుండా తమ టీ షర్టులు విప్పేసి అర్ధనగ్నంగా ప్రదర్శనకు దిగారని మండిపడ్డారు. అంతేకాకుండా ఇతర పోలీసు అధికారుల కాలర్లు పట్టుకుని దాడికి యత్నించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఆమె విమర్శించారు. చట్టాలను అమలు చేసే పోలీసుల పట్ల, అందులోనూ మహిళా అధికారుల పట్ల చట్టసభల ప్రతినిధులే ఇలా అమానుషంగా ప్రవర్తించడం వారి నైతిక పతనానికి నిదర్శనమని ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని సిసిటివిఫుటేజీలు, వీడియోల ఆధారంగా సమగ్ర విచారణ జరిపించాలని ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. నైతిక పతనం, రాజ్యాంగ విలువల ఉల్లంఘన కింద ఈ ఘటనను పరిగణించి బాధ్యులైన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ తరహా నేరపూరిత మనస్తత్వం ఉన్న వ్యక్తులు భవిష్యత్తులో తిరిగి చట్టసభల్లో అడుగుపెడితే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మహిళా నాయకులు రేణుక గౌడ్, రజని, జోత్స్న తదితరులు ఎలక్షన్ కమిషన్ ను కలిసిన వారిలో ఉన్నారు.

**వేలం ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి సమాచారం నిమిత్తం ప్రకటించునది ఏమనగా, హైదరాబాద్ దుండిగల్, ఎయిర్ ఫోర్స్ అకాడమీ యొక్క ప్రాంగణంలోని 22 నం.ల ఆకుపచ్చని నిట్టనిలువు చెట్లు, 29-09-2026న ఉ.11.30 గం. వద్ద తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ సర్కిల్, సికింద్రాబాద్ - 500003, డిఫెన్స్ ఎస్టేట్ కార్యాలయం యొక్క ఆఫీస్‌లో జరుగనున్న బహిరంగ వేలం ద్వారా విక్రయించబడునని ప్రకటించడమైనది. ఆ చెట్లు కాంట్రాక్టర్‌కు లోకేషన్ వద్ద 28.09.2026న ఉ.11.00 గం. వద్ద చూపబడును. ఉద్దేశ్యం గల కాంట్రాక్టర్లు స్థానిక మిలటరీ అథారిటీ (మొబైల్ నం. 9701008764)తో సంప్రదించి సదరు చెట్లను తనిఖీ మరియు వీక్షించటానికి అనుమతి పొందవచ్చును.

సం/- డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్
T & AP సర్కిల్, సికింద్రాబాద్

AU SMALL FINANCE BANK
నమోదిత కార్యాలయం: 19-A ధులేశ్వర్ గార్డెన్, జైపూర్, రాజస్థాన్, ఇండియా, 302001.
www.au.bank.in

**బంగారంపై రుణం-"ఏది ఎక్కడ ఎలా ఉన్నదీ అక్కడ అలా" ప్రాతిపదికపై వేలం ప్రకటన**

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") నుండి బంగారంపై రుణ సౌకర్యాలు పొందిన క్రింద పేర్కొన బడిన రుణగ్రహీత/లు వారి రుణ బకాయి మొత్తాలను చెల్లించవలసినదిగా నోటీసులు జారీ చేయడమైనది. రుణ గ్రహీత/లు అతని/వారి బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున అందులో నిర్దేశించబడిన పద్ధతి ప్రకారం క్రింద పేర్కొనబడిన శాఖలలో **16 అక్టోబర్ 2026న ఉ.11.00 - మ.3.00 (సమయం)** మధ్య తాకట్టు పెట్టిన బంగారు ఐటమ్‌లు/వస్తువులు యొక్క వేలం మేము బలవంతపు చర్యగా, నిర్వర్తించటానికి ప్రపోజ్ చేస్తున్నాం. దివంగతులైన రుణగ్రహీతల విషయమై వారి చట్టబద్ధమైన వారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి. పై వేలం నిర్వర్తించడం ఒకవేళ విఫలమైతే బ్యాంక్ ముందస్తుగా తెలియపరచవలసిన అవసరం లేకుండానే మరొక వేలం నిర్వర్తించటానికి దానికి హక్కు రిజర్వ్ అయి ఉన్నదని దయచేసి గమనించవలసినదిగా ఇందుమూలముగా తెలియజేస్తున్నాము.

**భౌతిక వేలం శాఖ వివరాలు**

నర్సంపేట - L25660002291292 L26660000056568 L25660002137404 L25660002203900 L25660002134669 L25660002247406 | నక్కలగుట్ట వరంగల్ L26660000661929 L9001090159444230 L25660002155759 L25660002292700 L9001090159315734 L9001090158637348 L26660000161400 | ఖమ్మం L25660002177477 L25660002152225 L25660002201374 L25660002151766 L25660002247146 బోధన్ - L25660002293798 L25660002229301 L25660002060357 L25660002228203 L26660000252419 L9001090158370032 L25660002178865 L25660002152705 | జగిత్యాల్ - L26660000659024 L26660000473173 L9001090458023608 L25660002104716 L25660002252996 L25660002243064 L25660002088845 పరకాల - L25660002186290 L25660002132923 L25660002202012 L9001090158994397 L25660002130826 L25660002287420 L26660000157018 L25660002172586 L25660002130436 L25660002213401 L26660000461096 L25660002124378 L26660000032554 మహబూబాబాద్- L25660002182037 L9001090158922770 L25660002160289 L25660002125966 L25660002247016 L25660002251358 L26660000679986 L25660000903797 L25660002290074 L25660002212743 L25660002110955 L25660000934538 L25660002289146 L25660002129979 | జనగాం - L25660002048481 L9001090158361550 L25660002138342 L25660002238074 L25660002139970 L25660002134539 L25660002208061 | కాటారం - L26660000400222 L25660002248655 L25660002168685 వనపర్తి - L25660002153943 L26660000185185 L25660002080659 L25660002238254 | సిద్దిపేట - L25660002084402 L25660002139210 L25660002283797 L25660002254463 L25660002097047 L25660002249873 | నాగర్ కర్నూల్ -L25660002131615 L25660000882095 L25660002242355 L25660002250280 L25660002241017 L9001090158569204 L25660002250990 | కొడంగల్ - L25660002099544 L25660002282579 L25660002071946 L25660002091848 L25660002207743 | జహీరాబాద్ - L25660002190642 | సంగారెడ్డి -L25660002184604 L25660002184344 L25660002295555 L25660002184174 L25660002284165 | ఆర్మూర్ -L25660002143952 L26660000188869 L25660002050506 L26660000030827 L25660002164862 L26660000195906 L26660000189307 L25660000925835 షాద్‌నగర్ - L25660002272258 | కరీంనగర్ - L25660002152435 L25660000877885 L25660002154151 L25660002154611 | హుజూరాబాద్ కరీంనగర్ -L25660002234241 L25660002141325 L25660002286512 L25660002233713 L25660002114567 L25660002205906 L25660002213091 L25660002269785 L25660002088415 L25660002183655 L25660002213031 L26660000308526 L25660002105665 | యాదాద్రి భువనగిరి - L25660002170830 L25660002132203 L25660002186320 | హన్మకొండ, వరంగల్ - L25660002284365 L25660002061895 L25660002191410 L9001090159380153 L25660002084542 L25660002178085 L25660002277839 L25660002060317 L25660002149941 L25660002196521 L26660000214992 L25660002277919 L9001090158714471 L25660002284745 | సూర్యాపేట - L25660002044198 L25660002116794 L25660002104826 L25660002153093 L25660002207823 L25660002218032 L25660002152595 L25660000822809 L25660002064180 | వేములవాడ - L25660002132303 L9001090159120081 L26660000293311 L25660002086468 L25660002052413 L25660002087436 L25660002291582 L25660000801269 L25660002211585 L25660002280383 L25660002164952 L25660002218672 L25660002276821 L26660000183018 L25660002078334 | గజ్వేల్ - L26660000739824 L9001090459434891 L25660002252096 L26660000086191 మణుగూరు - L25660002123800 L25660002106273 | చౌటుప్పల్ - L25660000793952 మిర్యాలగూడ - L25660002282359 L9001090458022685 L25660002220357 L9001090157604724 L9001090158494355 L25660002269665 | ఘన్‌పూర్ - L25660002236967 L25660002255271 L25660000918859 L25660002198327 L25660002161427 L25660002222354 L26660000198200 | నల్గొండ - L25660000928340 L25660002104156 L25660001688203 L25660002128431 | గద్వాల్ - L25660002049359 | జోగిపేట - L25660002286932 L25660002192378 L25660002216395 L25660002273186 L25660000771204 L25660002074481 L25660002292040 L25660002235099 L25660002115595 | కామారెడ్డి -L26660000196404 L9001090158379330 L25660002284825 L25660002158844 L26660000045869 L25660002091708 | మెదక్ - L26660000121626 L25660002146376 L25660002050626 L25660002062574 L25660002265452 L25660002194115 L25660002195843 L25660002271020 L25660002282479 | వికారాబాద్ - L25660002098335 L25660002064260 | భూపాలపల్లి -L25660002271810 L25660002199745 | ములుగు - L25660002277859 | వనస్థలిపురం -L25660002245210 L25660002173955 L25660002267778 | చిట్యాల -L25660002150408 L25660002223902 L25660002101992 నారాయణపేట - L9001090458562222 L25660002084222 L25660002158114 L25660002221615 L25660002197029 | మంథని - L25660002182017 L25660002179584 L25660002186420 L9001090158855622 L25660002157805 L25660002220447 L25660002218552 L25660001458596 L25660002064270 | బాన్సువాడ - L25660002129709 L25660002153813 L25660002148673 అచ్చంపేట - L26660000217176 L25660002193026 L25660002087746 | తొర్రూరు - L25660002060767 L25660002277359 L25660002119568 L25660002154521 L25660002289426 L25660002268806 L25660002228253 | ధర్మారం - L25660002156127 L25660002179324 L9001090158779412 L25660002234501 దుబ్బాక - L9001090159400103 | సుల్తానాబాద్ -L9001090157118653 రోడ్ నం. 1 బంజారా హిల్స్ హైదరాబాద్- L25660002170180 | మహబూబ్‌నగర్ -L9001090158733512 L26660000572066 | హుస్నాబాద్ - L26660000228006 L25660002256239 | కోదాడ - L25660002294826 | తల్లాడ - L25660002064030 పెద్దపల్లి - L25660002266390 L25660002259684 L25660002072745 L25660002158624 L25660002220337 L25660002210656 | మోత్కూరు - L25660002235159 L25660002278897 రామాయంపేట - L25660002191350 | జమ్మికుంట - L26660000814613 | కొత్తగూడెం - L25660002230628 L25660000786495 | సత్తుపల్లి - L25660002070728 | నారాయణఖేడ్ - L25660002134239 | వివేకానంద నగర్ కూకట్‌పల్లి - L25660002127903 | హిమాయత్ నగర్ హైదరాబాద్ -L9001090158415855

గమనిక : 1. ఒకవేళ భౌతికంగా వేలం విఫలమైతే వెబ్‌లింక్ - https://gold.samil.in ఉపయోగించటం ద్వారా ఇ-వేలం నిర్వహించవచ్చును.
2. ఒకవేళ ప్రతిపాదించబడిన వేలం విఫలమైతే తర్వాతి వేలం కొరకు ఈ నోటీసును ముందస్తు-ప్రకటనగా దయచేసి పరిగణించవలెను.
3. వేలం యొక్క ప్రారంభానికి ముందు అందుబాటులో ఏర్పాటు చేసిన బిడ్ ఫారమ్‌లోని రూఢీ అయిన నియమాలు మరియు నిబంధనలకు లోబడి వేలం ఉంటుంది.

సం/- మేనేజర్, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# తెలంగాణ విమోచన దినోత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం

## సికిందరాబాద్ పెరేడ్‌గ్రౌండ్‌లో హైదరాబాద్ ముక్తి దివస్ వేడుకల రిహార్సల్స్‌ను తిలకించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** దేశమంతటా 1947 ఆగస్టు 15న స్వాతంత్య్ర వేడుకలు చేసుకుంటుంటే ఆనాడు నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో మనకు స్వాతంత్య్రం రాలేదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 17న సికింద రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన దినోత్సవ (హైదరాబాద్ ముక్తి దివస్) ఏర్పాట్లను మంగళవారం మంత్రి కిషన్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో గ్రామ గ్రామాన రజాకార్లు హింసావులపై దాడులు, దమనకాండ కొనసాగించి భయంకరమైన వాతావరణాన్ని సృష్టించారని వ్యక్తం చేశారు. ఆనాడు నిజాం పెట్టిన బాధలను భరించి తెలంగాణ ఆత్మగౌరవం కోసం ప్రాణాల ర్పించిన సమర యోధులను స్మరించుకోవడం కోసమే కేంద్ర ప్రభుత్వం అధికారికంగా హైదరాబాద్ ముక్తి దివస్‌ను ప్రారంభించిందన్నారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి భయపడి తెలంగాణ విమోచన వేడుకలు జరుపకుండా తప్పించుకుంటున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కేంద్ర సాయుధ బలగాల కవాతు (పెరేడ్) రిహార్సల్స్ (సాంస్కృతిక సన్నాహాలను వీక్షించారు. ఈ నెల 17న జరగబోయే ఈ వేడుకల నిర్వాహణ, భద్రత,ట్రాఫిక్ మళ్లింపు, వివిధ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ ముక్తి దివస్ వేడుకలు అత్యంత వైభవంగా ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతం చేయాలని అధికా రులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద, బిజెపి నేతలతో కలిసి పరిశీలించారు. ఈ నెల 17న పెరేడ్‌గ్రౌండ్‌లో జరిగే వేడుకలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్, షెకావత్‌లతోపాటు పార్లమెంట్ సభ్యులు, ప్రముఖులు, బిజెపి నేతలు పెద్దసంఖ్యలో తరలి రావాలని సూచించారు. ఈ వేడుకల్లో తెలంగాణ ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు.




సికిందరాబాద్ పెరేడ్‌గ్రౌండ్‌లో తెలంగాణ విమోచన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి ఈటల రాజేందర్, బోర్డు మెంబర్ భానుక నర్మద

# 19 నుంచి రుతుపవనాల తిరోగమనం

## పశ్చిమ రాజస్థాన్ నుంచి మొదలుకానున్న ఉపసంహారణ: ఐఎండి




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** దేశంలో నైరుతి రుతుపవనాల తిరోగమన ప్రక్రియ ప్రారంభానికి సమయం ఆసన్నమైందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అధికా రికంగా వెల్లడించింది. ఈ నెల 19వ తేదీ నుంచి పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి రుతుపవనాల ఉపసంహరణకు పరిస్థితులు అను కూలంగా మారుతున్నాయని ఒక ప్రకటనలో పేర్కొంది. సాధారణంగా సెప్టెంబర్ 17న ప్రారంభం కావాల్సిన ఈ ప్రక్రియ, ఈ యేడాది రెండు రోజులు ఆలస్యంగా మొద లవుతోంది. రాజస్థాన్‌లో ఉపసంహరణ ప్రారంభమైన ప్పటికీ మధ్య, తూర్పు, దక్షి ణ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో సెప్టెంబరు 21 వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని ఐఎండి స్పష్టం చేసింది. ముఖ్యంగా 18 నుంచి 20 మధ్య కోస్తాంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ యేడాది ఎల్ నినో ప్రభావం రుతుపవనాలపై తీవ్రంగా పడింది. సెప్టెంబరు 13 నాటికి దేశవ్యాప్తంగా 15శాతం మేర వర్షపాత లోటు నమోదైంది. ముఖ్యంగా దక్షి ణ భారతదేశంలో 28శాతం తక్కువ వర్షపాతం నమోదవడం గమనార్హం. రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో 43శాతం, కర్ణాటకలో 29 శాతం, కేరళలో 27శాతం మేర వర్షపాత లోటు ఏర్పడింది.

# ఎపి మాజీ డిప్యూటీ సిఎం ఆళ్ల నాని గుండెపోటుతో కన్నుమూత

## మూడుసార్లు ఏలూరు ఎమ్మెల్యేగా విజయం

**ఏలూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన సీనియర్ నేత, మాజీ డిప్యూటీ సిఎం ఆళ్ల నాని (కృష్ణ శ్రీనివాస్) ఇకలేరు. మంగళవారం ఉదయం విశాఖపట్నంలోని సీతమ్మధారలో గుండెపోటుతో మృతి చెందారు. ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆయన మృతితో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాజకీయవర్గాల్లో విషాదం నెలకొంది. సౌమ్యుడు, మిత భాషి, అజాతశత్రువుగా పేరొందిన ఆళ్ల నాని కులమతాలకు అతీ తంగా అందరితో సత్సంబంధాలు కొనసాగించారు. క్రమశిక్షణతో జీవనం సాగించిన ఆయన ఆకస్మిక మరణం అభిమానులు, అను చరులను తీవ్రదిగ్భ్రాంతికి గురిచేసింది. 1969 డిసెంబరు 30న జన్మించిన ఆళ్ల నాని 1990 దశకంలో యువజన నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1994 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అనంతరం కాంగ్రెస్‌లో కీలక నేతగా ఎదిగి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. ఏలూరు నియోజకవర్గం నుంచి 2004, 2009, 2019 ఎన్నికల్లో విజయం సాధించి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం అనంతరం జగన్ వెంట నడిచిన ఆయన 2014 ఎన్ని కల్లో ఏలూరు నుంచి పోటీచేసి ఓటమి చెందారు. 2017లో ఎమ్మెల్సీగా ఎన్నికై 2019 వరకు కొనసాగారు. అనంతరం ఎమ్మెల్సీ పదవికి రాజీనామాచేసి 2019 సాధారణ ఎన్నికల్లో ఏలూరు నుంచి ఘనవిజయం సాధించారు. 2019-24 మధ్య ఎపి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు వైద్యసేవలు మరింత చేరువ చేయడంలో కీలకపాత్ర పోషించారు. రాష్ట్రస్థాయి రాజ కీయాల్లోనూ సౌమ్య నేతగా, అజాతశత్రువుగా గుర్తింపు పొందారు. ఏలూరులో రాజకీయ పరిణామాల నేపథ్యంలో 2024 ఆగస్టు 9న వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసిన ఆయన, 2025 ఫిబ్రవరి 13న ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. అనంతరం విశాఖలోని సీతమ్మధారకు నివాసం మార్చుకున్నారు. మంగళవారం రాత్రి ఆయన పార్థివదేహాన్ని అంబులెన్స్‌లో ఏలూరుకు తీసుకువచ్చారు. అభిమానులు, అనుచరులు, వివిధ పార్టీల నాయకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపి పుట్టా మహేశ్‌కుమార్‌తోపాటు పలువురు రాజకీయ నాయకులు ఆళ్ల నాని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



ఎపి మాజీ డిప్యూటీ సిఎం ఆళ్ల నాని

# మిలటరీ ఆయుధాల చోరీ నిందితుడు

## మల్లేశ్ కస్టడీ కోరుతూ పోలీసుల పిటిషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌లోని మిలటరీ విభా గం మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాలు, మందుగుండు సామాగ్రి దొంగి లించిన మాజీ సైనికుడు ఉప్పుటోళ్ల మల్లేశ్ అలియాస్ రాజును వారం రోజుల కస్టడీ కోరుతూ బొల్లారం పోలీసులు మంగళవారం సికిందరాబాద్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత శుక్రవారం రాజును అరెస్టుచేసి శనివారం రిమాండుకు తరలించడం విదితమే.

అదేరోజున అతని వద్ద లభ్యమైన చోరీ అయిన అన్ని ఆయుధాలను పోలీసులు కోర్టులో డిపాజిట్ చేశారు. గత ఆగస్టు నెల 30న అర్ధరాత్రి సమయంలో రాజు తాను గతంలో పనిచేసిన మద్రాస్ రెజిమెంట్ విభాగం నుంచి నాలుగు ఎకె 47, ఒక ఇన్సాస్ తుపాకులతోపాటు ఆరు పిస్టళ్లు, మరో సివిల్ విభాగం పిస్టల్, రాత్రిల్లో చూడగలిగే బైనాక్యూలర్, రెండువేల వరకు తూటాలు చోరీ చేయగా దీనిపై మరుసటి రోజున మిలటరీ అధికారులు బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. తాను దొంగిలించిన ఆయుధాలను, మందు గుండు సామాగ్రిని రాజు నాగర్‌కర్నూలు జిల్లాలోని జంగారెడ్డిగూడ మండ లం శ్రీపురంలో మామగారి ఇంట్లో గొయ్యితీసి దాచివుంచగా వాటిని పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. పాక్ ఉగ్రవాదుల హస్తంపై వస్తున్న వార్తల్లో నిజం ఏమేరకు వుంది? అనే అంశాలను నిగ్గు తేల్చేందుకు రాజును కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు పోలీసులు నిర్ణయించారు. ఈ నేప థ్యంలో రాజును కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా ఈ పిటిషన్‌ను కోర్టు విచారణకు స్వీకరించి దీనిపై అభ్యం తరాలు తెలపాలని నిందితుడికి నోటీసులు జారీ చేసింది.

# పెద్దపల్లిలో సెంట్రల్ వర్సిటీ పెట్టండి

## ప్రధాని మోడీకి మాజీ ఎంపి గొట్టె భూపతి లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** పెద్దపల్లి పార్లమెంట్ నియో జకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎంపి గొట్టె భూపతి మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాశారు. పెద్దపల్లి ప్రాంతంలో సింగరేణి కాలరీస్, రామగుండం ఎన్‌టిపిసి, ఎరువుల కర్మా గారం, తదితర ఎన్నో భారీ పరిశ్రమలు ఉన్నా యి. వీటితోపాటు మధ్యతరహా పరిశ్రమలు ఉన్నా యని, వీటన్నింటిలో తెలంగాణ రాష్ట్ర వాసులే కాకుండా దేశం నలుమూలల నుంచి ఎంతో మంది ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఈ ప్రాంతానికి తరలివచ్చారని మాజీ ఎంపి భూపతి ప్రధానికి రాసిన లేఖలో వివరించారు. దశాబ్దాల నుంచి ఈ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకుని జీవనం సాగిస్తున్న వారు కూడా ఉన్నారని ఉదా హరణలతో పేర్కొన్నారు. ఉద్యో గులు, కార్మికుల పిల్లలు పెద్దపల్లి ప్రాంతంలోని ప్రైవేటు కాలేజీలు, సంస్థల్లో చేరడానికి చాలా సమస్యలున్నాయని, అందులో ప్రధానమైనది ఆర్థిక సమస్య అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యా సంస్థ ఏర్పాటు చేయాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిశ్రమలు, సంస్థలతోపాటు ప్రైవేటు పరిశ్రమలు, సంస్థల్లో వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఉపాధి పొందుతున్నారు. వీరందరినీ దృష్టిలో పెట్టుకుని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. తక్షణమే ఈ విషయంపై దృష్టి సారించి, పారిశ్రామిక పట్టణాలుగా గుర్తింపు పొందిన పెద్దపలి లేదా గోదావరిఖని ప్రాంతాల్లో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపి గొట్టె భూపతి ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా చర్యలు తీసుకో వాలని ప్రధానిని కోరారు.



గొట్టె భూపతి




**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 07382361574, E-mail: ECHSSTNHQSECBAD@GMAIL.COM**

**EMPLOYMENT NOTICE**

1. ECHS Cell, Headquarters Telangana and Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical staff on contractual basis for a period of 12 months for ESMs/ Widows of deceased soldiers and 11 months for civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana and Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary | Vac | Location of Vacancies |
|---|---|---|---|---|
| Medical Specialist | MD/MS in General Medicine | 1,30,000/- | 04 | Chittoor, Giddalur, Golconda & Secunderabad-I |
| Medical Officer | MBBS | 95,000/- | 22 | Anantapur, Giddalur (03), Guntur (02), Kadapa, Khammam, Kurnool, Mahabubnagar, Nellore, Secunderabad-I (08), Secunderabad-II, Sainikpuri & Vijayawada |
| Dental Officer | BDS | 95,000/- | 10 | Eluru, Golconda, Guntur, Karimnagar, Kurnool, Nellore, Secunderabad-I (2), Sainikpuri & Vijayawada |
| Officer-in-Charge | Graduate (Retired Defence Offr Drawing Pension from CDA) | 95,000/- | 03 | Chittoor, Guntur & Khammam |
| Dental A/T/H | Diploma in Dental Hygienist/ Class-I DH/DORA Course (Armed Forces) | 36,500/- | 06 | Anantapur, Eluru, Kadapa, Karimnagar, Khammam, & Nellore |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 36,500/- | 12 | Anantapur, Chittoor, Golconda, Guntur, Kadapa, Khammam, Mahabubnagar, Nellore, Secunderabad-I (02), Secunderabad-II & Vijayawada |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 36,500/- | 07 | Anantapur, Karimnagar, Khammam, Mahabubnagar, Sainikpuri, Secunderabad-I, Secunderabad-II |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 36,500/- | 01 | Secunderabad-II |
| Nursing Assistant | BSc Nursing, GNM/ Diploma/ Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 36,500/- | 03 | Chittoor, Golconda & Mahabubnagar |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 36,500/- | 03 | Giddalur, Golconda & Secunderabad-I |
| Data Entry Operator/Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 29,200/- | 04 | Anantapur, Eluru, Golconda & Secunderabad-I |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 21,800/- | *02 (In lieu vac) | Secunderabad-I (*01 x RCH) |
| Female Attendant | Literate | 21,800/- | 02 | Mahabubnagar & Sainikpuri |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 21,800/- | 04 | Eluru, Golconda, Secunderabad-II & Sainikpuri |
| Safaiwala | Literate | 21,800/- | 08 | Anantapur, Eluru, Golconda, Karimnagar, Khammam, Mahabubnagar, Sainikpuri & Secunderabad-II |
| Peon | 8th Class or GD Trade (Armed Forces) | 21,800/- | 05 | Eluru, Guntur, Karimnagar, Secunderabad-II & Sainikpuri |

**PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY**

**2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES**. For additional details, contact on Tele No **07382361574** & email ID : **echsstnhqsecbad@gmail.com** during working hours. Preference will be given to the Ex-Servicemen as per merit. **3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad-500010, Telangana by **04 Oct 2026 (1800 hours)**. Any application received after **04 Oct 2026** will not be accepted. **Online applications will not be accepted. 4) Written Test cum Interview Date, Timing & Venue. Date & time of written test will be intimated to all accepted applicants through email. Candidates meeting the Qualitative Requirements will only be called for written test. Subsequently only written test qualified candidates will be called for interview.** Candidates must bring all the original educational certificates, work experience certificate, registration certificate (medical and para medical staff) discharge book, PPO, Service Records, PAN Card, Aadhar Card and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible. **5)** Final selection is based on the overall merit. No representation in this regard will be entertained. **6)** Selected candidates will have to undergo 10 days On Job Training (OJT) without pay and allowances.

**NOTE : CANDIDATES NOT SUBMITTING COMPLETE / INCORRECT DOCUMENT WILL NOT BE CALLED FOR WRITTEN TEST/INTERVIEW**

వార్త

ప్రజల భాషలో మాట్లాడాలి,
మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.
- అరిస్టాటిల్

# 'సయోధ్య' మంత్రం!

కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతూ సమయం, డబ్బు, వృధా చేసుకోకుండా ఉభయపక్షాలు ఒక అంగీకారానికి వచ్చి మధ్యేమార్గంగా 'రాజీ' బాటను అనుసరించడమే 'లోక్ అదాలత్' లక్ష్యం. కోర్టులో అనేక అవసర, అనవసర దావాలు, కేసులు పెండింగ్‌లో ఉండిపోయి కక్షిదారునికి ఉపశమనం లేకుండా నిత్యం వేదన కలుగచేసే కేసులు ఎన్నో ఉంటాయి. ఎన్నెన్నో న్యాయం కోసం, ఎదురుచూస్తుంటాయి. అయినా 'వాయిదాల పర్వం'లో కుదేలవుతుంటాయి. ఒకవేళ న్యాయం జరిగినా అది చిరకాల స్వప్నంగా మిగిలిపోతుంది. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ పరస్పర అంగీకారంతో రాజీ చేయగల కేసులను సమీక్షించి కక్షిదారులకు సలహాలు, సూచనలు ఇవ్వడమే కాకుండా సంయమనంతో పరిష్కరించేందుకు ప్రత్యేక న్యాయమూర్తుల బెంచీలు కూడా ఏర్పాటు చేసింది. తద్వారా న్యాయస్థానాల్లో పెండింగ్ కేసుల సంఖ్య తగ్గుతుంది. వేర్వేరు అంశాల్లో కొత్త కేసులు వచ్చినా సరే ప్రస్తుతమున్న కేసుల తగ్గుదల ఆయా కక్షిదారుల మధ్య శత్రుత్వాన్ని తగ్గిస్తుంది. కనుక మరో ముందడుగు వేసినట్లుగానే భావించాలి. దేశవ్యాప్తంగా జాతీయ న్యాయసేవల అధికార సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల క్రితం నిర్వహించిన మూడవ జాతీయ లోక్‌అదాలత్‌లో 2 కోట్ల 10 లక్షల 39వేల 112 కేసులు రాజీమార్గంలో పరిష్కారమయ్యాయి. వివిధ కోర్టుల్లో విచారణ పెండింగ్‌లో ఉన్న 19 లక్షల 63వేల 369 కేసులపై దీని సానుకూల ప్రభావం ఉంది. కోర్టువిచారణ దశకు చేరుకోని 1 కోటి 90 లక్షల 75వేల 43 కేసులు కూడా ఉన్నాయి. ఈ పరిష్కారంలో రూ.13వేల 589 కోట్ల 28 లక్షల విలువయిన లావాదేవీలకు సంబంధించిన కేసులున్నాయి. సివిల్ వివాదాలు, చెక్కు బౌన్స్ కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు ఈ సందర్భంగా పరిష్కారం కావడంతో వివిధ కోర్టుల్లో పనిభారం తగ్గినట్లే భావించాలి. ఆ విధంగా కక్షిదారుల మధ్య పరస్పర విశ్వాసం పాదుకొంటుంది. న్యాయంకోసం కోర్టుకెక్కిన పిటీషనర్ల ఫీజు వెనక్కి వాపసు ఇచ్చింది. వీటిపై హైకోర్టులకు అప్పీలుపై చేసుకునే అవకాశం లేదు కనుక కోర్టులపై భారం తగ్గినట్లే. కోర్టులో పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించుకునే దిశగా దేశ అత్యున్నత న్యాయస్థానం సత్వర న్యాయంలో ప్రత్యామ్నాయ వేదికల పాత్ర విషయమై నిర్దిష్ట అవగాహనతో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని చేపట్టింది. నిజానికి పెండింగ్ కేసులనగానే భారతీయ న్యాయ వ్యవస్థకు భారీ సవాల్‌గా మారింది. జాతీయ లోక్ అదాలత్‌లు కేవలం కేసులను పరిష్కరించే వేదికలు మాత్రమే కాదు. సయోధ్య శాంతియుత జీవన సంస్కృతికి ప్రతీకలుగా భావించాలి. యేటా రాష్ట్రాల స్థాయిలో మెగా లోక్ అదాలత్‌లు నిర్వహిస్తుంటారు. జిల్లా స్థాయిలో నిర్వహించే మధ్యవర్తిత్వ కేంద్రాలను బలోపేతం ద్వారా కొన్ని కేసులు పెండింగ్ నుంచి తగ్గుతుంటాయి. ప్రస్తుత సమాజంలో అనవసర పేచీలు వ్యక్తిత్వ హననానికిపూనుకునేట్లుగా తయారవుతాయి. ఉభయ పార్టీల్లోనూ మనశ్శాంతి కరవవుతుంది. నిరంతరం కోర్టు వాయిదాలకు తిరగాల్సి ఉండడంతో వ్యయ ప్రయాసలకు లోనవుతుంటారు. నిజానికి వివాదాలు కోర్టు గడప తొక్కక ముందే పరిష్కారమయితే ఉభయకుశలోపరిగా ఉంటుంది. కానీ ఆవేశకావేశాల ప్రభావంతో న్యాయస్థానాలనుఆశ్రయిస్తారు. కానీ అక్కడ సత్వరన్యాయం చుక్కలు చూపిస్తుంటుంది. వాయిదాలమీద వాయిదాలతో రేపెప్పుడో దొరికే న్యాయం ఎలా ఉంటుందో తెలియకపోగా కక్షిదారుడు దిగాలు పడిపోతాడు. ఏ రుణానికో పరిహారానికో చెందిన కేసులు అయితే వాటి వసూళ్లకు మరో ప్రక్రియ మరింత ఆలస్యమవుతుంది. ఇవన్నీ ఒక వ్యక్తి జీవితకాలంలో పూర్తయితే గొప్పే. సమస్య సాగుతూ ఉంటుంది. చివరాఖరున ఎప్పుడో అందేన్యాయాన్ని న్యాయంగా భావించే పరిస్థితి ఉండదు. కోర్టు వెలుపల రాజీనామాల అన్వేషణ ద్వారా వివిధ ప్రక్రియలను సున్నితం చేయాలన్న కేంద్రప్రభుత్వ ఆలోచన మంచిదే. అందువల్లనే ఈ ప్రక్రియపట్ల జనంలోనూ ఆసక్తి పెరుగుతోంది. ప్రస్తుతం 26 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహించగా కర్ణాటక, రాజస్థాన్, ఢిల్లీలో మరో విడతగా జరుగుతుంది. సాధారణ కోర్టులో అతిచిన్న వివాదమైనా సంవత్సరాల పాటుసాగుతుందనే అపప్రధ నుంచి అతి తక్కువ సమయంలో 'రాజీ'బాటలో ఇరుపక్షాల మధ్య సయోధ్య చేకూర్చగలవనే ఆలోచన మంచిదే. పెండింగ్ కేసుల నుంచి ప్రస్తుతం లోక్ అదాలత్‌లద్వారా సయోధ్య కుదిరిన కేసుల గణాంకాలను బట్టి 3.5 శాతం కేసుల సంఖ్య పెండింగ్‌నుంచి తగ్గినట్లు చెప్పుకోవాలి. తాజాగా నేషనల్ జుడిషియల్ గ్రిడ్ గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా 5 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయ సంస్కరణల ప్రభావంతో త్వరితగతిన కేసుల పరిష్కారంలో న్యాయమూర్తులు, న్యాయవాదుల సమన్వయంతో మరిన్ని కేసులు పరిష్కారం కాగలవు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, బ్యాంక్ రికవరీ మోటారు యాక్సిడెంట్ క్లెయిమ్‌లు, చెక్‌బౌన్స్, కార్మిక వివాదాలు, భూసేకరణ, సివిల్ వివాదాలు విషయంలో లోక్‌అదాలత్ లక్ష్యాల మేరకు పరిష్కారాలు జరుగుతుంటాయి. జిల్లా కోర్టుల్లో పెండింగ్ 30 శాతం వరకు తగ్గిందని అంచనా. కోట్లాది కేసులు ఒకే రోజు పరిష్కారం కావడమంటే భారతీయ న్యాయ వ్యవస్థలోనే ఇదొక రికార్డు. దేశంలోనే పంజాబ్ రాష్ట్రంలో అత్యధిక కేసుల రాజీ మార్గంలోనే పరిష్కారమైనట్లు నమోదైంది. తెలుగురాష్ట్రాల్లో రెండు లక్షలకుపైగాకేసుల్లో రాజీ పరిష్కారం పూర్తయింది. తరచు ఇలాంటి పరిష్కారాలు జరిగితే సత్వర న్యాయానికి అడుగులు పడినట్లే!



మానవత లేని శాస్త్రవిజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.

మహాత్మాగాంధీ



మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.

లాస్కీ

## ప్రజావాక్కు



### భక్తి ముఖ్యం

గణేష్ మండపాల దగ్గర భక్తి కార్యక్రమాలు ప్రశాంతంగా సాగితే ఆ వాతావరణం ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. పాటలు పెద్ద శబ్దంతో పెట్టడం వల్ల చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలిగేఅవకాశంఉంటుంది. ముఖ్యంగా పెద్దవాళ్లు, వృద్ధులు, చిన్నపిల్లలకు అసౌకర్యంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా రావచ్చు. అందరూ ప్రశాంతంగా ఉండేలా శబ్దాన్ని పరిమితంగా ఉంచడం మంచిది. పాటలు, భజనలుమితమైన శబ్దంతోవినిపిస్తే భక్తిఔవాతావరణం కూడా చక్కగా ఉంటుంది. డీజేలు, పెద్దపెద్ద శబ్దాలకు దూరంగా ఉంటే మండపాల చుట్టూ ప్రశాంతత నెలకొంటుంది. భక్తి కార్యక్రమాలు అందరికీ ఆహ్లాదాన్ని కలిగించేలా ఉంటే ఆ ఆనందమే వేరు. నిశ్శబ్దమైన వాతావరణంలో గణనాథుడిని కొలవడం ఎంతో ఆనందాన్నిస్తుంది. పక్కవారి ఇబ్బందిని గుర్తుపెట్టుకుంటే పండుగమరింత సంతోషంగాసాగుతుంది. ప్రశాంతమైన వాతావరణంలో గణనాథుడిని కొలిస్తే భక్తితో పాటు ఆనందం కూడా అందరికీ చేరుతుంది.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### యువకులకు ఉపాధి

బ్రిక్స్‌లో కొన్ని ఆసక్తి కలిగించే అంశాలు లేవనెత్తరు. అందులో ఒకటి బ్రిక్స్ కనెక్ట్ దీనిద్వారా భారత్‌లోని నిపుణులు అయినా యువకులు బ్రిక్స్ సభ్యదేశాలలో ఉపాధి ఉద్యోగాలా కోసం ప్రయాణం చేయొచ్చు. రెండు దేశంలో ఉన్న డెమోగ్రాఫిక్ డెవిడెంట్‌ను ఉపయోగించుకోవడానికి ఇదొక చక్కని అవకాశం అవుతుంది. మూడు పుతిన్ ప్రతిపాదించిన ధాన్యాగారం, బీమాపాలిసీ విధానంఇది ప్రపంచ సరఫరా గొలుసులు అస్థిరతను ఎదురు కొంటున్నప్పుడు ఇటువంటి ప్రతిపాదన ఒక మంచి ప్రాథమ న్యాయం కాగలదు. అంతేకాదు స్థిరత్వాన్నిఅందించగలదు.

- భారత అవినాష్, జనగామ

### తమకో నీతి పరులకో నీతి

తాము అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఏం జరిగినా సమర్థించుకుంటారు. ఎన్నితప్పులు జరుగుతున్నా ఏం లేదంటారు. ఎందరు ఆందోళనలు, నిరసనలు చేసినా ప్రతిపక్షాలు ఎన్నివిమర్శలు చేసినా పట్టించుకోరు. అదే తమ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న రాష్ట్రంలో సమస్య తలెత్తిన వెంటనే స్పందిస్తారు. వారుచేసినట్టే వీరూఎన్నోచేస్తారు. అధికారంలో ఉన్నరాష్ట్రంలో ఒకరకం రాజకీయాలు, ప్రతిపక్షంగా ఉన్నరాష్ట్రంలోమరోరకంరాజకీయాలు. జంతర్, మంతర్, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ ఇందుకు ఉదాహరణలు.

- ఎం.ఎస్. శర్మ, హైదరాబాద్

### కేసులు త్వరగా పరిష్కరించండి

ఎక్కువ వాయిదాలు వేయకండి. పూర్వం కాశీకి పోతే కాటికి పోయినట్లే అనుకోని, కాశీకి పోయేటప్పుడు ఇంట్లో వాళ్ళు ఏడిచేవారు. అలా ఇప్పుడు కేసు కోర్టులో వేస్తే, తను బతికి ఉండగా కేసు పూర్తి అవుతుందో లేదో తెలియదు. హర్యానాలో మాజీ ముఖ్యమంత్రికి 35 ఏళ్ల తర్వాత పదేళ్ళు శిక్ష పడింది. జయలలితకు చనిపోయిన తరువాత శిక్ష పడింది. చనిపోయిన తరువాత శిక్షపడి ఉపయోగం ఏమిటి? అలాగే ఇప్పుడు ఒక మాజీ ముఖ్యమంత్రి గారు16 నెలలు జైల్లలో ఉండి వచ్చారు. మరి ఆయనపై ఉన్న కేసులు ఎపుడు విచారణ జరగాలి ? కడిగిన ముత్యంలా ఎపుడు బయట పడాలి! నాకు తెలిసి ఒంగోలు జిల్లా కోర్టులో ఒక కేసు తీర్పు రిజర్వ్ కాబడి సంవత్సరం అవుతుంది. తీర్పు చెప్పటానికి ఆ జడ్జి గారికి సంవత్సరం టైం కావాలా! కోర్టులంటే నమ్మకం పోతుంది ఇలాంటి వారివలనే !అలాగే హైకోర్టులో ఒక కేసు నంబర్ పడిన తరువాత విచారణకు ఎపుడు వస్తుందో తెలియదు. న్యాయవ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం పెరగాలి అంటే కేసులు త్వరగా విచారణ జరగాలి.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఇదో పద్మవ్యూహం

ఒక క్రికెటర్ అద్భుతంగా ఆడి జట్టుని గెలిపిస్తే అతడిని నేల మీద నిలబడనీయరు. భుజాల మీద ఎత్తుకుని మైదానంలో అంతా తిరుగుతారు. ప్రశంసలతో ముంచెత్తుతుంటారు. భారీగా నగదు ఇంకా ఎన్నో నజరానాలు ఇస్తారు. అలాగే ఒక శాస్త్రవేత్త దేశానికి ఉపయోగపడే పరికరాన్ని కనుగొంటే వారికి ప్రశంసలు లెక్కలేనన్ని పురస్కారాలు సన్మానాలతో గౌరవిస్తారు. చదువులో ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధిస్తే విద్యార్థులను వారిని కన్నవారిని వేనోళ్ల పొగుడుతారు. అదే ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని శ్రమిస్తున్నా వారి శ్రమను గుర్తించరు. ప్రోత్సాహం, సహకారం అందించరు. పైగా తిడుతుంటారు.

- రాశి, హైదరాబాద్

### అనర్హులను తొలగించాలి

రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల దరఖాస్తులు కొనసాగుతున్న తరుణంలో చాలా గ్రామాల్లో అనర్హులు పింఛన్లు పొందుతుండడం గమనార్హం. అర్హులుగా లబ్ధిపొందాల్సిన వాళ్ళు లబ్ది పొందడం లేదు. మరోసారి పై అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లోకి వెళ్లి తనిఖీ చేయాల్సిన అవసరం. ఎంతైనా ఉంది. ప్రభుత్వ సొమ్మును అక్రమంగా కాజేస్తోన్న వారిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే తొలగించాలి.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి | ఎడిట్ పేజీకి.. | ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# నష్టపోతున్న రైతాంగానికి ఏదీ భరోసా?

**రైతాంగం విషయంలో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా వ్యవసాయ రంగంపై ప్రభావితం చూపుతున్న అనే అంశాలపై రైతులకు ఎదురవుతున్న సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై భరోసా ఇచ్చే విధంగా ప్రభుత్వాలురైతాంగానికి అండదండలు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. రుణాలకు వడ్డీ అధిక మొత్తంలో కాకుండా రైతులు అప్పులపాలు కాకుండా ప్రభుత్వాలే రైతుల, ఆర్థిక స్థితిగతులపై దృష్టి సారించి వీలైతే రుణమాఫీ విషయంలో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. వ్యవసాయంపై ఆధారపడి రైతులు కుటుంబాలను పోషించుకునే క్రమంలో అడపాదడపా కరవు కాటకాలతో విపరీతమైన నష్టాలను భరిస్తున్న రైతులకు ప్రభుత్వాలు సరైన రీతిలో భరోసాతో పాటు, సరైన సమయంలో మరింత ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రయత్నించవలసిన అవసరం ఉంది.**

దాడిశెట్టి శ్యామ్ కుమార్

ప్రస్తుత వర్షాకాలంలో దేశంలో కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ నమోదు కావడం వరి, ప్రత్తి, తదితర పంటలకు సరిపడా కావలసిన నీరు తగినంత లేకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాల్సి వచ్చినా అనుకూలమైన వర్షాలు లేకపోవడం ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా మారుతుంది. దీనికితోడు ఎల్‌నినో ప్రభావం తీవ్రత వల్ల భూగర్భంలో నీరు అడుగంటిపోతుండటంతో వ్యవసాయానికి సాగునీరు కావాల్సినంత లేకపోవడంతో వేసిన పంటలు ఎండిపోయిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇలాంటి కాలంలో వ్యవసాయ రంగంపై వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయి. దీనితో సాదాసీదాగా కొన్ని ప్రాంతాలు మినహా చాలా ప్రాంతాల్లో అనుకున్న స్థాయిలో వర్షపాతం లేక రైతులు తల్లడిల్లిపోతున్నారు. రైతులు చెమటోడ్చి ఎంతో కష్టపడి భూమిని సాగు చేసి పంటలు పండించాలంటే పంటల సాగుకు ముందుగా పెట్టుబడి తప్పనిసరిగా పెట్టాల్సి ఉంటుంది. కాబట్టి రైతులకు ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తుతుంటాయి. దీనికి ప్రధానంగా పంటకు కావాల్సిన ఎరువులు, విత్తనాల లాంటివి కొనుగోలు తోపాటు పంట ఎదుగుతున్న సమయంలో వ్యవసాయ కూలీలకు కావలసినటువంటి ఖర్చులు కూడా విపరీతంగా పెరుగుతుండడంతో తప్పనిసరిగా చాలా వరకు రైతులు బ్యాంకు రుణాలు గానీ ఇతరుల నుండి కానీ వడ్డీలకు అప్పు తెచ్చుకొని వ్యవసాయాన్ని మొదలుపెట్టే క్రమంలో కొన్నిసార్లు వాతావరణ మార్పులతో సకాలంలోవర్షాలు లేకపోవడం ఒక ఎత్తు అయితే, అప్పుడప్పుడు తీవ్రమైన వర్షాభావం, వరదలు, పంటలకు వాటిల్లే చీడపీడలు పంటకు వచ్చే వ్యాధులతో అనుకున్న రీతిలో పంటలు చేతికి అందకపోవడం, పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడం ఇలాంటి అంశాలతో తీవ్రంగా నష్టపోతున్న రైతులు నిరాశా నిస్పృహలకు గురి అవుతున్నారు. ఇలాంటి పరిస్థితులు వ్యవసాయ రంగంతోపాటు రైతుల జీవన విధానాలపై రైతుల కుటుంబ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపెడుతున్నాయి. రైతులు తీసుకున్న రుణాలు కట్టాల్సి వచ్చినప్పుడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికిలోనై రుణాలు కట్టలేని స్థితిలో దిక్కుతోచని పరిస్థితిలో రైతులు అప్పుల ఊబిలోకి పడిపోతున్నారేమో అనిపిస్తుంటుంది. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వ్యవసాయ పంటలపై ఆధారపడి పనిచేస్తూ ఇంటికి వచ్చిన రైతుకు చేసిన అప్పుల ఆలోచనలు ఒక వైపు తీర్చలేని పరిస్థితుల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని భరిస్తూ ఉండడం మరో వైపు ఉంటుండడం శోచనీయం. కొన్నిసార్లు వాతావరణ వైవిధ్యాల వల్ల చాలా వరకు పంటలు దెబ్బతినిపోవడం, అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు నష్టపోతున్న సందర్భాల్లో వ్యవసాయం కొనసాగించడం కోసం తీసుకొచ్చిన రుణాలు చెల్లించడంలో రుణాలకు వడ్డీలు అధికం కావడం ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం



చేయడం భారంగా మారిపోతుందనే ధోరణి రైతాంగంలో లేకపోలేదు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆలోచన ధోరణిలోనే ఉంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలపై రైతాంగానికి మరింత భద్రత భరోసా ఇవ్వవలసి ఉంది. రైతులు నష్టపోకుండా నష్ట పరిహారాన్ని సరైన సమయంలో అందజేసే విధంగా ప్రభుత్వాలు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు రైతులవ్యవసాయ విధానాలపై మరింత ఎక్కువ దృష్టి సారించాలి. ప్రభుత్వాలు ప్రధానంగా రైతు సంక్షేమానికి రైతు సహకారానికి రైతు పురోగతికి అవలంబిస్తున్న విధానాలపై నిరంతరం శ్రద్ధ వహిస్తూ రైతులకు వ్యవసాయం అంటే శాపంగా కాకుండా బాధ్యతాయుతంగా సహకారం అందించే విధంగా తక్కువ వడ్డీతో పాటు విశ్వసనీయత కలిగినటువంటి పారదర్శకమైన గిట్టుబాటు ధర, పంటలకు బీమాసరైన సమయంలో తక్కువ వడ్డీ ఉన్న రుణాలు అవసరమైన మేరకు మంజూరు చేస్తూ, తప్పని పరిస్థితిలో రైతులకు నష్టం వాటిల్లినప్పుడు సరైన రీతిలో రుణమాఫీ పద్ధతిని అనుసరించే విధానంలో రైతులు ఎవరిపై ఆధారపడకుండా ధీమాతోవ్యవసాయాన్ని చేసుకునే దిశగా ప్రభుత్వాలు రైతులకు మనో ధైర్యాన్ని కలిగించే విధంగా ప్రభుత్వ కార్యాచరణ క్షేత్రస్థాయిలో నిరంతరం కొనసాగితే, అన్నదాత సుఖీభవ అనే రీతిలో ప్రజలకుఆకలి బాధలు లేకుండా చేసే రైతులు దేశానికి వెన్నెముకగా రైతే రాజుగా కలకాలం వెలుగొందుతూ ఉంటాడు అనడంలో అతిశయోక్తి లేదేమో. రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచడానికి వ్యవసాయ ఉత్పత్తుల్లో రైతులకు సహాయకారిగా ఉండడానికి కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కూడా చాలా వరకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నాయి. రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు భరోసా, పంట బీమా లాంటి అనేక పథకాలను ప్రవేశపెడుతూ రైతులలో ఆత్మస్థైర్యాన్ని నింపి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా పండించిన పంటలకు తగు రీతిలో గిట్టుబాటు ధర కల్పించే విధంగా నష్టాల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వాలు సరైనసమయంలో మరింతగా ప్రయత్నించాలి. వ్యవసాయం సాగులో వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా ఎలాంటి పరిస్థితుల్లోనైనా పంటలను పండించేందుకు సన్నద్ధంగా ఉండేందుకు రైతులను ప్రోత్సహించే విధంగా ఆర్థికపరమైన సహాయ సహకారాన్ని అందిస్తూనే రైతులను సమాజంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వాలు మరింత అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టవలసి ఉంటుంది. ఏదేమైనప్పటికీ రైతాంగం విషయంలో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా వ్యవసాయ రంగంపై ప్రభావితం చూపుతున్న అనే అంశాలపై రైతులకు ఎదురవుతున్న సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై భరోసా ఇచ్చే విధంగా ప్రభుత్వాలురైతాంగానికి అండదండలు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. రుణాలకు వడ్డీ అధిక మొత్తంలో కాకుండా రైతులు అప్పులపాలు కాకుండా ప్రభుత్వాలే రైతుల, ఆర్థిక స్థితిగతులపై దృష్టి సారించి వీలైతే రుణమాఫీ విషయంలో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. వ్యవసాయంపై ఆధారపడి రైతులు కుటుంబాలను పోషించుకునే క్రమంలో అడపాదడపా కరవు కాటకాలతో విపరీతమైన నష్టాలను భరిస్తున్న రైతులకు ప్రభుత్వాలు సరైన రీతిలో భరోసాతో పాటు, సరైన సమయంలో మరింత ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రయత్నించ వలసిన అవసరం ఉంది. ●

# చేతుల్లో సర్టిఫికెట్లు, కళ్లలో నిరుద్యోగం!

ఎన్. సీతారామయ్య

దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని ప్రతి వేదికపై చెబుతాం. కానీ ఆ చేతుల్లో పని లేకపోతే, ఆ భవిష్యత్తు ఎటు ప్రయాణిస్తుంది? 'భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం దేశ జనాభాలో సగానికిపైగా 30సంవత్సరాల లోపువారే. ఈ సంఖ్య ప్రపంచానికి అవకాశంగా కనిపిస్తున్నా, భారత యువతకు మాత్రం అది తీవ్రమైన పోటీగా మారుతోంది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం నానాటికీ పెరుగుతున్నపోటీ, నానాటికి తీసికట్టుగా నైపుణ్యాలవృద్ధి, పరిశ్రమ అవసరాలు తీర్చేలా పట్టభద్రులను తీర్చిదిద్దడంలో విద్యావ్యవస్థ నిర్లిప్తత ఇలాగే కొనసాగితే నిరుద్యోగం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. దీంతో యువత వీధుల్లోకి అదే పనిగా వచ్చి అది అరాచకానికి దారితీసి పరిస్థితి ఎంతో దూరంలో లేదని జాతీయ మీడియా సంస్థలు ఇప్పటికే అనేకమార్లు వ్యక్తపరిచాయి. ఒకవైపుప్రభుత్వ ఉద్యోగాల కోసం లక్షలాది మంది పోటీపడుతుంటే, మరోవైపు ప్రైవేట్ రంగం కృత్రిమ మేధ కారణంగా ప్రవేశస్థాయి ఉద్యోగాలను తగ్గిస్తోంది. విద్యార్థి డిగ్రీ పూర్తయ్యే నాటికి ఉద్యోగ మార్కెట్ మారిపోతోంది. ఈ విరోధాభాసమే నేటి భారత ఆర్థికవ్యవస్థ ఎదుర్కొంటున్న అత్యంతపెద్దసవాలు. భారతదేశ యువత ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆశలు పెట్టుకొని చదువుతారు. మనదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు ఒక కోటిమంది యువత ఉద్యోగ మార్కెట్లోకి అడుగుపెడుతున్నారు. కానీ అదేస్థాయిలో కొత్త ఉద్యోగాలు సృష్టించబడడం లేదు. ప్రభుత్వ నియామక ప్రకటనలు వచ్చిన ప్రతిసారి లక్షల సంఖ్యలో దరఖాస్తులు రావడం ఇప్పుడు సాధారణమైంది. ఈ మధ్యకాలంలో వచ్చిన నోటిఫికేషన్‌లు చుస్తే రైల్వే, బ్యాంకింగ్, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, యునియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, జిల్లా సెలక్షన్ కమిషన్ల ఇతర ఉద్యోగ నియామక సంస్థలు తీసే ఉద్యోగాలకు రికార్డు స్థాయిలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఒక పోస్టుకు వందల మంది కాదు, వేల మంది పోటీపడుతున్నారు. ఈ పోటీ కేవలం ఉద్యోగాల కొరతను మాత్రమే కాదు, యువతలో పెరుగుతున్న ఆర్థిక అస్థిరతను కూడా ప్రతిబింబిస్తోంది. డిగ్రీలు ఉన్నాయి కానీ, ఉద్యోగానికి పనికిరావడం లేదు. దానికి కారణం మన ఉన్నత విద్యలో అతిపెద్ద సమస్య నైపుణ్యాల అంతరం. వేలాది ఇంజినీర్లు, డిగ్రీ పట్టభద్రులు ప్రతి సంవత్సరం బయటకు వస్తున్నా పరిశ్రమలు ఉద్యోగానికి సిద్ధంగా లేరు. కంపెనీలకు కావలసిన నైపుణ్యాలు, విశ్వవిద్యాలయాలు బోధించే సిలబస్ మధ్య దూరం ఎక్కువ ఉంది. పరిశ్రమలకు కావలిసిన విద్య మనం చెప్పలేకపోతున్నాం. ఒకవైపు ఐటీనియామకాలు తగ్గుతుంటే, మరోవైపు తయారీ రంగం కొత్త అవకాశాలు తెరుస్తోంది. సెమీ కండక్టర్, ఎలక్ట్రానిక్స్, మొబైల్‌తయారీ, డ్రోన్లు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్నాయి. పిఎల్ఐపథకాల ద్వారా భారతదేశం ప్రపంచ సరఫరా గొలుసులో కీలక స్థానాన్ని సంపాదించే ప్రయత్నం చేస్తోంది. కానీ ఒక సమస్య ఉంది. కర్మాగారాలు ఏర్పడటం సరిపోదు. వాటికి అవసరమైన నైపుణ్యాలున్న యువతను సిద్ధంచేయాలి. అదే విధంగా స్కిల్ ఇండియా, అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని మరింతగా నిరుద్యోగ యువత దగ్గరకు తీసుకోని వెళ్లాలి. ప్రపంచం భారత్‌వైపు చూస్తుంటే భారత్ మాత్రం దేశ యువత వైపు చూస్తుంది. ప్రపంచ కంపెనీలు చైనా ప్లస్ వన వ్యూహంలో భాగంగా భారత్లో పెట్టుబడులు పెడుతున్నాయి. అయితే పెట్టుబడిదారులు మూడు విషయాలుచూస్తున్నారు నైపుణ్యాలున్న మానవ వనరులు, స్థిరమైన విధానాలు, నాణ్యమైన మౌలికసదుపాయాలు, భారత్‌కు యువజనాభా ఉన్నంత మాత్రాన సరిపోదు. ఆ యువత ఉత్పాదక రంగాల వైపుచూడాలి. అప్పుడే ఆ రంగం దేశంలో విస్తరిస్తుంది. ప్రభుత్వాలు నిరుద్యోగం ఒక శాఖ సమస్యగాకాకుండా ఇది విద్య, పరిశ్రమ, ఆర్థిక విధానం, సాంకేతికత రంగాలను కలిపి నిర్ణయాలు తీసుకోవాలి. ముఖ్యంగా మన దేశ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎక్కువ ప్రయత్నాలు చేస్తారు. అందుకు ప్రభుత్వాలు వారి పరిధిలో ఉన్న ఖాళీ ప్రభుత్వ పోస్టులను వేగంగా భర్తీచేయాలి. ఎమ్ఎస్ఎమ్ఇలకు సులభ రుణాలు, పన్ను ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ప్రతి జిల్లాలో పరిశ్రమనైపుణ్య కేంద్రాలు ఏర్పాటుచేయాలి. అప్రెంటిస్ షిప్పు తప్పనిసరి చేయాలి. అలాగే విశ్వవిద్యాలయాలలో ప్రతి రెండేళ్లకోసారి సిలబస్ నవీకరణ, డిజిటల్ నైపుణ్యాలు అన్ని కోర్సుల్లో ప్రవేశపెట్టడం పరిశ్రమలతో ప్రత్యక్ష భాగస్వామ్యం చేయాలి. యువతిపాత్ర కూడాచాలా ముఖ్యం. ముందుగా డిగ్రీతోపాటు ఒక డిజిటల్ నైపుణ్యం నేర్చుకోవాలి. స్వయం ఉపాధి, స్టార్టప్లను గౌరవప్రదమైన వృత్తిగా స్వీకరించాలి. భారతదేశానికి ప్రపంచం అసూయపడే సంపద బంగారంకాదు, చమురుకాదు యువత. కానీ ఆ యువతకు నైపుణ్యం లేకపోతే, అవకాశం, ఆశలేకపోతే అదేసంపద భారంగా మారుతుంది. 2026 భారత దేశం ఒక కూడలిలో నిలిచింది. ఒక దారి ఎఐ తయారీ, ఆవిష్కరణలద్వారా ప్రపంచ ఆర్థికశక్తిగా ఎదగడానికి తీసుకెళ్తుంది. మరోదారి నిరుద్యోగం, అసమానత, సామాజిక అసంతృప్తి వైపునడిపిస్తుంది. దేశ భవిష్యత్తు యువతచేతుల్లో ఉందని చెప్పేముందు, ఆ చేతుల్లో పని, నైపుణ్యం, గౌరవ ప్రదమైన ఉపాధిపెట్టడం ప్రభుత్వాలూ, విద్యాసంస్థలూ, పరిశ్రమలూ కలిసినిర్వర్తించాల్సిన జాతీయ బాధ్యత. ●

# విభిన్న మార్గాలైనా ఒకటే శాంతి స్వరం!

తిప్పర్తి శ్రీనివాస్


యుద్ధం ఎక్కడ జరిగినా, దాని తొలి బలి సామాన్య పౌరుడే. బాంబుల శబ్దం సరిహద్దులను దాటకపోయినా, దాని ప్రభావం మాత్రం ప్రపంచాన్ని తాకుతుంది. ఒక దేశంలోని యుద్ధం మరో దేశంలో ఇంధన ధరలను పెంచుతుంది. ఆహార సరఫరాలను ప్రభావితం చేస్తుంది. వాణిజ్య మార్గాలను సంక్షోభంలోకి నెడుతుంది. అంతకంటే ముఖ్యంగా, మానవతను ప్రశ్నార్థకం చేస్తుంది. ఇలాంటిక్లిష్ట సమయంలో పౌరుల ప్రాణాలు, పౌర మౌలికసదుపాయాల రక్షణ, దేశాల సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు ప్రాధాన్యతనిస్తూ బ్రిక్స్ ఢిల్లీ ప్రకటనలో వ్యక్తమైన సందేశం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. భిన్నమైన రాజకీయ వ్యవస్థలు, ఆర్థిక ప్రయోజనాలు, వ్యూహాత్మక ప్రాధాన్యతలు కలిగిన దేశాలు ఒకే వేదికపై కూర్చొని శాంతి, మానవత, సార్వభౌమత్వం వంటి అంశాలపై ఏకాభిప్రాయం వ్యక్తం చేయడం అంత సులభంకాదు. బ్రిక్స్‌లో భారత్, చైనా, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో పాటు పశ్చిమ ఆసియాకు చెందిన ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆఫ్రికాకు చెందిన ఈజిప్ట్, ఇథియోపియా, ఆసియాకు చెందిన ఇండోనేషియా వంటి దేశాలున్నాయి. లాటిన్ అమెరికాకు బ్రెజిల్ ద్వారా కీలక ప్రాతినిధ్యం ఉంది. ఈ భౌగోళిక, రాజకీయ వైవిధ్యమే బ్రిక్స్‌ను ప్రత్యేకమైన వేదికగా నిలబెడుతోంది. ఒకప్పుడు బ్రిక్స్‌ను ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల సమూహంగా మాత్రమే పరిగణించేవారు. వాణిజ్యం, పెట్టుబడులు, అభివృద్ధి, ఆర్థిక సహకారం దాని ప్రధాన చర్చ అంశాలు. కానీ ప్రపంచ రాజకీయాల్లో వేగంగా మారుతున్న పరిణామాలు బ్రిక్స్ పాత్రను విస్తరించాయి. నేడు ప్రపంచ దక్షిణ దేశాల ఆందోళనలు, ఆకాంక్షలు, అభిప్రాయాలకు అంతర్జాతీయ స్థాయిలో స్వరం కల్పించే వేదికగా కూడా బ్రిక్స్ ఎదుగుతోంది. ఈ నేపథ్యంలో పౌరుల రక్షణపై ఢిల్లీ ప్రకటనలో వ్యక్తమైన ఆందోళనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. యుద్ధాలు మొదలైనప్పుడు సైనిక స్థావరాలే లక్ష్యాలుగా ఉంటాయని భావించినా, వాస్తవ పరిస్థితి తరచుగా భిన్నంగా ఉంటుంది. నివాస ప్రాంతాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, విద్యుత్ కేంద్రాలు, నీటిసరఫరా వ్యవస్థలు, రవాణా మార్గాలు కూడా యుద్ధ ప్రభావానికి గురవుతున్నాయి. ఫలితంగా యుద్ధం సైనికుల మధ్య ఘర్షణగా మాత్రమే మిగలకుండా, ఒక సమాజం జీవన వ్యవస్థనే కుదించే విపత్తుగా మారుతోంది. ఒక ఆసుపత్రి దెబ్బతింటే అది కేవలం ఒక భవనం కోల్పోవడం కాదు. అత్యవసర వైద్యం కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది జీవితాలు ప్రమాదంలో పడతాయి. నీటి సరఫరా వ్యవస్థ దెబ్బతింటే ప్రజారోగ్యం సంక్షోభంలో పడుతుంది. విద్యుత్ వ్యవస్థ నిలిచిపోతే ఆసుపత్రులు, పరిశ్రమలు, సమాచార వ్యవస్థలు, రోజువారీ జీవనం స్తంభిస్తాయి. పాఠశాలలు ధ్వంసమైతే పిల్లల భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. అందువల్ల పౌరమౌలిక సదు




పాయాలను కాపాడటం మానవతా బాధ్యత మాత్రమే కాదు ఒక దేశ భవిష్యత్తును కాపాడటమే. ఇదేసమయంలో సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత అంశాలను కూడా విస్మరించలేం. అంతర్జాతీయ వ్యవస్థలో ప్రతి దేశానికీ తన భూభాగంపై హక్కు ఉంది. ఒక దేశ భద్రతా ప్రయోజనాలు ఎంత ముఖ్యమైనవైనా, మరో దేశ సార్వభౌమత్వాన్ని పూర్తిగా పక్కనపెట్టడం ప్రపంచ శాంతికి ప్రమాదకరం. అదే విధంగా ఒక దేశ భద్రతా ఆందోళనలను పట్టించుకోకుండా సమస్యను పరిష్కరించడం కూడా సాధ్యం కాదు. అందుకే పరస్పర భద్రతా ఆందోళనలను అర్థం చేసుకుంటూ, అంతర్జాతీయ చట్టం, సంభాషణ, దౌత్యంద్వారా పరిష్కారాలను అన్వేషించాలి. ప్రస్తుత ప్రపంచంలో ఒక ప్రాంతీయ యుద్ధం అక్కడితో ఆగిపోతుందనే హామీ లేదు. ఒక సంఘర్షణలోకి ఇతర దేశాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రవేశించే అవకాశం ఉంటుంది. ఫలితంగా ప్రాంతీయ సంక్షోభం అంతర్జాతీయ సంక్షోభంగా మారుతుంది. ఇంధన సరఫరాలు, సముద్ర రవాణా, వాణిజ్య మార్గాలు, ఆహార భద్రత, పెట్టుబడులు అన్నింటిపైనా దాని ప్రభావం పడుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఇటువంటి పరిణామాల భారాన్ని మరింత తీవ్రంగా భరించాల్సి వస్తుంది. అందుకే సంఘర్షణలను మరింత తీవ్రతరం కాకుండా నిరోధించాలన్న బ్రిక్స్ పిలుపు ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. యుద్ధం ప్రారంభమైన తర్వాత శాంతి కోసం ప్రయత్నించడం కంటే, యుద్ధం తీవ్రరూపం దాల్చకముందే సంభాషణకు మార్గం సుగమం చేయడం మెరుగైన మార్గం. దౌత్యానికి తలుపులు ఎప్పుడూ మూసివేయకూడదు. ప్రత్యర్థి దేశాలమధ్య కూడా సంభాషణ కొనసాగాలి. ఎందుకంటే చర్చల బల్లపై పరిష్కరించగల సమస్యను యుద్ధభూమికి తీసుకెళ్లడం వల్ల మానవ నష్టం మాత్రమే పెరుగుతుంది. అయితే బ్రిక్స్‌కు ఇక్కడ ఒక కీలక సవాలు ఉంది. ప్రకటన చేయడం ఒకవిషయం. దాన్ని ఆచరణలోకి తీసుకురావడం మరో విషయం. సభ్య దేశాలమధ్య అన్ని అంతర్జాతీయ అంశాలపై ఏకాభిప్రాయం లేదు. ప్రతి దేశానికీ తనదైన భౌగోళిక, ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలున్నాయి. పశ్చిమ ఆసియాలోని దేశాల పరస్పర సంబంధాలు, భారత్‌కు ఉన్న వ్యూహాత్మక ప్రాధాన్యతలు, చైనా రష్యాల అంతర్జాతీయ దృక్పథాలు ఇవన్నీ భిన్నమైనవే. అయినప్పటికీ కనీస మానవతా విలువల విషయంలో ఒకే స్వరం వినిపించడం ఆశాజనక పరిణామం. ఈసందర్భంలో భారతదేశ పాత్ర అత్యంత కీలకం. భిన్న అభిప్రాయాలు కలిగిన దేశాలతో సంబంధాలను కొనసాగిస్తూ, సంభాషణకు ప్రాధాన్యత ఇవ్వడం భారత విదేశాంగ విధానంలో ముఖ్యమైన లక్షణం. బ్రిక్స్‌లో భారత్ తన ప్రభావాన్ని ఉపయోగించి పౌరుల రక్షణ, మానవతా సహాయం, శాంతియుత వివాద పరిష్కారం వంటి అంశాలకు మరింత ప్రాధాన్యత కల్పించవచ్చు. విభేదించే దేశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా సంభాషణకు అవకాశాలు సృష్టించగలగడం కూడా ఒక రకమైన దౌత్య విజయం. బ్రిక్స్ విస్తరిస్తున్న కొద్దీ దాని బాధ్యతకూడా పెరుగుతోంది. ప్రపంచం ప్రస్తుతం శక్తి రాజకీయాల మధ్య చిక్కుకున్నా, సామాన్య ప్రజల ఆకాంక్షమాత్రం చాలా సరళమైనది వారికి యుద్ధం వద్దు, వారికి భద్రత కావాలి. వారికి విధ్వంసం వద్దు, వారికి అభివృద్ధికావాలి. వారికి భయం వద్దు, వారికి భవిష్యత్తుపై నమ్మకం కావాలి. ●

# అంతరిక్షంలో అమెరికా ఆయుధాల మోహరింపు

## తొలిసారిగా అంగీకరించిన అగ్రరాజ్యం



**వాషింగ్టన్,సెప్టెంబరు 15:** అంతరిక్షంలో ఆయుధాలను మోహరించిన విషయాన్ని అమెరికా తొలిసారి బహిరంగంగా అంగీకరించింది. శత్రు దేశాల దాడి నుంచి బలగాలను రక్షించుకోవడానికి 'ఆన్-ఆర్బిట్ స్పేస్ కంట్రోల్ వెపన్స్' తమ వద్ద అందుబాటులో ఉన్నాయని అమెరికా ఎయిర్‌ఫోర్స్ కార్యదర్శి ట్రాయ్ మైంక్ వెల్లడించారు. మేరీల్యాండ్‌లో జరిగిన 'ఎయిర్, స్పేస్ అండ్ సైబర్ కాన్ఫరెన్స్'లో ట్రాయ్ మాట్లాడుతూ శత్రువులను హెచ్చరించడానికి ఈ విషయాన్ని ప్రకటిస్తున్నామని తెలిపారు. కానీ, ఆ ఆయుధం రకం, దాని మోహరింపు తేదీ లేదా ఇతర వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు. ఈ ఆయుధాన్ని పరీక్షించారా? లేదా? ఇది ఏ రకమైన వ్యవస్థ? దేనిని లక్ష్యంగా చేసుకుంటుంది? అనే ప్రశ్నలకు మైంక్ సమాధానం ఇవ్వలేదు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు బయటపెడితే శత్రువులపై ఉండే భయం తగ్గుతుందన్నారు. మరోవైపు, అమెరికా స్పేస్‌ఫోర్స్ దీనిపై స్పందిస్తూ.. 'స్పేస్ కంట్రోల్' ఆయుధాలు ప్రత్యర్థుల ఉపగ్రహ వ్యవస్థలను భౌతికంగా ధ్వంసం చేయడం (కైనెటిక్) లేదా సాంకేతిక అంతరాయం కలిగించడం (నాన్-కైనెటిక్) వంటి పనులకు ఉపయోగపడతాయని తెలిపింది. ఇది దాడి, రక్షణ రెండింటికీ ఉపయోగపడతాయి.

**విశ్లేషకుల అభిప్రాయాలు:** అంతరిక్షంలో ప్రమాదకరమైన ఆర్బిటల్ వ్యర్థాలు ఏర్పడకుండా ఉండేందుకు అమెరికా సాధారణంగా భౌతిక దాడులకు దూరంగా ఉంటుందని, కాబట్టి ఇది ఉపగ్రహ సంకేతాలను అడ్డుకునే 'జామర్' కావచ్చని సెక్యూర్ వరల్డ్ ఫౌండేషన్‌కు చెందిన విక్టోరియా శామ్సన్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రకటన చాలా అస్పష్టంగా ఉందని, శత్రు దేశాలైన చైనా లేదా రష్యాలకు దీని విధ్వంసక సామర్థ్యంపై స్పష్టత లేకపోతే అమెరికా అనుకున్నట్లుగా ఇది భయాన్ని పుట్టించలేకపోవచ్చని సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన క్లేటన్ స్వోప్ వ్యాఖ్యానించారు.

**'గోల్డెన్ డోమ్' ప్రాజెక్టు వేగవంతం:** అంతరిక్షంలో అమెరికా ప్రతిపాదించిన 'గోల్డెన్ డోమ్' క్షిపణి రక్షణ వ్యవస్థకు సంబంధించి 'స్పేస్ ఆధారిత ఇంటర్‌సెప్టర్ల' ఫ్లైట్-రెడీ హార్డ్‌వేర్ సిద్ధంగా ఉందని మైంక్ తెలిపారు. ఇవి శత్రు క్షిపణులను అంతరిక్షంలోనే ధ్వంసం చేయగలవు. రష్యా, చైనాలు కూడా ఉపగ్రహ వ్యతిరేక సామర్థ్యాలను గణనీయంగా పెంచుకుంటున్నాయి. 2024లో రష్యా ఇతర నౌకలలపై దాడి చేయగల ఉపగ్ర హాన్ని ప్రయోగించిందని, అలాగే ఐరోపా ఉపగ్రహాల సమాచారాన్ని రష్యా ఉపగ్రహాలు అడ్డుకున్నాయని నివేదికలు తెలిపాయి.

**అంతరిక్ష యుద్ధ భయాలు**

1967 నాటి 'ఔటర్ స్పేస్ ట్రీటీ' ప్రకారం అంతరిక్షంలో సామూహిక విధ్వంసక ఆయుధాలను (డబ్ల్యుఎండి) ఉంచడం నిషేధం. అయితే, సాధారణ ఆయుధాలు లేదా ఉపగ్రహాలను నిరోధించే వ్యవస్థలపై ఎలాంటి పూర్తిస్థాయి నిషేధం లేదు. అమెరికా ప్రకటన ఫలితంగా చైనా, రష్యాలు కూడా తమ ఆయుధాలను బహిరంగపరిచే అవకాశం ఉందని, ఇది అంతరిక్షంలో ఆయుధ పోటీకి దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# యుకె నుంచి విడిపోతాం



### స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ నేతల చారిత్రక ఒప్పందం

**లండన్, సెప్టెంబరు 15:** యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్‌లలోని ప్రధాన జాతీయవాద పార్టీల నేతలు ఒక్కతాటిపైకి వచ్చి, తమ దేశాలకు స్వయం నిర్ణయాధికారం ఉందని స్పష్టం చేస్తూ ఒక చారిత్రక ఒప్పందంపై సంతకాలు చేశారు. రాజ్యాంగపరమైన మార్పులకు బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధం కావాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ పరిణామం యుకె రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోమవారం కార్డిఫ్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ చారిత్రక ఒప్పందం కుదిరింది. స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్, ఎస్ఎన్‌పి నేత జాన్ స్విన్నీ, వేల్స్ ఫస్ట్ మినిస్టర్, ప్లాయిడ్ క్రమ్రీ పార్టీ అధినేత రూన్ ఆప్ ఇయర్వర్త్, నార్తర్న్ ఐర్లాండ్ ఫస్ట్ మినిస్టర్, సిన్ ఫెయిన్ పార్టీకి చెందిన మిషెల్ ఓఖినీల్ ఈ 'మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్' (ఎంఒయు)పై సంతకాలు చేశారు. ఈ సమావేశంలో సిన్ ఫెయిన్ పార్టీ అధ్యక్షురాలు మేరీ లౌ మెక్‌డొనాల్డ్ కూడా పాల్గొన్నారు. యుకె వ్యాప్తంగా రాజకీయ వాతావరణం మారుతోందని, తమ దేశాల భవిష్యత్తును నిర్ణయించుకునే హక్కు తమ ప్రజలకు ఉందని ఈ ఒప్పందంలో వారు స్పష్టం చేశారు. "ప్రజాస్వామ్యాన్ని అడ్డుకునే హక్కు ఏ వెస్ట్‌మినిస్టర్ (బ్రిటిష్) ప్రభుత్వానికీ లేదు. వెస్ట్‌మినిస్టర్ పాలనకు కాలం చెల్లింది" అని ఈ ఒప్పంద పత్రంలో పేర్కొన్నారు. యుకెలోని మూడు దేశాల్లోనూ స్వాతంత్ర్యాన్ని కోరుకునే ఫస్ట్ మినిస్టర్లు ఏకకాలంలో అధికారంలో ఉండటం ఇదే మొదటిసారని వారు గుర్తుచేశారు. ఆర్థిక వ్యవస్థ, ఇంధన రంగాల్లో పరస్పర సహకారం పెంచుకోవాలని, తమ దేశాల భవిష్యత్తు యూరోపియన్ యూనియన్‌తోనే ముడిపడి ఉందని వారు అభిప్రాయపడ్డారు.

# ఇరాన్‌తో పోరు: అమెరికాకు అపార నష్టం

### యుద్ధ నష్టంపై తొలి ఆధికారిక నివేదిక

### జూన్ 30 నాటికి 33.4 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్టు వెల్లడి

### డజన్ల కొద్దీ యుద్ధ విమానాలు, వందలాది భవనాలు ధ్వంసమైనట్టు నిర్ధారణ



**పెంటగాన్, సెప్టెంబరు 15:** ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికాకు జరిగిన నష్టంపై అమెరికా ప్రభుత్వ వాచ్‌డాగ్ తొలిసారిగా అధికారిక నివేదికను విడుదల చేసింది. ఈ యేడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ యుద్ధంలో అమెరికా కోల్పోయిన పరికరాలు, ధ్వంసమైన సైనిక స్థావరాలు, దౌత్యపరమైన ఖర్చులు, ఆయుధాల కొరత వంటి వివరాలను ఈ నివేదికలో సమగ్రంగా పొందుపరిచారు. జూన్ 30 వరకు జరిగిన నష్టాన్ని పెంటగాన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఈ రిపోర్ట్‌లో లెక్కగట్టారు. ఈ నివేదిక ప్రకారం కువైట్, బహ్రెయిన్, ఖతార్, యుఎఇ, సౌదీ అరేబియా, ఇరాక్, ఒమన్, జోర్డాన్‌లలోని అమెరికా సైనిక స్థావరాల్లో వందలాది భవనాలు ఇరాన్ దాడుల్లో ధ్వంసమయ్యాయి లేదా దెబ్బతిన్నాయి. వీటితోపాటు నాలుగు ఎఫ్-15ని ఫైటర్లు, ఒక ఎఫ్-35ఎ, ఒక ఎ-10, పన్నెండు కెసి135 ఇంధన రీఫ్యూయలింగ్ విమానాలు, 30కి పైగా ఎంక్యూ-9 డ్రోన్లు సహా డజన్ల కొద్దీ విమానాలు నాశనమయ్యాయి. జూన్ 30 నాటికి రక్షణ శాఖకు సుమారు 33.4 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు. ఇందులో వినియోగించిన ఆయుధాల విలువ 22.3 బిలియన్ డాలర్లు కాగా, ధ్వంసమైన పరికరాల నష్టం 3.7 బిలియన్ డాలర్లుగా ఉంది. అయితే, జులై చివరి నాటికి మొత్తం యుద్ధ వ్యయం 37.5 బిలియన్ డాలర్లకు చేరిందని రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ గతంలో కాంగ్రెస్‌కు తెలిపారు. దౌత్య కార్యాలయాలపై జరిగిన 600లకు పైగా దాడుల వల్ల 184 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆయుధాగారాల్లో వ్యూహాత్మక కొరత ఏర్పడిందని, అత్యాధునిక క్షి పణుల నిల్వలను తిరిగి యుద్ధానికి ముందున్న స్థాయికి చేర్చడానికి సుమారు మూడేళ్లు పట్టవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. యుద్ధ నష్టంపై స్వతంత్ర సంస్థల అంచనాలు ఇంకా ఎక్కువగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం విడుదల చేసిన అత్యంత పూర్తిస్థాయి నివేదిక ఇదే.





# భారీగా పాక్ ఎండు ఖర్జూరం పట్టివేత

### యుఎఇ మీదుగా భారత్‌కు అక్రమ రవాణా

**ముంబై, సెప్టెంబరు 15:** పాకిస్థాన్ నుంచి దిగుమతులపై నిషేధం ఉన్నప్పటికీ, అక్రమ మార్గంలో భారత్‌కు తరలిస్తున్న భారీ ఎండు ఖర్జూరాల దందాను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు భగ్నం చేశారు. "ఆపరేషన్ డీప్ మ్యానిఫెస్ట్" పేరుతో చేపట్టిన ఈ చర్యలో భాగంగా మహారాష్ట్రలోని నాసిక్‌లో 362 మెట్రిక్ టన్నులకు పైగా పాక్ ఎండు ఖర్జూరాలను స్వాధీనం చేసుకున్నారు.

ముంబైకి చెందిన ఒక సంస్థ యుఎఇ నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు పత్రాలు సృష్టించింది. ఈ క్రమంలో నాసిక్‌లోని అంబాడ్ కంటైనర్ ఫ్రైట్ స్టేషన్‌కు చేరుకున్న 13 కంటైనర్లను డిఆర్ఐ అధికారులు తనిఖీ చేశారు. ప్రాథమిక దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. ఈ సరుకు వాస్తవానికి పాకిస్థాన్‌లోని కరాచీ పోర్టు నుంచి యుఎఇలోని జెబెల్ అలీ పోర్టుకు చేరింది. అక్కడ కంటైనర్లు మార్చి, యుఎఇలో తయారైనట్లు నకిలీ పత్రాలు సృష్టించి భారత్‌కు పంపినట్లు అధికారులు గుర్తించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి వచ్చే అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించి దేశ భద్రతకు విఘాతం కలిగించే ప్రయత్నాలను అడ్డుకునేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సదరు దిగుమతి సంస్థపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఇమ్రాన్ ఖాన్ విషయంలో జోక్యం చేసుకోండి

### ఆస్ట్రేలియా ప్రధానికి ఆ దేశ క్రికెట్ మాజీ కెప్టెన్ల లేఖ

**సిడ్నీ, సెప్టెంబరు 15:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, మాజీ క్రికెట్ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ జైలు జీవితంపై ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ వర్గాల నుంచి ఆందోళన పెరుగుతోంది. ఆయన ఆరోగ్యం క్షీ ణిస్తోందని వస్తున్న వార్తల నేపథ్యంలో పలువురు అంతర్జాతీయ క్రికెటర్లు మానవతా దృక్పథంతో స్పందిస్తున్నారు. తాజాగా ఏడుగురు ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్లు ఆయన విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ తమ దేశ విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌కు లేఖ రాశారు. ఈ లేఖపై అలెన్ బోర్డర్, గ్రెగ్ చాపెల్, ఇయాన్ చాపెల్, స్టీవ్ వా, మార్క్ టేలర్, కిమ్ హ్యూస్, బెలిండా క్లార్క్ వంటి దిగ్గజాలు సంతకాలు చేశారు. తాము రాజకీయ నాయకులుగానో, దౌత్యవేత్తలుగానో ఈ లేఖ రాయడం లేదని, తోటి మాజీ కెప్టెన్‌గా మానవతా విలువలకే కట్టుబడి స్పందిస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఇమ్రాన్ ఖాన్‌పై ఉన్న రాజకీయ, న్యాయపరమైన కేసులతో తమకు సంబంధం లేదని, అది పాకిస్థాన్ అంతర్గత వ్యవ హారమని పేర్కొన్నారు. కానీ, జైలులో ఉన్న ఏ వ్యక్తి ఆరోగ్యం గురించైనా ఆందోళన చెందడం ప్రాథమిక మానవత్వమని వారు తమ లేఖలో అభిప్రాయపడ్డారు.

# ట్రంప్ నిర్ణయానికి కోర్టు బ్రేక్!

### అమెరికాలో భారత్ విద్యార్థులకు ఉపశమనం

**వాషింగ్టన్, సెప్టెంబరు 15:** అమెరికాలో చదువుతున్న విదేశీ విద్యార్థులకు భారీ ఊరట లభించింది. అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను నాలుగేళ్లకే పరిమితం చేస్తూ ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన అమలును ఫెడరల్ కోర్టు తాత్కాలికంగా అడ్డుకుంది. ఈ నిర్ణయంతో అమెరికాలో చదువుతున్న వేలాది మంది భారతీయ విద్యార్థులకు కూడా ప్రయోజనం కలగనుంది. బోస్టన్‌లోని యుఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు న్యాయమూర్తి ఎఫ్.డెన్నిస్ సేలర్ సోమవారం దేశవ్యాప్తంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త నిబంధన మంగళవారం నుంచి అమల్లోకి రావాల్సి ఉండగా ఈ ఆదేశాలు వచ్చాయి. ఇప్పటివరకు విదేశీ విద్యార్థులు తమ కోర్సు కొనసాగుతున్నంతకాలం అమెరికాలో ఉండేందుకు అవకాశం ఉంది. కొత్త నిబంధన అమల్లోకి వస్తే నాలుగేళ్లకు మించి చదువు కొనసా గించాల్సిన వారు ఇమ్మిగ్రేషన్ అధికారుల అనుమతి తీసుకోవాల్సి వచ్చేది. కోర్సు మార్చడం, మరో విశ్వవి ద్యాలయానికి మారడం, అదే స్థాయిలో మరో డిగ్రీ చేయడం కూడా అనుమతితోనే సాధ్యమయ్యేది. ప్రభుత్వం జాతీయ భద్రత కారణంగా నిబంధనల్లో మార్పులు అవసరమని వాదించింది. అయితే ప్రభుత్వం చెప్పిన కారణాలు బలహీనంగా ఉన్నాయని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. కొత్త నిబంధన అమలైతే అమెరికా విశ్వవిద్యాలయాలు, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.

# మీరు నాయకత్వం వహించాలి

### దేశానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

### జెన్ జెడ్, జెన్ ఆల్ఫాలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపు



**చెన్నై, సెప్టెంబరు 15:** ప్రఖ్యాత పండితుడు సర్ ఐజాక్ న్యూటన్ తన విజయానికి ఇతర పండితులు చేసిన కృషిని అంగీకరించడాన్ని ఉదాహరణగా చూపుతూ, విద్యార్థులు వినయాన్ని, బలమైన బాధ్యతా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశం నుంచి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయగలమనే అంశంపైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆమె సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజిఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "యువత నాయకత్వం బాధ్యతలు చేపట్టాలి. దేశ హితానికే ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్ఠంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వదులుకోకూడదు" అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాలను ప్రస్తావిస్తూ, దేశ భద్రత, స్థిరత్వం ఆవశ్యకతను ఆమె ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటూ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా 'తిరుక్కురళ్'లోని సూక్తులను ఉటంకిస్తూ, పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు. దేశ పౌరులకు స్థిరమైన భవిష్యత్తును అందించడానికి దేశ భద్రత, బలం ప్రాథమికమైనవని ఆర్థిక మంత్రి నొక్కి చెప్పారు. శ్రేష్ఠతను సాధిస్తూ, వేగవంతమైన సాంకేతిక మార్పులకు అనుగుణంగా మారేటప్పుడు వినయంగా ఉండాలని ఎఫ్ఎం సీతారామన్ పట్టభద్రులను ప్రోత్సహించారు.

## షేక్ హసీనా తిరుగు ప్రయాణం వేళ

### ఏడుగురు అవామీ లీగ్ నేతలకు ఉరిశిక్ష



**ఢాకా, సెప్టెంబరు 15:** బంగ్లాదేశ్ రాజకీయంలో మరోసారి సంచలనాత్మక పరిణామాలు చోటుచేసుకున్నాయి. దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా వచ్చే డిసెంబర్‌లో భారత్ నుంచి తిరిగి బంగ్లాదేశ్‌కు వెళ్లనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో, అవామీ లీగ్ పక్షానికి అక్కడి అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ భారీ షాక్ ఇచ్చింది. 2024లో చోటుచేసుకున్న విద్యార్థుల పోరాటం, ఉద్యమ అణచివేత కేసులో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై అవామీ లీగ్ జనరల్ సెక్రటరీ ఒబైదుల్ ఖాదర్‌తో సహా ఏడుగురు సీనియర్ నాయకులకు మరణశిక్ష ఖరారు చేస్తూ జస్టిస్ నజ్రుల్ ఇస్లామ్ చౌదరి నేతృత్వంలోని ట్రైబ్యునల్ మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. 2024 జులై- ఆగస్టు నెలల్లో దేశంలో హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన విద్యార్థుల ఉద్యమంపై విచక్షణారహితంగా దాడులు చేయించడం, హత్యలకు పురికొల్పడం, ప్రేరేపించడం వంటి తీవ్రమైన ఆరోపణలు రుజువు కావడంతో ఈ శిక్షలు విధించారు. గతంలోనే మాజీ ప్రధాని షేక్ హసీనాపై కూడా ఇదే ట్రైబ్యూనల్ మరణశిక్షను విధించిన సంగతి తెలిసిందే.

## ఫ్రీగా వస్తే 'పెట్రోల్ను' కూడా తోడేస్తాం

**జెనీవా, సెప్టెంబరు 15:** నైజీరియాలోని లాగోస్‌లో ఓ పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడి రోడ్డుపై భారీగా ఇంధనం లీకైంది. ఈ ప్రమాదకర పరిస్థితిని లెక్కచేయకుండా కొందరు స్థానికులు జెర్రీక్యాన్లు, కంటైనర్లతో పెట్రోల్‌ను సేకరించేందుకు పోటీపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎప్పుడైనా భారీ అగ్నిప్రమాదం ముప్పు పొంచివున్నప్పటికీ ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి ఇంధనం కోసం ఎగబడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మసూద్ అజర్‌పై రూ.70 లక్షల రివార్డు

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 15:** జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్‌పై పాకిస్థాన్ రూ.70 లక్షల రివార్డు ప్రకటించింది. పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెసిగేషన్ ఏజెన్సీ, తమ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల 'రెడ్ బుక్ 2026' జాబితాలో మసూద్ అజర్‌ను చేర్చింది. అతనిపై ఉన్న రివార్డును మరో 20 లక్షల పాకిస్తానీ రూపాయలు పెంచి, మొత్తం 70 లక్షలకు (భారత కరెన్సీలో సుమారు రూ. 24 లక్షలు) చేర్చింది. వచ్చే అక్టోబర్‌లో ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఎటిఎఫ్) ప్లీనరీ సమావేశం జరగనున్న నేపథ్యంలోనే పాకిస్థాన్ ఈ చర్యలు చేపట్టిందని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. మసూద్ అజర్ తమ దేశంలో లేడని, ప్రస్తుతం ఆఫ్ఘనిస్థాన్‌లో ఉన్నాడని పాకిస్థాన్ వాదిస్తుండగా, భారత్ మాత్రం ఆ వాదనను పూర్తిగా ఖండిస్తోంది.

**స్పందించిన భారత్:** జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ అధినేత మసూద్ అజర్‌పై రివార్డును పెంచుతూ పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయంపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇదొక 'బూటకపు ప్రకటన' అని, ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న గిమ్మిక్కుగా కొట్టిపారేసింది. మంగళవారం విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## హిట్ అండ్ రన్ కేసులో నిందితుడు అరెస్ట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గురుగ్రామ్ గోల్ఫ్ కోర్స్ రోడ్ హిట్ అండ్ రన్ కేసులో ప్రధాన నిందితుడు కళ్యాణ్ బైన్స్‌ను పోలీసులు రాజస్థాన్‌లోని దౌసాలో అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో నిందితుడు లవ్నీశ్ గుర్జర్‌ను కూడా అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. గత ఆదివారం గురుగ్రామ్‌లోని గోల్ఫ్ కోర్స్ రోడ్డులో స్పోర్ట్స్ బైక్‌పై వెళుతున్న సియా అనే యువతిని ఓ తెల్లటి కారు ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టింది. హెల్మెట్ ధరించి ఉన్న సియా, బైక్‌తో సహా రోడ్డుపై జారిపడిపోయింది. ఇందుకు సంబంధించిన సిసిటివి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కారు డ్రైవర్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ నేరం రుజువైతే నిందితుడికి పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

ఈ ఘటనపై బాధితురాలు సియా స్పందిస్తూ, తనను ఢీకొట్టిన విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపింది. భవిష్యత్తులో ఏ మహిళా బైకర్‌పై ఇటువంటి వేధింపులు జరగకుండా ఉండాలని, ఈ కేసు నిందితులకు ఒక గుణపాఠం కావాలని ఆమె పేర్కొంది. ఇది ముమ్మాటికి హత్యాయత్నమేనని ఆమె ఆరోపించింది. నిందితుడికి కఠిన శిక్ష పడే వరకు విశ్రమించేది లేదని ఆమె తండ్రి రోషన్ చౌహాన్ స్పష్టం చేశాడు.

అంతకుముందు అజ్ఞాతంలో ఉంటూనే ఓమీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చిన నిందితుడు కల్యాణ్ బైన్స్‌లా, జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేశాడు. అయితే బాధితురాలు సియా అతని క్షమాపణను తోసిపుచ్చింది. ప్రమా దం జరిగిన తర్వాత తనకు గాయాలయ్యాయా, కనీసం బతికే ఉందా అనే స్పృహ కూడా లేకుండా అక్కడి నుంచి ఎందుకు పారిపోయాడని ఆమె నిలదీసింది.

## 20యేళ్ల యువతితో 72యేళ్ల ఫుట్‌బాల్ మాజీ దిగ్గజం పెళ్లి

**తిరువనంతపురం, సెప్టెంబరు 15:** మలేషియాకు చెందిన 72యేళ్ల ఫుట్‌బాల్ మాజీ దిగ్గజం దతుక్ అబ్దా అలీఫ్ తన కంటే 52యేళ్లు చిన్నదైన 20 యేళ్ల యువతిని రెండవ వివాహం చేసుకో వడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. (ఎస్ఎంలో జైనల్ అబిదిన్ పేరు ప్రచారంలో ఉన్నా, పెళ్లి చేసుకున్నది అబ్దా అలీఫ్). సాంప్ర దాయ వస్త్రధారణలో ఉన్న వీరి వివాహ ఫోటో లు నెట్టింట విపరీతంగా వైరల్‌అవుతున్నాయి. 1980 ఒలింపిక్స్ అర్హత మ్యాచ్‌లలో మలేషియా తరఫున కీలక పాత్ర పోషించిన ఈ దిగ్గజ ఆటగాడి పెళ్లిపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## కర్ణాటకలో విషాదం: ఫ్రిజ్ పేలి నలుగురు మహిళలు మృతి

**బెళగావి, సెప్టెంబరు 15:** కర్ణాటకలో విషాద ఘటన చోటుచేసుకుంది. బెళగావి జిల్లాలోని ఒక ఇంట్లో రిఫ్రిజిరేటర్ పేలడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. బెళగావి నగరంలోని సెంట్రల్ బస్ స్టాండ్ సమీపంలో గల చవత్ గల్లీలో రాజారాం కుటుంబం నివసిస్తోంది. మంగళవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఇంట్లోని రిఫ్రిజిరేటర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలింది. ఈ పేలుడు ధాటికి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లో నిద్రిస్తున్న వారిలో నలుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులను శారద (50), ఆమె కుమార్తెలు ప్రియ, గంగతో పాటు భారతి అనే మహిళగా గుర్తించారు.

వీరంతా మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో రాజారాంతో పాటు రోహన్ అనే బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారి శరీరాలు 60 శాతానికి పైగా కాలిపోయినట్లు అధికారులు వెల్లడించారు.

## బాలీవుడ్ నటులకు ఢిల్లీ హైకోర్టులో షాక్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** విమల్ బ్రాండ్ అంబాసిడర్లు షారుఖ్ ఖాన్, అజయ్ దేవ్‌గణ్, టైగర్ ష్రాఫ్‌లకు మహారాష్ట్ర ఎఫ్‌డిఎ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. విమల్ ఏలకుల తయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. తమ ప్రకటనల్లో తప్పుదోవ పట్టించే సమాచారం ఇచ్చారనే ఆరోపణలతో నోటీసులు వచ్చాయి. అయితే ఈ నోటీసులను రద్దు చేయాలంటూ కంపెనీ వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, దాన్ని తిరస్కరిస్తూ షాక్ ఇచ్చింది. దాంతో సదరు బాలీవుడ్ నటులకు హెచ్చరికలు ఎదురుకాక తప్పని పరిస్థితి నెలకొంది.

# సంక్షిప్త వార్తలు

## సబ్‌వే రైలు ఢీకొని ఇద్దరు మృతి



**న్యూయార్క్, సెప్టెంబరు 15:** అమెరికాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. న్యూయార్క్‌లో సబ్‌వే రైలు ఢీకొని ఇద్దరు మృతి చెందారు. ఆ ఇద్దరిలో ఒకరు భారతీయసంతతి మహిళ కాగా, మరొకరు నేపాలీ అమెరికన్ స్నేహితుడు. ఆ ఇద్దరి వయసు 24యేళ్లు. లోవర్ మన్‌హట్టన్ స్టేషన్ సమీపంలో ట్రాక్‌పై కూర్చుని మాట్లాడుకుంటున్న సమయంలో ఈ ఘటన జరిగింది. న్యూజెర్సీలోని డేటన్‌కు చెందిన మలైకా చిత్రే, సేరవిల్లేకు చెందిన నవమ్ కౌల్ ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. స్ప్రింగ్ స్ట్రీట్ సబ్‌వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన జరిగింది.

## మదీనాలో భారీగా యురేనియం నిల్వలు



**రియాద్, సెప్టెంబరు 15:** సౌదీ అరేబియా జాక్‌పాట్ కొట్టింది. మదీనాలో భారీ స్థాయిలో యురేని యం, రేర్ ఎర్త్ మెటల్స్ నిల్వలను కనుగొన్నట్లు ఆ దేశ ఇంధన శాఖ మంత్రి ప్రిన్స్ అబ్దుల్ అజీజ్ బిన్ సల్మాన్‌ను ఉటంకిస్తూ ఆ దేశ మీడియా నివేదించింది. మదీనాలోని 'జబల్ సయీద్' ప్రాజెక్టు వద్ద చేపట్టిన అన్వేషణ, భౌగోళిక అధ్యయనాల్లో సుమారు 110 మిలియన్ టన్నుల ఖనిజ నిల్వలు ఉన్నట్లు తేలింది. ఇందులో యురేనియంతోపాటు హెవీ మెటల్స్ ఉన్నట్లు తేలింది. ఇరాన్ యుద్ధం, సౌదీపై హౌతీల దాడుల నేపథ్యంలో ఈ ప్రకటన వచ్చింది.

## విజయ్ రూపంలో గణేశుడు.. బిజెపి మండిపాటు



**చెన్నై, సెప్టెంబరు 15:** చెన్నై కొరుక్కుపేటలో ముఖ్యమంత్రి, టివికె అధినేత విజయ్ పోలికలతో పెట్టిన వినాయక విగ్రహాలు వివాదంగా మారాయి. పండుగలను రాజకీయాలకు వాడుకోవడం దారుణమని బిజెపి తమిళనాడు అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ మండిపడ్డారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్న ఈ విగ్రహాలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలపై ముఖ్యమంత్రి, టివికె అధినేత విజయ్ మౌనం వహించడం ఏమాత్రం సరికాదన్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీలను ట్రంప్ కాపీ కొట్టేశారు: డికె శివకుమార్



**బెంగళూరు, సెప్టెంబరు 15:** కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాపీ కొడుతున్నారని కర్ణాటక ముఖ్యమంత్రి డికె శివకుమార్ అన్నారు. తమ హామీలు సూపర్ హిట్ కావడంతోనే ఇతర రాష్ట్రాలతోపాటు ఇప్పుడు ఏకంగా ట్రంప్ కూడా వీటిని ఫాలో అవుతున్నారని చెప్పారు. మధ్యంతర ఎన్నికల్లో గెలిస్తే ప్రతివయోజనుడికి 5000 డాలర్లు ఇస్తా మని ట్రంప్ ప్రకటించిన హామీని డికెశివకుమార్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ఆలోచనలు ఇప్పుడు ప్రపంచానికి పరిచయమవుతున్నాయని, ఇదే తమ పార్టీ అసలైన బలం అని శివకుమార్ చెప్పారు.

## ఎయిరిండియా సిఇఒకు కేంద్రం సమన్లు





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఢిల్లీ విమానాశ్రయంలో జరిగిన భద్రతా లోపంపై కేంద్ర పౌర విమానయాన శాఖ ఎయిరిండియా సిఇఒ 'టెవోల్డే గెబ్రెమరియమ్'కు సమన్లు జారీ చేసింది. ముగ్గురు విదేశీయులు తప్పనిసరిగా తీసుకోవాల్సిన డిపార్చర్ ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ లేకుండానే దేశం విడిచి వెళ్లినట్లు ఆరోపణలు రావడంతో కేంద్రం ఈ చర్యతీసుకుంది. ఈ తీవ్ర మైన నిబంధనల ఉల్లంఘనపై 7రోజుల్లో పూర్తివివరణ ఇవ్వాలని ఎయిరిండియా యాజ మాన్యాన్ని ఆదేశించింది. విమానాశ్రయ భద్రతా వైఫల్యంపై అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

## చిన్నారులపై లైంగిక వేధింపుల కంటెంట్ ఇస్తాం: మెటా





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి టెక్ దిగ్గజం మెటా తలొగ్గింది. చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులకు సంబంధించిన కేసుల వివరాలను నేరుగా భారత దర్యాప్తు సంస్థలకు నివేదించేందుకు అంగీకరించింది. ఆన్‌లైన్‌లో పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం, ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు స్పష్టం చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.



సోమవారం ఖైరతాబాద్ గణేశుని వద్ద పూజలు నిర్వహిస్తున్న గవర్నర్ శివప్రతాప్‌శుక్లా, కుటుంబసభ్యులు

## లోక్‌భవన్‌లో పర్యావరణహిత వినాయక చవితి

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగా లోక్ భవన్‌లో పర్యావరణహిత ఎకో ఫ్రెండ్లీ ప్లే వినాయకుడినీ ప్రతిష్ఠించారు. ప్రధానహౌజ్‌తో పాటు దర్బార్ హాల్ లో 2 చోట్ల గవర్నర్ సూచన మేరకు అధికారులు మట్టితో తయారుచేసిన విగ్రహాలను పూజించారు. సోమవారం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, వారి సతీమణి జానకిశుక్లా తొలిపూజ నిర్వహించారు. సోమవారం గవర్నర్ దంపతులు ఖైరతాబాద్ మహాగణపతి సందర్శించి విఘ్నేశ్వరుడికి తొలి పూజ నిర్వహించారు.

## గవర్నర్ శివప్రతాప్‌శుక్లా ఉత్తరప్రదేశ్‌లో పర్యటన

### రాయ్‌బరేలీలో ఎయిమ్స్ సిబ్బందికి ప్రశంసాపత్రాలు

**హైదరాబాద్,సెప్టెంబరు15,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త పండిత్ ప్రదీప్ మిశ్రాజీ నిర్వహించిన పవిత్ర శ్రీ శివ మహాపురాణ కథ కార్యక్రమానికి గవర్నర్ హాజరయ్యారు. అనంతరం రాయ్‌బరేలీ ఏయిమ్స్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రి మనోజ్‌కుమార్ పాండే, ఏయిమ్స్ రాయ్‌బరేలీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అమితా జైన్‌తో కలిసి సంస్థ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఏయిమ్స్ అభివృద్ధిలో ఉద్యోగులు అందిస్తున్న అంకితభావంతో కూడిన సేవలను, వైద్య సేవలకు వారు చేస్తున్న విలువైన కృషిని గవర్నర్ అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్లు టవర్స్‌కు నాలుగు నియోజకవర్గాల్లో దరఖాస్తుల గడువు పొడిగింపు

### 20 వరకు దరఖాస్తుల స్వీకరణ

### వరుస సెలవులు, పండుగల దృష్ట్యా నిర్ణయం

**హైదరాబాద్,సెప్టెంబరు15,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్యూర్ పరిధిలోని ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకం కింద నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 20, 2026 వరకు పొడిగించారు. రెండో శనివారం, ఆదివారం, పండుగలు,ఇతర వరుస సెలవుల కారణంగా దరఖాస్తుల గడువును పొడిగించాలని వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తులు అందాయి. వాటిని పరిశీలించిన అనంతరం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 20 వరకు పొడిగించాలని నిర్ణయించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా తొలుత 16 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి దరఖాస్తులను స్వీకరించి, లాటరీ ద్వారా ఇండ్ల కేటాయింపు ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం మరో 4 అసెంబ్లీ నియోజకవర్గాలైన చాంద్రాయణగుట్ట, ఎల్‌బీ నగర్, ముషీరాబాద్, గోషామహల్ పరిధిలో నిర్మించనున్న టవర్లలోని ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ముగిసినప్పటికీ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, వరుస సెలవులు, పండుగలను దృష్టిలో ఉంచుకొని గడువును ఈనెల 20 వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత 4 నియోజకవర్గాల ప్రజలు ఈ పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని తమ దరఖాస్తులను సమర్పించాలని వి.పి. గౌతమ్ విజ్ఞప్తి చేశారు. పథకానికి సంబంధించిన అర్హత ప్రమాణాలు, ఇతర నిబంధనల్లో ఎటువంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదు : ఎంపి చామల

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**బిఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదని భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను, ముఖ్యంగా దళితులు, బలహీన వర్గాలను తీవ్రంగా అవమానించారు.అసెంబ్లీ సమావేశాల సమయంలో నల్ల టీషర్టులు ధరించి నినాదాలతో సభను అడ్డుకునే ప్రయత్నం చేయడం, పోలీసుల విధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి కాదు. అసెంబ్లీ సమావేశాలను అడ్డుకోవాలంటూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తన పార్టీ శ్రేణులకు ముందుగానే పిలుపునివ్వడం వారి అసలు ఉద్దేశాన్ని స్పష్టం చేస్తోంది.ఈ రోజు బిఆర్ఎస్ నేతలు ఢిల్లీలో మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. తెలంగాణలో వారి పాలనలో జరిగిన ఘటనలను ప్రజలు ఇంకా మర్చిపోలేదు.ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ చేసే తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మరు. ప్రజలను రెచ్చగొట్టడం, అసెంబ్లీని అడ్డుకోవడం కాకుండా గతంలో తమ పాలనలో జరిగిన తప్పులకు బిఆర్ఎస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## కెటిఆర్ పిఎ, పిఆర్వోలు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** కెటిఆర్ నీ పిఎ, పిఆర్వోలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి, లేకుంటే పోలీసులు తమ పని తాము చేసు కుంటూ పోతారని ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్ హెచ్చరించారు. సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై చర్చల కోసం ప్రజా ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మహిళా పోలీసు అధికారులపై నీచాతినీచంగా వ్యవహరించారనీ ఆరోపించారు. కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో సమావేశం ఏర్పాటు చేసుకుని వచ్చి అసెంబ్లీ గేటు వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎలా ప్రవర్తించారో అందరూ చూశారని ఆవేదన చెందారు. దళిత స్పీకర్‌ను అవమానించారు. దీనిపై సభలో క్షమాపణ చెప్పా లని అడిగితే పట్టించుకోలేదు. దళిత సంఘాలు కెసిఆర్ ఫామ్‌హౌస్ దగ్గర డప్పు దండోరా మోగిస్తే పసుపు నీళ్లతో శుద్ధి చేసి దళితులను అవమానించారు.బిఆర్ఎస్ అంటేనే దళిత వ్యతిరేక పార్టీగా తయారైందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.అసెంబ్లీ ప్రాంగణంలో కెటిఆర్ పిఎ, పిఆర్వో ప్రవర్తన అత్యంత దారుణంగా ఉంది.బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌పై ఎలాంటి భాష ఉపయోగించారో.. కెటిఆర్ పిఎ పిఆర్ఆర్వో కూడా అలాగే మాట్లాడారని ఆరోపించారు. గణేష్‌మండంలో డిజె అనుమతికి కొంత మంది యువత వస్తే పిఆర్‌వో పిఎలపై సైఫాబాద్ పోలీసు స్టేషన్‌లో దాడి జరిగిందని కెటిఆర్ హరీష్‌రావు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా ప్రజల కోసం పోరాటం చేస్తుంటే ఆనాడు పోలీసులు నామీద దాడి చేసి పక్కటెముకలు విరగకొట్టినా నేను పోలీసులను దూషించలేదని అన్నారు. పదేళ్లు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఏనాడూ మేం ఇలాంటి భాష, ఇలాంటి ప్రవర్తించలేదనీ పోలీసులు తమ డ్యూటీ చేస్తున్నారనీ వివరించారు.మీడియాలో కనిపించాలన్న ఆరాటంతోనే బిఆర్ఎస్ నాయకులు హడావుడి చేస్తున్నారనీ ఇందుకోసం ఏ అఘాయిత్యమైనా చేస్తాం అన్నట్లుగా వారి తీరు ఉందనీ అన్నారు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కెటిఆర్ పిఎ పిఆర్వోపై ఎలాంటి దాడి జరగలేదని పోలీసు ఉన్నతాధికారులు తేల్చి చెప్పారని తెలిపారు.

# తెలంగాణ-ఆగాఖాన్ అభివృద్ధి సంస్థ భాగస్వామ్యం మరింత బలోపేతం

## ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5తో భేటీలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా

### లోక్‌భవన్‌లో ఘన స్వాగతం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ-ఆగా ఖాన్ అభివృద్ధి సంస్థ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5తో నిర్వహించిన భేటీలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాను ఇస్మాయిలీ ముస్లింల 50వ వారసత్వ ఇమామ్, ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ (ఎకెడిఎన్) చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 సోమవారం లోక్‌భవన్‌కు వచ్చారు. ఇమామ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం భారత్, తెలంగాణకు ఆయన చేసిన తొలి అధికారిక పర్యటన సందర్భంగా గవర్నర్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం లోక్‌భవన్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. హైదరాబాద్, తెలంగాణకు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దివంగత ఆగా ఖాన్ -4 సేవలను స్మరించుకున్నారు. భారతదేశ అభివృద్ధికి, ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ ద్వారా సమాజ సంక్షేమానికి దివంగత ఆగా ఖాన్-4 అందించిన సేవలను గవర్నర్ కొనియాడారు. 2015లో ఆయనకు పద్మవిభూషణ్ పురస్కారం లభించిందని, దేశ ప్రజలు ఆయనను ఎంతో గౌరవంగా స్మరించుకుంటున్నారని పేర్కొన్నారు.హైదరాబాద్‌కు ఆగా ఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్‌తో ఉన్న చిరకాల అనుబంధాన్ని గవర్నర్ ప్రస్తావించారు. 2024 జూలైలో పునరుద్ధరించిన కుతుబ్‌షాహీ సముదాయాన్ని ప్రారంభించేందుకు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 హైదరాబాద్‌కు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. చారిత్రక కట్టడాల పరిరక్షణ, పరిసరాల అభివృద్ధిలో ఆగా ఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ చేపట్టిన కార్యక్రమాలు ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.

తెలంగాణలో ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ చేపడుతున్న బహుముఖ అభివృద్ధి కార్యక్రమాలను గవర్నర్ ప్రశంసించారు. విద్య, పట్టణ పునరుద్ధరణ, సామాజిక ఆరోగ్య సేవలు, మహిళా సాధికారత, ఉపాధి కల్పన తదితర రంగాల్లో సంస్థ చేస్తున్న కృషి స్థానిక సమాజాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తోందని పేర్కొన్నారు. హైదరాబాద్ సమీపంలోని ఆగా ఖాన్ అకాడమీ ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలతో భవిష్యత్ తరాల నాయకులను తీర్చిదిద్దుతున్న సంస్థగా నిలుస్తోందని అన్నారు.ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ సమాజానికి మేలు చేసే శక్తిగా ఉంది. తెలంగాణ-ఏకేడీఎన్ మధ్య సహకారాన్ని మరింత విస్తరించాలి అని గవర్నర్ అన్నారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా మానవాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్ర మాలను ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్ ఈ సందర్భంగా వివ రించారు. ముఖ్యంగా తెలంగాణలో పట్టణ పునరుద్ధరణ, సామాజిక ఆరోగ్య సంరక్షణ, మహిళల నేతృత్వంలోని అభివృద్ధి, ఉపాధి కల్పన రంగాల్లో ఏకేడీఎన్ చేస్తున్న కృషిని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలకు ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ-ఏకేడీఎన్ మధ్య అభివృద్ధి భాగస్వామ్యాన్ని భవిష్యత్తులో మరింత బలోపేతం చేయాల్సి న అవసరాన్ని ఆయన వ్యక్తం చేశారు.తెలంగాణ-ఏకేడీఎన్ మధ్య చిరకాల అనుబంధం భవిష్యత్తులో మరింత బలోపేతమై సమ్మిళిత, సుస్థిర, ప్రజాకేంద్రిత అభివృద్ధికి దోహదపడుతుందని గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ కళా వైభవానికి ప్రతీకగా గవర్నర్.. గ్రామీణ తెలంగాణ జీవనశైలిని ప్రతిబింబించే చేర్యాల నకాషీ చిత్రాన్ని, హంస ఆకృతితో రూపొందించిన కరీంనగర్ వెండి ఫిలిగ్రీ వీణను ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు అందజేశారు.భేటీ ముగింపులో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 లోక్‌భవన్ సందర్శకుల రిజిస్టర్‌లో తన అభిప్రాయాలను నమోదు చేశారు. తనకు అందించిన ఆత్మీయ స్వాగతానికి, చిరకాల స్నేహం, సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఏకేడీఎన్ ప్రతినిధి బృందం సభ్యులతో పాటు గవర్నర్ సంయుక్త కార్యదర్శి శశికిరణ్ కొమండూర్, ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి మాధవ్ ఆర్. సుల్ఫులే పాల్గొన్నారు.



లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్‌శుక్లాతో భేటీ అయిన ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5

# రూ.50 కోట్ల సర్వీస్‌టాక్స్‌లో ఉత్తర తెలంగాణ విద్యుత్ సంస్థకు ఊరట

## అప్పిలేట్ ట్రిబ్యునల్ తీర్పు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ విభాగం ఆలస్య చెల్లింపు సర్‌చార్జీలు, మీటర్ టెస్టింగ్ ఫీజులపై విధించిన రూ.50 కోట్ల సర్వీస్ ట్యాక్స్ డిమాండ్‌ను కొట్టివేస్తూ అప్పీలేట్ ట్రిబ్యునల్ (సిఇఎస్టీఎటి) ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఆలస్య చెల్లింపు సర్‌చార్జీలు నష్టపరిహారమని, మీటర్ టెస్టింగ్ ఫీజులు కూడా విద్యుత్ పంపిణీ మాదిరిగానే పన్ను మినహాయింపు హోదాను పంచుకుంటాయని ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది.

విద్యుత్ వినియోగదారుల నుంచి వసూలు చేసే ఆలస్య చెల్లింపుల సర్‌చార్జీలు, మీటర్ టెస్టింగ్ ఛార్జీలపై సేవా పన్ను వర్తించదని పేర్కొంటూ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు మంజూరు చేసిన ఉపశమనాన్ని హైదరాబాద్‌లోని కస్టమ్స్, ఎక్సైజ్, సేవా పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ సమర్థించింది. ట్రిబ్యునల్‌లోని సాంకేతిక సభ్యులు ఏకే జ్యోతిషి, న్యాయ సభ్యులు అంగద్ ప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం, విద్యుత్ పంపిణీ సంస్థపై వచ్చిన డిమాండ్లను కొట్టివేస్తూ సికింద్రాబాద్ సెంట్రల్ ట్యాక్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ కమిషనర్ 2019లో జారీ చేసిన ఉత్తర్వును సమర్థించింది.

ఏప్రిల్ 2013 నుండి జూన్ 2017 వరకు గల కాలానికి సంబంధించి, 2018 అక్టోబర్ 22వ తేదీన జారీ చేసిన షోకాజ్ నోటీసు కారణంగా ఈ వివాదం తలెత్తింది. ఫైనాన్స్ యాక్ట్, 1994లోని సెక్షన్ 66ని ప్రకారం సుమారు రూ.50 కోట్ల సర్వీస్ ట్యాక్స్ డిమాండ్‌తో కూడిన రూ.374 కోట్ల ఆలస్య చెల్లింపు సర్‌చార్జీలు విధించబడ్డాయని ఆ శాఖ ఆరోపించింది.

ఇంకా, మీటర్ పరీక్షకు ప్రత్యేక రుసుము వసూలు చేయబడుతుందని, ఇది ఒక స్వతంత్ర పన్ను విధించదగిన సేవ అని, విద్యుత్ ప్రసారం లేదా పంపిణీకి అందుబాటులో ఉన్న మినహాయింపు పరిధి లోకి రాదని అది వాదించింది.

ఆలస్య చెల్లింపు సర్‌చార్జి, మీటర్‌టెస్టింగ్ ఛార్జీలు రెండూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ నిర్దేశించిన టారిఫ్‌లు, నిబంధనల ప్రకారం విధించబడ్డాయని, అవి బేరసారాలకు తావులేని ఛార్జీలని ఉత్తర తెలంగాణ విద్యుత్ సంస్థ వాదించింది. ఆలస్య చెల్లింపు సర్‌చార్జ్ అనేది శిక్షాత్మక లేదా పరిహార స్వభావం కలదని, సకాలంలో చెల్లింపును నిర్ధారించే ఉద్దేశంతో విధించబడిందని ట్రిబ్యునల్ పేర్కొంది. ఆలస్య చెల్లింపులను సహించడానికి యుటిలిటీ చేసుకున్న ఒప్పందానికి ప్రతిఫలంగా దీనిని పరిగణించరాదు.

మీటర్ టెస్టింగ్ అనేది విద్యుత్ పంపిణీతో అంతర్గతంగా ముడిపడి ఉందని, సహజంగానే ప్రధాన సేవలో భాగంగా ఉంటుందని కూడా ట్రిబ్యునల్ పేర్కొంది. అందువల్ల మునుపటి విచారణ, షోకాజ్ నోటీసు ద్వారా సంబంధిత వాస్తవాలు విభాగానికి ఇప్పటికే తెలుసునని పేర్కొంటూ, పొడిగించిన కాలపరిమితిని వినియోగించడాన్ని ట్రిబ్యునల్ తిరస్కరించింది. ఎటువంటి సేవా పన్ను చెల్లించవలసినది లేనందున, వడ్డీ లేదా జరిమానాలు విధించడానికి కూడా ఎటువంటి ఆధారం లేదని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది.

## తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి




మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, వేదికపై మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్‌రావు తదితరులు

### సెప్టెంబరు 17 ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు తెలియజేయాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్స వమైన సెప్టెంబరు 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్ బండారు విజయలక్ష్మి నేతృత్వంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్. విద్యాసాగర్‌రావు, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ కోదండరామ్,మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలక మైన రోజు అని అన్నారు. నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న అణచి వేత, దోపిడీ, హింసను ఆయన వివరించారు. కాసిం రజ్వీ నేతృత్వం లోని రజాకార్లు ప్రజలపై సాగించిన దమనకాండ, హింస, నరమేధాన్ని ఆయన ప్రస్తావించారు. సుమారు 13 నెలల పాటు రజాకార్ల అరాచకంతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢమైన నాయకత్వంలో భారత సైనిక బలగాలు చేపట్టిన చర్యలతో నిజాం పాలనకు ముగింపు పలికి, తెలంగాణ ప్రాంతం భారత సమాఖ్యలో విలీనం అయిందని చెప్పారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు తెలియ జేయాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న సమయంలో బైరాన్‌పల్లి గ్రామాన్ని సందర్శించిన విషయాన్ని ఆయన గుర్తుచేసు కున్నారు. రజాకార్ల దమనకాండకు బైరాన్‌పల్లి ఒక విషాద సాక్ష్యంగా నిలిచిందని, అక్కడ జరిగిన ఘటనలు తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను, త్యాగాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను రాజకీయాలకు అతీతంగా చూడాలని, నిజా నిజాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ చరిత్ర, విమోచన పోరాటంలో అమరులైన వారి త్యాగాలకు సముచిత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. ఎంపి ఈటెల మాట్లాడుతూ స్వతంత్రాన్ని పొందిన రోజును కూడా జరుపుకోలేని దౌర్భాగ్యపు జాతి తెలంగాణ జాతి ఇదేం న్యాయం అని ఉద్యమ సమయంలో తాము మాట్లాడుకున్నామని తెలంగాణ వచ్చిన తర్వాత జరుపుకుందామని అనుకున్నాన్నారు. కానీ పవర్ ఓరియంటెడ్ పాలిటిక్స్‌లో, స్వార్థమే రాజ్యమేలుతున్న రాజకీయాల్లో అప్పిస్మెంట్ పాలసీస్ ఉంటాయి తప్ప కట్ థ్రోట్ రాజకీయాలు ఉండవని మరోసారి నిరుపితమైందన్నారు. హైదరాబాద్ స్టేట్ లో ఉంది భాష ప్రాతిపదిక మీద మహారాష్ట్రలో, కర్ణాటకలో కలిసిన ప్రాంతాల్లో స్వాతంత్ర దినోత్సవం గొప్పగా జరుపుకుంటున్నప్పుడు మనం ఎందుకు జరుపుకోవద్దు అని ప్రశ్నించారు. కావున ఇందులో ఎలాంటి శషభిషలు లేవని విమోచనాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రేమ్‌సింగ్ రాథోడ్, బీఎస్ రాములు, పాశం యాదగిరి, పాదూరి కరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణ విద్యుత్ సంస్థకు రెండు అవార్డులు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు రెండు జాతీయ అవార్డులు లభించాయి. విద్యుత్ పంపిణీలో సురక్షిత, కృత్రిమ మేధస్సు (ఎఐ), డ్రోన్ టెక్నాలజీ, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల వినియోగం, వినియోగదారులకు మెరుగైన సేవలు, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌లో ఉత్తమ పనితీరు తదితర అంశాల్లో ఈ అవార్డులను సొంతం చేసుకుంది. విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం సిఎండి కె వరుణ్‌రెడ్డికి ఈ రెండు అవార్డులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థలో అమలు చేస్తున్న కృత్రిమ మేధస్సు ఆధారిత ఫీడర్ విద్యుత్ అంతరాయాల ముందస్తు అంచనా, డ్రోన్ ఆధారిత విద్యుత్ ఆస్తుల పర్యవేక్షణ, రియల్ టైం ఫీడర్ నిర్వహణ వ్యవస్థ, జిఐఎస్ ఆధారిత పర్యవేక్షణ, 24/7 ఎఐ వాట్సాప్ చాట్‌బాట్, సబ్‌స్టేషన్ లోడింగ్ అనలిటిక్స్ అమలులో అడాప్టింగ్ ఎఐ ఇన్ ఎనర్జీ అవార్డుకు ఎంపికైనట్లు చెప్పారు. అలాగే సంస్థలో సాంకేతికతను అందిపుచ్చుకొని వినియోగదారులకు అందిస్తున్న మెరుగైన సేవలకు గాను సౌత్ ఇండియా పీఎస్యూ గవర్నెన్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించిందని పేర్కొన్నారు.



సిఎం ప్రజావాణిలో సమస్యలు వింటున్న సిఎం ప్రజావాణి స్టేట్ ఇన్‌చార్జి గద్వాల్ విజయలక్ష్మి.

## సమస్యల పరిష్కారమే సిఎం ప్రజావాణి ధ్యేయం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్, సిఎం ప్రజావాణి స్టేట్ ఇన్‌చార్జి గద్వాల్ విజయలక్ష్మి

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** రాష్ట్రం నలుమూలల నుంచి వస్తున్న ప్రజల సమస్యల పరిష్కారమే సీఎం ప్రజావాణి ధ్యేయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్, సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన 255వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో ఆమె చర్చించారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలను విజయలక్ష్మి విని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్జీలపై ప్రత్యేకంగా నోట్స్ రాసి అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆమె కృషి చేశారు.ప్రజావాణికి వెళితే సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకంతో ఉన్న ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేవిధంగా అధికారులు అంకితభావంతో కృషి చేయా లని పిలుపు నిచ్చారు. సిఎం ప్రజావాణిలో ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, హోం శాఖల అంశాలపై అర్జీలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. మండలం, డివి జన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాలు ప్రజ లకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నట్లు గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. కాగా మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 23, విద్యుత్ శాఖకు 8, బీసీ సంక్షేమ శాఖకు 7, ఇతర శాఖలకు 36 కలిపి మొత్తం 74 దరఖాస్తులు అందాయి. కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి కే.విద్యాసాగర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏసిపి ఉమేందర్, ప్రవాసి ప్రజావాణి నుంచి మంద భీమ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎపి స్థానిక ఎన్నికల తర్వాత ఫోకస్

# తెలంగాణపై జనసేనాని కొత్త స్కెచ్

### కాంగ్రెస్, బిఆర్ఎస్ లక్ష్యంగా కార్యాచరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**తెలంగాణలో జనసేన పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ అధినాయకత్వం నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా ఆంధ్రా డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్‌కళ్యాణ్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ కూటమిలో భాగస్వామిగా ఉన్న పవన్ తెలంగాణ కేంద్రంగా కొత్త స్కెచ్ సిద్ధం చేస్తున్నారు. బీజేపీ తాము ఒంటరిగానే పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించింది. దీంతో పవన్ సైతం తన రూటు తాను డిసైడ్ చేస్తున్నారు. అందులో భాగంగా సామాజిక సమీకరణాల ఆధారంగా కొత్త నిర్ణయాలతో ముందుకు వెళ్తున్నారు. పవన్ టార్గెట్ ఫిక్స్ అయింది. దీంతో కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి.

తెలంగాణలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా అన్నట్లుగా సాగుతున్న రాజకీయంతో బీజేపీ పోటీ పడుతోంది. తామే తిరిగి అధికారంలోకి వస్తామని సీఎం రేవంత్ పదే పదే చెబుతున్నారు. తాము తిరిగి అధికారంలోకి రావటం ఖాయమని బీఆర్ఎస్ నేతలు ధీమాగా ఉన్నారు. ఇదే సమయంలో బీజేపీ సైతం తమ పట్టు పెంచుకునే వ్యూహాలను అమలు చేస్తోంది. బీజేపీ అధినాయకత్వం సైతం తెలంగాణ పైన ప్రత్యేకంగా ఫోకస్ చేయటంతో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. మరోపక్క పవన్ కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. బీజేపీ తాము ఒంటరిగానే పోటీ చేస్తామని చెబుతున్న వేళ, పవన్ సైతం తమ పార్టీ సింగిల్‌గా కంటెస్ట్ చేసేందుకు సమాయత్తం కావాలని నిర్దేశిస్తున్నారు. అందులో భాగంగా తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే జనసేన తెలంగాణ నేతలు పార్లమెంటరీ వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు సమాయత్తం కావాలని నిర్దేశిస్తున్నారు. ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల పర్యటనలకు సిద్ధం అవుతున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు. గ్రేటర్ తో సహా అన్ని ఎన్నికల్లోనూ పార్టీ పోటీలో ఉంటుందని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలు పూర్తయిన తరువాత పవన్ తెలంగాణ పైన ఫోకస్ చేస్తారని చెబుతున్నారు. అందులో భాగంగా ముందుగా గ్రేటర్‌లో పార్టీ బలోపేతంపైన నిర్ణయాలు చర్యలు చేపడుతు న్నారు. అదేవిధంగా ప్రతీ పార్లమెంట్ పరిధిలోనూ పార్టీ సమావేశాల నిర్వ హణకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. పవన్ రాజకీయం బీఆర్ఎస్, కాంగ్రెస్ లక్ష్యంగా సాగుతుందని అంచనా వేస్తున్నారు.

# ఏకకాలంలో ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ రోడ్డు నిర్మాణంపై అనిశ్చితి

## దక్షిణభాగం ఎలైన్‌మెంట్ మంజూరు నిలిపేసిన కేంద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రీజినల్ రింగ్ రోడ్ ఎలైన్‌మెంట్ ప్రాజెక్టు మంజూరు చేయకుండా నిలిపెట్టినట్లు తెలిసింది. త్రిపుల్‌ఆర్ రోడ్డు ఉత్తర భాగంను 161.51 కిలోమీటర్ల నిడివితో భారత మాల పరియోజన కింద భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ చేపడు తోంది. దక్షిణభాగం రీజినల్ రింగ్‌రోడ్‌ను ఏ పథకంలో చేర్చకపోవడంతో కేంద్రప్రభుత్వం ఎలైన్‌మెంట్ పెండింగ్‌లో పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది.దక్షిణ భాగం పొడవు 201 కిలోమీటర్ల నిడివితో రాష్ట్రం ప్రభుత్వం సిద్ధం చేసిన ఎలైన్‌మెంట్‌ను మోర్త్‌కు సమర్పించారు.

సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, యాదాద్రి, వికారాబాద్, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో మొత్తం 55 నివాసం ప్రాంతాల మీదుగా దక్షిణభాగం రోడ్డు వెళుతోంది. రీజినల్‌రింగ్‌రోడ్ దక్షిణ భాగం రహదారిని ఫ్యూచర్‌సిటీ మీదుగా ఎలైన్‌మెంట్‌తో కూడిన డిపి ఆర్‌ను కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం సమర్పించింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని తంగడ్‌పల్లి నుంచి సంగారెడ్డి ఈ రోడ్డు నిడివి ఉంటుంది.

ఈ మార్గం గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ ప్రెస్‌వేగా 6 వరుసలతో రూపొందించింది. జాతీ య రహదారులు 65, 44, 163, 19, 76లను ఈ ప్రాజెక్టు కలుపుతోంది.రాష్ట్ర ప్రభు త్వం రూపకల్పన చేసిన ఈ ప్రాజెక్టుకు మొత్తం 2,010 హెక్టార్ల భూసేకరణ అవసరమ వుతోందని రూపొందించిన ఎలైన్‌మెంట్‌ను ప్రస్తుతం కేంద్రం పెండింగ్‌లో పెట్టింది.

ఉత్తర భాగం పనులతో సమాంతరంగా ప్రాజెక్టు మొత్తం పొవు 362.51 కిలోమీటర్ల మేరపనులు చేపట్టాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నా ఆర్ఆర్ఆర్ ఉత్తర దక్షిణ భాగాల పనులు ఒకే సారి కొనసాగడం అనుమాంగా మారింది. ఉత్తర భాగంలో నాలుగు లైన్ల రహదారికి సంబంధించి గతంలోనే టెండర్లు పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు లైన్లకు విస్తరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఈ రిపోర్ట్‌కు కేంద్ర కేబినెట్ గతంలో ఆమోదం తెలిపింది.

## ఎస్‌సి, ఎస్‌టిల హక్కుల పరిరక్షణకు చట్టసభలు పనిచేయాలి

### రాష్ట్ర ఎంపిల ఫోరం కన్వీనర్ మల్లు రవి

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**ఎస్‌సి, ఎస్‌టి హక్కుల పరిరక్షణకు చట్టసభలు దృష్టి సారించాలని వారికి సమాన అవకాశాలు కల్పించేరాజ్యాంగ పరమైన రక్షణ అమలు విషయంలో ఎవరు ఉదాసీత ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణరాష్ట్ర ఎంపిల ఫోరం కన్వీనర్ మల్లు రవి అన్నారు. ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో మంగళవారం జరిగిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ పార్లమెంటరీ కమిటీ కీలక సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఎంపిల ఫోరం కన్వీనర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి హాజరయ్యారు. ఎస్‌సి,ఎస్‌టి వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కుల అమలు, ఉద్యోగ అవకాశాలు, ప్రమోషన్లలో ఎదురవుతున్న సమస్యలపై ఈ సమావేశంలో అత్యంత కీలకంగా చర్చ జరిగింది.



బ్రహ్మోత్సవాల వేళ ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కుటుంబసభ్యులు

# తిరుమలేశుని బ్రహ్మోత్సవం

## పట్టువస్త్రాలు సమర్పించిన ఏపి సిఎం చంద్రబాబు

## ఆంధ్రప్రదేశ్‌లో సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుకున్నా: ఏపి సిఎం

**తిరుమల, సెప్టెంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అభివృద్ధిలో భారత్ అగ్రగామిదేశంగా విరాజిల్లాలని, ఇందుకు ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహించే దిశగా చూడాలని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించానని ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ముందుకు తీసుకెళ్ళే ఆత్మవిశ్వాసాన్ని ధైర్యాన్ని కలిగించాలని కోరానన్నారు. ధార్మిక సంస్థ తరపున టిటిడి బోర్డు ,యాజమాన్యం అన్ని విషయాల్లో దేశంలో స్ఫూర్తిగా ఉందని కితాబిచ్చారు. భక్తులకు సత్వర దర్శనం, మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా టిటిడి పాలకమండలి సేవలందించాలని సిఎం ఆదేశించారు.ఇలాంటి సాంప్రదాయాలు, వారసత్వాలను భావితరాలకు అందించాలని కోరారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి 17వసారి పట్టువస్త్రాలు సమర్పించే అదృష్టం దేవుడిచ్చిన భాగ్యంగా చెప్పుకొచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలలో తొలిరోజైన మంగళవారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. తోలుత ముఖ్యమంత్రి దంపతులు బేడి ఆంజనేయ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం బేడి ఆంజనేయ స్వామి వారి ఆలయం నుండి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. 2027 సంవత్సరం క్యాలండర్లు, డైరీలను ఆవిష్కరించారు. అంతకుముందు టిటిడి చైర్మన్ బి.ఆర్‌నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజ స్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వేంకటేశ్వర స్వామివారి కళంకారీ చిత్రపటాన్ని అందజేశారు.

## సౌత్‌జోన్ పోలీసు షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు పతకాలు సాధించిన పోలీసులు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** కేరళలోని తిరువనంతపురంలో ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబరు తొమ్మిదవ తేదీ వరకు జరిగిన సౌత్ జోన్ పోలీసు విభాగాల షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ పోలీసులు నాలుగు పతకాలు సాధించారు. ఇందులో రెండు స్వర్ణాలు, ఒక రజతం, మరో కాంస్య పతకం వుంది. టిజిఎస్‌పి మూడవ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ నిరంజన్ రెడ్డి 50 మీటర్ల ఫ్రీ పిస్టల్, 25 మీటర్ల సెంటర్ ఫైర్ పిస్టల్‌లో రెండు స్వర్ణ పతకాలు, 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్‌లో రతజం సాధించాడు. ఫ్యూచర్ సిటీ ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్ జేమ్స్ బాబు మరో విభాగంలో కాంస్య పతకం సాధిం చారు. కాగా పోలీసు షూటింగ్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను డిజిపి ఆనంద్ మంగళవారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో పి అండ్ ఎల్ ఐజి గజారావు భూపాల్, స్పోర్ట్స్ డిఎస్‌పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు పబ్లిక్ గార్డెన్‌లో ప్రజాపాలన దినోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఈ నెల 17న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించె ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమాన్ని పూర్తి డ్రెస్ రిహార్సల్ మంగళవారం పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించారు. 17న ఉదయం నిర్వహించే ఈ ప్రజాపాలన దినోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నందున మంగళవారం జరిగిగిన ఈ పూర్తి స్థాయి ఏర్పాట్ల రిహార్సల్‌కు సబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిఆర్‌పిఎఫ్ కోబ్రా యూనిట్ ఐజిగా అసోం ఐరన్ లేడి సంజుక్తా

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** సిఆర్‌పిఎఫ్‌లోని కీలకమైన కోబ్రా యూనిట్‌కు ఐజిగా అస్సాం ఐరన్ లేడిగా పేరొందిన సీనియర్ ఐపిఎస్ అధికారిణి సంజుక్తా పరాశర్ నియమితులయ్యారు. కొబ్రా యూనిట్‌కు తొలి మహిళా ఐజిగా బాధ్యతలు చేబట్టనున్న అధికారిగా ఆమె చరిత్ర సృష్టించ నున్నారు. 2006 బ్యాచ్‌కు చెందిన సంజుక్తా అస్సాం, మేఘాలయ క్యాడర్ అధికారిణి. ఇంతకు ముందు ఆమె అస్సాం పోలీ సు విభాగంతో పాటు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)లోనూ సేవలందించారు. అసోంలోని దట్టమైన అడవుల్లోని కీలక జిల్లాలకు ఆమె ఎస్ పిగా పనిచేసి, పలు ఉగ్రవాద ఆపరేషన్లకు నాయకత్వం వహించి సమర్థురాలిగా పేరుగాంచారు. ఈ క్రమంలోనే ఆమెకు అసోం ఐరన్ లేడిగా పేరు వచ్చింది.



సిఆర్‌పిఎఫ్ కొబ్రా యూ నిట్ ఐజిగా నియమితులైన అసోం ఐరన్ లేడి సంజుక్తా.

## ఎంబిబిఎస్ అడ్మిషన్ల కన్వీనర్ కోటా సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు

### 19వ తేదీ సాయంత్రం వరకు కాలేజీల్లో చేరేందుకు గడువు

**హైదరాబాద్,సెప్టెంబరు15,ప్రభాతవార్త:** 2026-27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ అడ్మిషన్ల కన్వీనర్ కోటా సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపును కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (కెఎన్ఆర్‌యుహెచ్‌ఎస్) మంగళవారం విడుదల చేసింది. కాలేజీల వారీగా సీట్ల కేటాయింపు వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.కన్వీనర్ కోటా సెకండ్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 19 సాయంత్రం 4 గంటలలోపు తమకు సీట్లు కేటాయించిన కాలేజీల్లో చేరాలి. చేరే సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, బాండ్లు, ఇతర అవసరమైన పత్రాలను సమర్పించాలని యూనివర్సిటీ తెలిపింది.అలాగే, మేనేజ్‌మెంట్ కోటా కింద ఎంబీబీఎస్/బీడీఎస్ సీట్ల ఫస్ట్ ఫేజ్ కేటాయింపులను కూడా యూనివర్సిటీ విడుదల చేసింది. ఈ కేటగిరీలో సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 19 సాయంత్రం 6 గంటలలోపు తమకు సీట్లు కేటాయించిన కాలేజీల్లో చేరాలి.

అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు, బాండ్లు, ఇతర పత్రాలను సమర్పించి అడ్మిషన్ పూర్తి చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది. మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ షెడ్యూల్ ప్రకారం 2026-27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్ అకడమిక్ సెషన్ సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమైందని యూనివర్సిటీ తెలిపింది. విద్యార్థులు నిర్ణీత గడువులో తమ అడ్మిషన్లను పూర్తి చేసుకోవాలని సూచించింది.

# తెలంగాణ వ్యవహారాలపై కాంగ్రెస్ హైకమాండ్ నజర్

## మీనాక్షికి ప్రత్యామ్నాయంగా తెరపైకి నలుగురి పేర్లు

## హైకమాండ్ దూతలు మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులతో సమాలోచనలు

## హైకమాండ్ నుంచి పిలుపొచ్చిందన్న కొండా దంపతులు..

## ఇప్పటికీ ధ్రువీకరించని ఢిల్లీ పెద్దలు.. తెలంగాణ కాంగ్రెస్‌లో అనిశ్చితి

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** అఖిలభారత కాంగ్రెస్ అధినాయకత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీపై ప్రత్యేక దృష్టిని సారించడం ఉత్కంఠత మొదలైంది. తెలంగాణలో కొండా సురేఖ బహిష్కరణ వ్యవహారం, రాష్ట్ర ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తనను తప్పించాలని మీనాక్షి నటరాజన్ కోరుతున్నవేళ ఎఐసిసి ప్రతినిధులు మాణిక్‌రావుఠాక్రే, రోహిత్ చౌదరి మంత్రులు, పిసిసి కీలకనేతలు, ఎమ్మెల్యేలతో సమావేశం కావడం రాష్ట్ర రాజకీయాలను మరింత అనిశ్చితిలోకి నెట్టింది. ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ పదినెలలుగా టిపిసిసి పార్టీపై తనదైన ముద్రవేసింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారం నుంచి మొదలు కొని మాజీ మంత్రి కొండసురేఖ కారణంగా తలెత్తిన అనేక వివాదాలు జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అభాసుపాలు కాకుండా ఆమె వ్యవహరించడమే కాకుండా సెక్రటేరియట్‌లో కూర్చొని పార్టీని ప్రభుత్వంను గాడినపెట్టే ప్రయత్నాలు కూడా చేశారు. స్వపక్ష, ప్రతిపక్షాల విమర్శ కూడా ఎదుర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీగా ఆమె అనేక నివేదికలు నిక్కచ్చిగా ఇచ్చినప్పటికి ఎఐసిసి ఆశించిన స్థాయిలో స్పందించలేదు పైగా ఆమె రాజకీయభవిష్యత్‌ను చిదిమివేసినా కాంగ్రెస్‌అదిష్టానం ఉదాసీనంగా వ్యవహరించింది. రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ జరిగేలా కుట్రలు చేసి ఆమె ఆత్మగౌరవంపై దెబ్బకొట్టి అమానపరిచిన సంఘటనలు అఖిల భారత కాంగ్రెస్ అధినాయకత్వం తెలికగా తీసుకొంది. యాదాద్రి దేవస్థానం పాలకమండలి నియామకం, 2028లో జరగబోయే ఎన్నికలకు అభ్యర్థుల ప్రకటన చేయడంతో ఇటీవల తెలంగాణ కాంగ్రెస్‌లో సమ్మతి చిచ్చుమళ్ళీ రాజుకొంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో క్రమశిక్షణ గాడితప్పుతున్న వేళ అదిష్టానంకు పూసగుచ్చినట్లు అన్ని విషయాలు చెప్పినా తప్పుచేసిన వారిని దండించక పోగా బహుమతి ఇచ్చినట్లు వ్యవహారించడంతో మీనాక్షి నటరాజన్ ఉన్నత చదువు పేరిట విదేశాలకు వెళ్ళడానికి అదిష్టానం అనుమతి కోరుకున్నారు. కొండా సురేఖ బర్తరఫ్ వ్యవహారం టిపిసిసి,ఎఐసిసిలో ప్రకంపనలు సృష్టిస్తోన్నది. మీనాక్షి నటరాజన్ ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్ళడానికి నిర్ణయం తీసుకోవడంతో ఇప్పుడు అదిష్టానం ఓవైపు ఆమె స్థానంలో మరోవ్యక్తిని నియమించడానికి కసరత్తు చేస్తూనే అసలు తెలంగాణ కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందో తెలుసుకొనేందుకు ఆదివారం ఇద్దరు ప్రముఖ కాంగ్రెస్ నాయకులను హైదరాబాద్‌కు పంపింది. ఆరోగ్యకారణాల రీత్యా వచ్చామని ఒక నాయకుడు,మరొక నాయకుడు వ్యక్తిగత పనుల కోసం వచ్చానని చెబుతున్నా వారు ఆదివారం మధ్యాహ్నం నుంచి అనేక మంది టిపిసిసి ముఖ్య నాయకులను ఎమ్మెల్యేలను ,మంత్రులను తమ వద్దకు పిలిపించుకొని విడివిడిగా సమాచారం సేకరించడంతో అసలు ఏం జరగబోతున్నదని తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠత ఏర్పడింది. ఢిల్లీ నుంచి వచ్చిన పెద్దల రాయబారులలో ఒకరు గతంలో తెలంగాణ రాష్ట్రంకు ఇంచార్జీగా వ్యవహారించిన మాణికరావు ఠాక్రే ఆయన ఆరోగ్య కారణరీత్యా హైదరాబాద్ వచ్చారని ప్రచారం జరుగుతోంది. మరోకరు ఎఐసిసి ఇంచార్జీ కార్యదర్శి రోహిత్‌చౌదరీలు ఉన్నారు.వీరు మంత్రులను ఎమ్మెల్యేలను ఇతర నాయకులతో గత రెండు రోజులుగా వరుస సమావేశాలు జరపడంతో రాజకీయాలో ఒక్కసారిగా ఉత్కంఠతకు తెరలేపింది.మాణిక్‌రావుఠాక్రే టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, పొన్నంప్రభాకర్‌గౌడ్ భట్టివిక్రమార్క,జగ్గారెడ్డి తదితర అనేక మంది నాయకులు ఎమ్మెల్యేలతో సమావేశమైనారని తెలిసింది. ఇటీవల ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్‌గా తొలగించిన చిన్నారెడ్డితో కూడా మాణిక్‌రావుఠాక్రె ఫోన్‌లో సంభాషించినట్లు పార్టీ వర్గాలు చర్చించుకొంటున్నాయి. రోహిత్ చౌదరి ముగ్గురు,నలుగురు మంత్రులను మరో డజన్ మంది ఎమ్మెల్యేలతో ఆదివారం సమావేశమైనారని పార్టీలో చర్చజరుగుతోంది. మాజీ కొండా సురేఖకు, మురళీధర్‌రావుకు పార్టీ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చిందని ఒక వైపు ప్రచారం జరుగుతున్నా అదిష్టానం ఇప్పటికి ధృవీకరించలేదు. ఐతే మీనాక్షి నటరాజన్‌కు ప్రత్యామ్నయంగా గుజరాత్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపి శక్తిసిన్హ్‌గోహిల్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కేంద్ర మంత్రి ముకల్‌వాస్నిక్ మాజీ ముఖ్యమంత్రులు అశోక్‌గెహ్లాట్, దిగ్విజయ్‌సింగ్‌లను ఇంచార్జీలుగా నియించేందుకు అదిష్టానం కసరత్తు చేస్తోన్నది. దిగ్విజయ్‌సింగ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు ఇంచార్జీగా వ్యవహరించారు.

# పంతాలకుపోయి పదోన్నతులు కోల్పోవద్దు

## 1991, 1995, 1996 బ్యాచ్ అధికారులకు డిజిపి ఆనంద్ హితబోధ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో సీనియర్ బ్యాచ్‌లుగా వున్న 1991, 1995, 1996 అధికారులు పంతాలకు పోయి పదోన్నతులు కోల్పోవద్దని డిజిపి ఆనంద్ హితవు పలికారు. అదనపు ఎస్‌పిలు, డిఎస్‌పిల పదోన్నతుల విషయంలో కోర్టుల్లో కేసులు దాఖలు చేసుకోవడం వల్ల సమస్య మరింత జటిలంగా మారడం తప్ప ఎలాంటి ప్రయోజనం వుండదని ఆయన తెలిపారు. ఈ మూడు బ్యాచ్ లకు చెందిన డిఎస్‌పిలు, అదనపు ఎస్‌పి స్థాయి అధికారులతో డిజిపి ఆనంద్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భ ంగా డిజిపి మాట్లాడుతూ మూడు బ్యాచ్‌ల అధికారులకు పదోన్నతుల విషయంలో తాను పెద్దరికం తీసుకుని సమస్యను పరిష్కరించేందుకు కృ షి చేస్తానని హామీ ఇచ్చారు.

అవసరం అయితే ఈ విషయాన్ని సిఎం వద్దకు తీసుకువెళ్లి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్రం లో 37 అదనపు ఎస్‌పి పోస్టులు ఖాళీగా వుండగా దీనిపై కొందరు కోర్టులకు వెళ్లడంతో పదోన్నతుల ప్రక్రి య కొంతకాలంగా ఆగిపోయిందని ఆయన తెలిపారు. కోర్టుల్లో వేసిన కేసు లను సంబంధిత అధికారులు వెనక్కు తీసుకోవాలని డిజిపి కోరారు. డిజిపితో సమావేశం అనంతరం వరంగల్‌కు చెందిన 1991, 1995, 1996 బ్యాచ్‌ల అధికారులు కోర్టుల్లో వేసిన కేసులను ఉపసంహారించుకు ని, దీనికి సంబంధించిన లేఖను డిజిపికి అందజేశారు. దీంతో పాటు హైదరాబాద్‌కు చెందిన ఇవే బ్యాచ్‌ల అధికారులు సైతం కేసులను ఉపస ంహారించుకు నేందుకు సంసిద్దం వ్యక్తం చేశారు. దీనిపై డిజిపి ఆనంద్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపు తానని ఆయన హామీ ఇచ్చారు.

## కెటిఆర్ పిఆర్‌ఒ, పిఎల విచారణ సందర్భంగా ముసుగులు ధరించిన వారు దాడిచేశారని బిఆర్ఎస్ నేతల ధర్నా

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** అసెంబ్లీ గేటు వద్ద గత సోమవారం జరిగిన ఘటనపై బిఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి కెటిఆర్ పిఎ మహేందర్ రెడ్డి, పిఆర్‌ఓ మహేష్‌లను విచారించే క్రమంలో సైఫాబాద్ పోలీసు స్టేషన్ ఎదుట సోమవారం హైడ్రామా చోటుచేసుకుంది. అసెంబ్లీ గేటు వద్ద పోలీసులతో జరిగిన తోపులాట ఘటనకు సంబంధించి కెటిఆర్, హరీష్ రావు సహా ఆ పార్టీ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలపై పోలీసులు కేసు నమోదు చేయడం తెలిసిందే. ఇదే కేసులో కెటిఆర్ పిఎ మహేందరన రెడ్డి, పిఆర్‌ఓ మహేష్‌లపైనా కేసు నమోదవడం విదిత మే. దీనిపై మహేందర్ రెడ్డి, మహేష్‌లు హైకోర్టును ఆశ్రయించి పోలీసులు అరెస్టు చేయకుండా స్టే పొందారు. దీని తరువాత పోలీసుల విచార ణకు సోమవారం ఉదయం వీరిద్దరు సైఫాబాద్ పోలీసు స్టేషన్‌కు రాగా వీరితో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్టేషన్‌కు వచ్చారు. అయితే కేవలం మహేందర్ రెడ్డి, మహేష్‌లను మాత్రమే అనుమతించిన పోలీసులు మిగతా వారంతా బయటే వుండాలని కోరారు. దీని తరువాత మహేందర్ రెడ్డి, మహేష్‌లను పోలీసులు అసెంబ్లీ గేటు వద్దకు తీసుకువెళ్లి అప్పటి ఘటనపై సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. అనంతరం వీరి ద్దరిని తిరిగి స్టేషన్‌కు తీసుకు వచ్చారు.

# మహిళా రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కాంగ్రెస్ లక్ష్యం

## పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

## అఖిల భారత మహిళా కాంగ్రెస్ 42వ వ్యవస్థాపక దినోత్సవం

**హైదరాబాద్,సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** రాజకీయ, సామాజిక ఆర్థిక సాధికారత కాంగ్రెస్ లక్ష్యమని ముఖ్యంగా మహిళలను పాలకులుగా నిలపడానికి ఎంతగానోప్రోత్సాహం అందిస్తోందని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.అఖిల భారత మహిళా కాంగ్రెస్ 42వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం గాంధీ భవన్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని మహిళా కాంగ్రెస్ నాయకులకు, అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మహిళల రాజకీయ సామాజిక సాధికారతను ప్రోత్సహించడానికి మహిళా కాంగ్రెస్ ను 1940లో స్థాపించబడిందనీ చరిత్రను వివరించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ రజియా సుల్తానా రుద్రమదేవి, సరోజిని నాయుడు ఇందిరా గాంధీ ఎంతోమంది వీర మహిళలు మహిళల అభివృద్ధి కోసం పోరాడారని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి మహిళా శక్తిని చాటారని అన్నారు. నేటి మహిళలు నారి శక్తిని స్ఫూర్తిగా తీసుకొని మహిళా శక్తి చాటాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ప్రోత్సహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, భారత దేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 1984 సెప్టెంబర్ 15వ తేదీన మహిళా కాంగ్రెస్ ని స్థాపించడం జరిగింది.





### గాంధీభవన్‌లో మహేష్‌కుమార్ గౌడ్‌కు ఘన స్వాగతం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్‌గా మహేష్‌కుమార్‌గౌడ్ పదవి బాధ్యతల పగ్గాలు చేతపట్టి మంగళవారం నాటికి రెండు సంవత్సరాలు కావడంతో గాంధీభవన్‌లో సంబరాలు అంబరాన్ని అంటాయి. గాంధీ భవన్ కు చేరుకున్న టిపిసిఇ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు మహిళా కాంగ్రెస్ నేతలు మంగళ హారతులు ఉచ్చి స్వాగతం పలికినారు. మహిళ కాంగ్రెస్ నాయకులకు తోడుగా కాంగ్రెస్ కార్యకర్తలు బాణసంఛా కాల్చి సంబరాలు చేశారు.

# మావోయిస్టు పార్టీని వీడిన ఛత్తీస్‌గఢ్ డిసిఎం నక్కా సుశీల

## నిజామాబాద్ పోలీసు కమిషనర్ ఎదుట లొంగుబాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ ఛత్తీస్‌ఘడ్ డిసిఎం నక్కా సుశీల అలియాస్ లత (56) మంగళవారం నిజామా బాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఎదుట లొంగిపోయారు. పార్టీలో విద్యా శాఖ కమిటీ సభ్యురాలు కూడా అయిన సుశీల నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ వాసి. 1985లో హైదరాబాద్‌లోని నారాయణ గూడలో మడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పా ఠశాలలో పదవ తరగతి చదవిన సుశీల, 1987లో ఇంటర్ పూర్తి చేసి, 1990లో నాంపల్లిలో వనిత డిగ్రీ కాలేజిలో డిగ్రీ చదివారు. అనంతర ం నాగార్జునసాగర్‌లో ప్రభుత్వ బిఎడ్ కాలేజిలో బిఎడ్ చదివినా తుది పరీక్షలకు హాజరు కాలేదు. 1990లో నల్లగొండ జిల్లా పీపుల్స్ వార్ క మిటీ కనగల్ దళం, ఎసిఎంగా వున్న సుంకర రామ్మోహన్ రావుతో పరిచయం ఏర్పడి ఆయన ప్రోత్బలంతో నక్సలిజంలో చేరి అదే ఏడాది ఆ యనను వివాహం చేసుకున్నారు. 2001లో రామ్మోహన్ రావు ఎన్‌కౌంటర్‌లో చనిపోగా 2004లో పార్టీ ఎస్‌సిఎంగా వున్న సామల వెంకటేశ్వ ర్లును వివాహం చేసుకున్నారు. అయితే 2006 అక్టోబర్‌లో అనంతపురంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో వెంకటేశ్వర్లు మరణించారు. 1990 నుంచి నక్సలిజంలో చురుకుగా వున్న సుశీల రామ్మోహన్ రావును వివాహం చేసుకున్న తరువాత 1992లో అజ్ఞాతంలో వెళ్లారు. 1998 ఏప్రిల్‌లో నల్లమల్ల అడవిలో కృష్ణపట్టి దళంపై సోమ్లా నాయక్ అనే దళ సభ్యుడు జరిపిన కోవర్ట్ ఆపరేషన్‌లో ముగ్గురు నక్సలైట్లు చనిపోగా ఆ దళంలో సభ్యురాలైన సుశీల బుల్లెట్ గాయాలైనా తప్పించుకున్నారు. మావోయిస్టు పార్టీలో 34 ఏళ్ల పాటు పనిచేసిన సుశీల అనారోగ్యం కారణాలలో లొంగిపోయారు.

# ఐటి కారిడార్ నానక్‌రాంగూడలో భూవివాదం

## హీరో అల్లు అర్జున్ మామ, అనుచరులపై ఫిర్యాదు

## కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని నానక్‌రాంగూడలో చోటుచేసుకున్న భూవివాదం ఘర్షణకు దారితీసింది. ఐటి కారిడార్ వి ప్రో చౌరస్తా సమీపంలో ఉన్న మంత్రి కాస్మోస్‌లో ఆక్రమణకు యత్నించారంటూ హీరో అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి, అతని అనుచరుల మీద మంత్రి కాస్మోస్ నిర్వాహకులు పోలీసులకు పిర్యాదు చేశారు. వీరి పిర్యాదు ఆధారంగా గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పిర్యాదుదారుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. శేరిలింగంపల్లి మండలం నానక్‌రాంగూడ సర్వే నెంబరు 130లో ఉన్న 1.05 హెక్టార్ల భూమిని



హీరో అల్లుఅర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి (ఫైల్)

2015లో సెజ్‌గా గుర్తించారు. తాహశీల్దార్ ద్రువీకరణతో ప్రస్తుతం ఉన్న యజమానులకు సదరు స్థలం మ్యాపింగ్ చేసి 2015లోనే అందజేశారు.

ఈ స్థలంలో మంత్రి కాస్మోస్ భవనాన్ని నిర్మించి, వివిధ సాఫ్ట్‌వేర్ సంస్థలకు లీజుకు ఇచ్చారు. గత 11 సంవత్సరాలుగా దాదాపు 5వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్న ఈ భవనంలోని యజమానులు అసోసియేషన్‌ను సైతం ఏర్పాటు చేసుకున్నారు. భవన పర్యవేక్షణ కోసం కస్టమ్స్ శాఖకు చెందిన అధికారి నేత ృత్వంలో సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. కాగా ఈ నెల 13న ఉదయం 8.40 గంటల సమయం లో మురళీధర్‌రెడ్డి, గడ్డం రవిల నేత ృత్వంలో అనుచరులు అక్రమంగా మంత్రి కాస్మోస్‌లోకి ప్రవేశించారు. మంత్రి కాస్మోస్‌లోని ప్రహరీగోడను కూల్చివేసి, మంత్రి కాస్మోస్ ప్రాంగణాన్ని సగానికి విభజిస్తూ రెకుల ఫెన్సింగ్‌కు ప్రయత్నించారు. తాము కే.చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు పనులు చేపడుతున్నామంటూ సెక్యూరిటీ మీద దాడి చేసి, కొంతమేర ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం ఉదయం 10 గంటలకు సమాచారం అందుకున్న భవన మేనేజర్ రావి పెద్ది రాజు సంఘటనా స్థలికి చేరుకొని వీరి ప్రయత్నాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు.

కాగా చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు తాము భవన ప్రాంగణాన్ని రెండు భాగాలుగా విభజించేందుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పగా, వీరి ప్రయత్నాలను రావి పెద్దిరాజు అడ్డుకున్నారు. కాగా హీరో అల్లు అర్జున్ మామ కే.చంద్రశేఖర్‌రెడ్డి సంఘటనా స్థలిలో లేని కారణంగా అతని మీద కేసు నమోదు చేయలేదని, మురళీధర్‌రెడ్డి, గడ్డం రవిలను విచారించిన అనంతరం మరిన్ని చర్యలు చేపడుతామని గచ్చిబౌలి పోలీసులు తెలిపారు.

## ఎర్రవెల్లి ఫాంహౌస్ శుద్ధిపై నమోదైన కేసులో పిటిషనర్లకు ఊరట

### నిందితులను వెంటనే అరెస్ట్ చేయవద్దని హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్,సెప్టెంబరు15,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫాంహౌస్ వద్ద చోటుచేసుకున్న పసుపు నీళ్లతో శుద్ధి వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనకు సంబంధించి నమోదైన కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. నిందితులకు నోటీసులు జారీ చేసి దర్యాప్తు కొనసాగించాలని స్పష్టం చేసింది. ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్లు ఉన్న కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసే విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పాటించాలని ఈ సందర్భంగా పోలీసులకు హైకోర్టు సూచించింది. కేసీఆర్ ఫాంహౌస్ వద్ద జరిగిన ఘటనకు సంబంధించి అరెస్టులపై సవాల్ చేస్తూ దాఖలైన లంచ్ మోషన్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా నిందితులను అరెస్ట్ చేయకుండా నోటీసులు ఇచ్చి విచారణ కొనసాగించాలని ధర్మాసనం ఆదేశించినట్లు సమాచారం. 7 ఏళ్లలోపు శిక్ష విధించే అవకాశం ఉన్న సెక్షన్ల కింద కేసు నమోదైనప్పుడు నిందితులను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏముందని ధర్మాసనం ప్రశ్నించింది. అరెస్ట్‌ల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ వాటిని పాటించకుండా చర్యలు ఎలా తీసుకుంటారని పోలీసుల తీరుపై కోర్టు ప్రశ్నలు సంధించింది. పసుపు నీళ్లతో శుద్ధి చేసిన ఘటనకు సంబంధించిన కేసులో పోలీసులు అరెస్టులకు సిద్ధమైన నేపథ్యంలో నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు... నిందితులను వెంటనే అరెస్ట్ చేయవద్దని స్పష్టం చేసింది. నోటీసులు జారీ చేసి దర్యాప్తు చేపట్టాలని పోలీసులను ఆదేశించింది. ఏడేళ్లలోపు శిక్ష పడే అవకాశం ఉన్న నేరాలకు సంబంధించి అరెస్టుల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని ధర్మాసనం సూచించింది. అరెస్ట్ అనేది దర్యాప్తులో తప్పనిసరి తొలి చర్య కాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ప్రస్తావిస్తూ కోర్టు పోలీసుల తీరును ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో ఎర్రవల్లి పసుపు నీళ్ల శుద్ధి కేసులో ప్రస్తుతం నిందితుల అరెస్టులకు బ్రేక్ పడినట్లయింది.





## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్

### ఎఐతో ఆటోమేటిక్‌గా రైలు టికెట్లు బుకింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: ఓపెన్‌ఎఐ మరో సంచలనం సృష్టించింది. కేవలం ఒక్క ఆదేశంతో ఐఆర్‌సిటిసిలో రైలు టికెట్లు బుకింగ్ చేసుకునే ప్రయోగం విజయవంతంగా జరిగింది. ఇటీవల ఓపెన్‌ఎఐ తన కొత్త మోడల్ అయిన జిపిటి-6 ఆస్త్రాను విడుదల చేసింది. ఈ కొత్త మోడల్ ద్వారా ప్రయోగం చేయగా ఆటోమేటిక్‌గా రైలు టికెట్లు బుక్ అయ్యాయి. సహజంగా ఐఆర్‌సిటిసిలో రైలు టికెట్లు బుక్ చేసుకోవడం ఎంత కష్టమో అందరికీ తెలిసిందే. ఇక పండుగల సమయంలో మరింత కష్టతరంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో సులువుగా టికెట్లు బుక్ చేసుకునే వెసులబాటు వచ్చేసింది. ఇన్‌స్టాగ్రామ్ క్రియేటర్ జిపిటి-6 ఆస్త్రాను పరీక్షించాడు. ఈ కొత్త మోడల్ ద్వారా రైలు టికెట్ బుకింగ్ ప్రక్రియను పరీక్షించాడు. ఆశ్చర్యంగా ఈ పరీక్ష విజయవంతంగా ముగించింది. ఈ పరిణామంతో ఇన్‌స్టాగ్రామ్ క్రియేటర్ కూడా ఆశ్చర్యపోయాడు. ఈ కొత్త మోడల్‌ను దాదాపు రెండు మూడు రోజుల పాటు పరీక్షించాడు. మొత్తానికి విజయం సాధించాడు. ఈ ప్రయోగంతో భవిష్యత్‌లో ఎఐ తనంతట తానుగా పనులు పూర్తి చేసే దిశగా వెళ్తున్నట్లుగా ఈ ప్రయోగం ద్వారా అర్థమవుతోంది. ఐఆర్‌సిటిసిలో ముంబై -రాజ్‌కోట్ రైలు టిక్కెట్‌ను ఎఐ సాయంతో బుక్ చేసినట్లుగా పేర్కొన్నాడు. ఈ ఫలితం చూసి తాను ఆశ్చర్యపోయానని చెప్పాడు.

## కొడుకు సొమ్ము తిరిగివ్వలేదని తండ్రిని హత్య చేశారు..

**హైదరాబాద్(సికిందరాబాద్), సెప్టెంబరు 15. ప్రభాతవార్త:** షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరిట జరిగిన ఆర్థిక లావాదేవీల వివాదం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. కుమారుడు డబ్బులు ఎగ్గొట్టి పారిపోవడంతో, అతడి తండ్రిపై కక్ష పెంచుకున్న ఓ వ్యక్తి కత్తితో పొడిచి దారుణంగా హతమార్చిన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముషీరాబాద్ భోలక్‌పూర్‌కు చెందిన మహ్మద్ నిజాముద్దీన్ (36) నిరుద్యోగి. ఇతనికి నామాలగుండుకు చెందిన సుమన్‌తో గతంలో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో సుమన్ రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు నిజా ముద్దీన్ వద్ద తీసుకున్నాడు. అయితే అనుకున్న విధంగా డబ్బులు తిరిగి ఇవ్వకపోవడమే కాకుండా, కొద్దిరోజులుగా సుమన్ పరారయ్యాడు. డబ్బులు తిరిగి రాకపోవడం, సుమన్ జాడ తెలియకపోవడంతో తీవ్ర ఆక్రోశం పెంచుకున్న నిజాముద్దీన్ ఎలాగైనా అతడి కుటుంబంపై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. సుమన్ ఇంట్లో ఉండటం లేదని తెలుసుకుని, అతడి తండ్రి శ్రీనివాస్ (56) మంగళవారం రాత్రి మైలార్‌గడ్డలోని ఎవర్‌గ్రీన్ టెంట్ హౌస్ సమీపంలో ఉండగా.. అక్కడకు చేరుకున్న నిజాముద్దీన్ కత్తితో అతడి పొట్టలో రెండుసార్లు బలంగా పొడిచాడు. తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన శ్రీనివాస్‌ను స్థానికులు వెంటనే టీజీఎస్‌ఆర్టీసీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి అత్యంత విషమించడంతో చికిత్స పొందుతూ రాత్రి 9.05 గంటలకు ఆయన మృతి చెందినట్లు సీఎంవో డాక్టర్ వెంకటస్వామి ధ్రువీకరించారు. చిలకలగూడ పోలీసులు నిందితుడు మహ్మద్ నిజాముద్దీన్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.



సిఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖను విడుదల చేస్తున్న బుర్ర మైసయ్య, రాపోలు రాములు, చింతా స్వామి తదితరులు

## నేటి అసెంబ్లీ సమావేశంలో అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలి

### లేకపోతే 1000 డప్పులు, లక్ష జెండాలతో నిరసన ర్యాలీ

### తెలంగాణ భూ రక్షణ సమితి హెచ్చరిక

**సైఫాబాద్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** బుధవారం జరగనున్న అసెంబ్లీ సమావేశంలో గత ప్రభుత్వాలు పంచిన అన్ని రకాల అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని తెలంగాణ భూ రక్షణ సమితి డిమాండ్ చేసింది. యాజమాన్య హక్కులు కల్పిస్తే 1000 డప్పులు, లక్ష జెండాలతో ప్రభుత్వానికి విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తామని, లేకపోతే ఆ డప్పులు, ఆ జెండాలతో నిరసన ర్యాలీ చేపడతామని సమితి హెచ్చరించింది. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి నాయకులు సిఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర మైసయ్య, గౌరవ సలహాదారులు ప్రముఖ న్యాయవాది రాపోలు రాములు, చింతా స్వామి మాట్లాడుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా వరంగల్లో జరిగిన రైతు డిక్లరేషన్ సభలో, చేవెళ్లలో జరిగిన దళిత డిక్లరేషన్ సభలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అసైన్డ్ భూమి లబ్దిదారులకు యాజమాన్య భూమి హక్కు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. 25లక్షల అసైన్డ్ భూముల కోసం పేదల ప్రజలైన 15లక్షల కుటుంబాలు, 50లక్షల మంది ఓటర్లు, 7 దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిమూడేళ్లు కావస్తున్నదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఏలాంటి జాప్యం చేయకుండా, సానుకూలంగా స్పందించి, అసైన్డ్ భూములకు చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.




ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

## కల్పిత నాయకుడు పుస్తకాన్ని నిషేధించాలి

### దళిత సంఘాల నేతల డిమాండ్

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ మతోన్మాదులు రాసిన కల్పిత నాయకుడు పుస్తకాన్ని నిషేధించాలనిచ, ఈ పుస్తక రచయిత అయిన బీజేపీ నేత హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పలు దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర నాయకులు దేవతి శ్రీనివాస్, మట్టి ప్రసాద్, రిపబ్లిక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరగబోయే పుస్తకావిష్కరణను తక్షణమే నిషేధించాలని, పుస్తకావిష్కరణ కాకుండా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షం ఈనెల 17వ తేదీ సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కల్పిత నాయకుడు పుస్తకం ద్వారా చరిత్రను వక్రీకరించటానికి ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలు పన్నుతోందని వారు ఆరోపించారు. దేశంలో రిజర్వేషన్ల హఠావో నినాదం వెనుక ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర ఉందని, గతంలో రాజ్యాంగాన్ని రద్దు చేసి, ప్రాచీన రాజ్యాంగమైన మనుధర్మశాస్త్రాన్ని అమలుచేస్తామని ప్రకటించిన బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నేతలు అంబేద్కర్ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. అంబేద్కర్ కల్పిత నాయకుడైతే ఐక్యరాజ్యసమితి ఆయన జయంతిని నాలెడ్జ్‌డేగా ఎందుకు ప్రకటించిందని, ఆయనకు భారతరత్న ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద శక్తులు భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్ శక్తులను కించపరిచే చర్యలను మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కె.వి.పీ.ఎస్. రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, దళిత సంఘాల నేతలు, నాయకులు, ప్రజాసంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రైలు భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలి: దక్షిణ మధ్య రైల్వే జిఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

**తార్నాక, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రైలు కార్యకలాపాల భద్రతను మరింత పటిష్టం చేయాలని జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై ఆయన సవివరంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల ప్రధానాధిపతులు పాల్గొనగా, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ మూడు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు వీడియో సమావేశం ద్వారా పాల్గొన్నారు. ఎలాంటి ఆకతాయి చర్యలకు అవకాశం లేకుండా రైల్వే పట్టాల వెంబడి భద్రతను మరింత బలోపేతం చేయాలని జీఎం సూచించారు. పెట్రోల్‌మెన్, ట్రాక్‌మెన్, స్టేషన్ సిబ్బంది మధ్య సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేయడంపై అధికారులతో చర్చించారు. సిబ్బంది, యంత్ర పరికరాలతో చేపట్టే పట్టాల నిర్వహణ పనుల సమయంలో అధికారులు, పర్యవేక్షకులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న భద్రతా నిబంధనలు, విధివిధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది విధులు నిర్వర్తించే సమయంలో భద్రతా నియమావళి, నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షకులు సూచించాలని అధికారులకు తెలిపారు. సిబ్బందిని తప్పనిసరిగా ఈ శిక్షణకు పంపించాలని స్పష్టం చేశారు. సంకేతాలు స్పష్టంగా కనిపించేలా చెట్ల కొమ్మల తొలగింపురైల్వే పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు పనుల పురోగతిని జీఎం సమీక్షించారు. రైలు నడిపే సిబ్బందికి సంకేతాలు స్పష్టంగా కనిపించేలా చెట్ల కొమ్మల తొలగింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్య తేదీల లోగా పనులను పూర్తి చేయాలని మూడు డివిజన్ల అధికారులకు సూచిం చారు. రైల్వే కార్యకలాపాల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి స్థాయిలో అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని ఆయన స్పష్టం చేశారు.

## ఆటో కార్మికుల కోసం తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి: ఆర్.కృష్ణయ్య

**ధర్నాచౌక్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో నాన్ పొలిటికల్ ఆటో యూనియన్‌ల జేఏసీ నేతల ఆధ్వర్యంలో ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి, ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.

# వచ్చే ఎన్నికల్లో ప్రియాంకకు కీలక బాధ్యత!

### కాంగ్రెస్ సంస్థాగత యంత్రాంగంలో సమూల మార్పులు

### ఆ ఐదు రాష్ట్రాలపై ప్రత్యేక ఫోకస్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:** కాంగ్రెస్ పార్టీ 2029 సార్వత్రిక ఎన్నికలకు వ్యూహారచనలు చేస్తోంది. ఇందులో భాగంగా పార్టీని సమూలంగా పునర్నిర్మించే లక్ష్యంతో అడుగులు వేస్తోంది. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి. వేణుగోపాల్ నిర్వహించిన ఉన్నత స్థాయి వ్యూహాత్మక సమావేశాల పరంపర, పార్టీ సంస్థాగత యంత్రాంగంలో సమూల మార్పులు, జవాబుదారీతనంపై దృష్టి సారించింది. ఇందులో ప్రాథమిక దశ కొత్త అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) కార్యదర్శుల నియామకంపై కేంద్రీకృతమై ఉంది. రాష్ట్రాలవ్యాప్తంగా క్షేత్రస్థాయి కార్యకలాపాలకు బాధ్యత వహించే 65కు పైగా కార్యదర్శి పదవులను కఠినమైన పరిశీలనకు గురిచేస్తున్నారు. చారిత్రాత్మకంగా బలహీనమైన సంస్థాగత నిర్మాణాలున్న ప్రాంతాలకు ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర వంటి కీలక రాష్ట్రాలకు నాయకత్వం ప్రాధాన్యతనిస్తోంది. 2029లో వాస్తవిక విజయం సాధించాలంటే ఈ పోరాట క్షేత్రాలలో బలమైన ప్రదర్శన అత్యంత కీలకమని పార్టీ గుర్తిస్తోంది. యువ నాయకత్వ శ్రేణికి మార్గం సుగమం చేస్తూ, అభ్యర్థుల కార్యాచరణ సామర్థ్యం మరియు జెన్ జెడ్ ఓటర్లతో మమేకమయ్యే వారి ప్రజ్ఞ ఆధారంగా వారిని అంచనా వేస్తున్నారు.

**ప్రియాంక నేతృత్వంలో కమిటీ:** సంస్థాగత మార్పులకు అతీతంగా, ప్రియాంక గాంధీ వాద్రాకు మరింత విస్తృతమైన, నిర్దిష్టమైన వ్యూహాత్మక పాత్రను కేటాయించనున్నట్లు చర్చలు సూచిస్తున్నాయి. ఆమె ప్రమేయాన్ని పెంచాలన్న దీర్ఘకాల అంతర్గత విజ్ఞప్తులకు స్పందిస్తూ, 2029 కోసం ఒక ఎన్నికల నిర్వహణ వ్యూహ బృందాన్ని ఏర్పాటు చేయాలని పార్టీ యోచిస్తోంది. దీనికి ప్రియాంక నాయకత్వం వహించనున్నట్లు సమాచారం. ప్రతిపాదిత ఈ కమిటీలో ముకుల్ వాస్నిక్, అశోక్ గెహ్లాట్ వంటి అనుభవజ్ఞులైన వ్యూహకర్తలతో పాటు, కొత్త యువతరం కూడా భాగస్వామ్యం అవుతుందని భావిస్తున్నారు. రాహుల్ గాంధీ విద్యార్థులు, యువతను చేరుకోవడంపై (చాత్రోన్ కీ గూంజ్) ప్రధానంగా దృష్టి సారిస్తూ, పార్టీకి ప్రధాన బహిరంగ ముఖంగా, దేశవ్యాప్త ప్రచారకర్తగా కొనసాగుతుండగా, ప్రియాంక బాధ్యతలు పార్టీ ప్రతిష్టను పెంచడం, ప్రచారాన్ని మెరుగుపరచడం, వ్యూహాలను అమలు చేయడంపై కేంద్రీకృతమవుతాయి.

ఈ ముందస్తు సమీకరణ, 2029 ఒక నిజమైన సువర్ణావకాశాన్ని అందిస్తోందన్న కాంగ్రెస్ భావనను ప్రతిబింబిస్తోంది. కీలకమైన సీట్లను దక్కించుకోవడానికి పూర్తిగా ప్రాంతీయ సంకీర్ణ మిత్రపక్షాలపై ఆధారపడకుండా, పార్టీ తన స్వతంత్ర సంస్థాగత ఉనికిని బలోపేతం చేసుకోవాలన్న రాహుల్ గాంధీ అభిప్రాయమే ఈ ప్రయత్నాలకు చోదకశక్తిగా ఉంది. గత ఎన్నికల దశల్లో ఓటర్లలో స్పష్టత లోపించడానికి కారణమైన ప్రచారపరమైన లోపాలను సరిదిద్దుతూ, రాహుల్ ప్రజా ముఖంగానూ, ప్రియాంక వ్యూహారచన విభాగం సారథిగానూ వ్యవహరించే ఈ ద్వంద్వ నాయకత్వ విధానం... అధికార బిజెపి బలమైన ఎన్నికల యంత్రాంగాన్ని సవాలు చేయగల దృఢమైన పార్టీ నిర్మాణాన్ని రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## దక్షిణ రాష్ట్రాల్లో తెలంగాణలో అత్యధిక ద్రవ్యోల్బణం

### 6.27శాతంగా నమోదు

### జాతీయ సగటు కంటే 1.45 పాయింట్లు అధికం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రాల వారీ ద్రవ్యోల్బణ ర్యాంకింగ్‌లలో తెలంగాణ చాలా నెలలుగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. రాష్ట్రంలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ద్రవ్యోల్బణం 6.27 శాతంగా నమోదైంది. ఇది ప్రధాన దక్షిణాది రాష్ట్రాలలోకెల్లా అత్యధిక రిటైల్ ద్రవ్యోల్బణం కాగా, దేశంలోనే అత్యధిక రేట్లలో ఒకటిగా నిలిచింది. తెలంగాణ ద్రవ్యోల్బణం జాతీయ సగటు అయిన 4.82 శాతం కంటే 1.45 శాతం పాయింట్లు అధికంగా ఉంది. జాతీయ గణాంకాల కార్యాలయం అగస్టు నెలకు సంబంధించి మంగళవారం విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచిక డేటా ప్రకారం, జాతీయ సగటు 5.23 శాతంతో పోలిస్తే తెలంగాణ గ్రామీణ ద్రవ్యోల్బణం 6.79 శాతంగా నమోదైంది. అదేవిధంగా, జాతీయ సగటు 4.31 శాతంతో పోలిస్తే పట్టణ ద్రవ్యోల్బణం 5.88 శాతంగా ఉంది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ధరల ఒత్తిడి తీవ్రంగా ఉందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. 50 లక్షలకు పైగా జనాభా ఉన్న రాష్ట్రాలలో, తెలంగాణ 6.27 శాతం ద్రవ్యోల్బణంతో, తమిళనాడు (5.92 శాతం), మధ్యప్రదేశ్ (5.55 శాతం), ఆంధ్రప్రదేశ్ (5.53 శాతం), ఒడిశా (5.52 శాతం), రాజస్థాన్ (5.24 శాతం) మరియు కర్ణాటక (5.23 శాతం) వంటి అనేక ప్రధాన రాష్ట్రాల కంటే ముందుంది. అలాగే ఆగస్టు గణాంకాలు జాతీయ స్థాయిలో అన్ని వినియోగ వర్గాలపై ఒత్తిడి విస్తరించిందని చూపించాయి, ఆహార ద్రవ్యోల్బణం 5.95 శాతంగా ఉంది. జాతీయ ద్రవ్యోల్బణ రేటు 5 శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ, తెలంగాణలో మొత్తం ద్రవ్యోల్బణం గణనీయంగా ఎక్కువగా ఉండటం వలన, ధరల ఒత్తిడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఈ రాష్ట్రం ఒకటిగా నిలిచింది. గత ఏడాదితో పోలిస్తే ఈ తాజా గణాంకాలు కీలకమైన మార్పును సూచిస్తున్నాయి. ఆ సంవత్సరంలో తెలంగాణలో జూన్‌లో 0.93 శాతంతో సహా అరుదైన, దీర్ఘకాలిక ద్రవ్యోల్బణ క్షీణత చోటుచేసుకుంది, ఆ తర్వాత ఏడాది పొడవునా ఇతర ప్రతికూల గణాంకాలు కూడా నమోదయ్యాయి. తగ్గుతున్న ఆహార, కూరగాయల ధరలు, అనుకూలమైన బేస్ ఎఫెక్ట్, హైదరాబాద్ వెలుపల బలహీనమైన గ్రామీణ వినియోగం కారణంగా ఈ క్షీణత సంభవించిందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక ద్రవ్యోల్బణ క్షీణత అనేది వినియోగదారుల డిమాండ్ మందగించడాన్నిసూచిస్తుందని, పెట్టుబడులను నిరుత్సాహపరుస్తుందని, చివరికి రాష్ట్ర పన్ను రాబడులను ప్రభావితం చేస్తుందని ఆర్థికవేత్తలు హెచ్చరించారు. 2026లో ఈ ధోరణిలో తీవ్రమైన మార్పు వచ్చింది. ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 5.81శాతానికి, మేలో 6.15 శాతానికి, జూన్‌లో 6.36 శాతానికి పెరిగింది. ఆ తర్వాత జూలైలో 6.32 శాతానికి, ఆగస్టులో 6.27 శాతానికి స్వల్పంగా తగ్గింది. ఈ తీవ్రమైన సంఖ్యాపరమైన మార్పును, ఆహారం మరియు పానీయాలు, గృహవసతి మరియు సేవలకుకేటాయించిన వెయిటేజీలను పునఃసమీక్షించిన సవరించిన సీపీఐ సిరీస్ దృష్ట్యా కూడా చూడాలి. ఇది మునుపటి సిరీస్‌తో పోలికలను పాక్షికంగాప్రభావితం చేసినప్పటికీ, ద్రవ్యోల్బణం 6శాతానికి పైగా కొనసాగడం అనేది, ధరలపై ఒత్తిళ్లుకేవలం ఒక నెలకు మించి చాలా కాలం పాటు కొనసాగాయని సూచిస్తుంది.



## లండన్‌లో తొలిసారి గంగా హారతి థేమ్స్ నది తీరంలో ఆధ్యాత్మిక సందడి!

**లండన్, సెప్టెంబరు 15:** లండన్‌లో చారిత్రాత్మక ఆధ్యాత్మిక వేడుక జరిగింది. భారతదేశంలో గంగా నది తీరంలో సంప్రదాయంగా నిర్వహించే గంగా హారతిని తొలిసారిగా బ్రిటన్‌లోని థేమ్స్ నది తీరంలో నిర్వహించారు. సెప్టెంబరు 13 (ఆదివారం) నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేలాది మంది హాజరై భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను ఘనంగా జరుపుకున్నారు. 'గంగా హారతి ఆన్ ది థేమ్స్: ఎ సెరిమనీ ఆఫ్ లైట్ష్ పేరుతో ఈ కార్యక్రమాన్ని చిన్మయ మిషన్ యుకె, వార్షిక టోటల్లీ థేమ్స్ ఫెస్టివల్‌తో కలిసి నిర్వహించింది. భారతీయ ప్రవాసులు, భక్తులు, స్థానికులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలో పాల్గొన్నారు. భారత్‌లో గంగా నది తీరంలో పవిత్ర గంగమ్మకు ప్రార్థనలు చేస్తూ దీపాలను సమర్పించడం గంగా హారతి సంప్రదాయం. అదే ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని థేమ్స్ నది ఒడ్డున నిర్వహించడం ద్వారా భారత్, బ్రిటన్ మధ్య ఉన్న సాంస్కృతిక బంధానికి ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా.. సంప్రదాయ ప్రార్థనలు, భక్తి గీతాలు, మంత్రోచ్ఛారణలతో పాటు దీపాలను వెలిగించి నదికి హారతి ఇచ్చారు. థేమ్స్ నది తీరంలో వేలాది మంది ఒకేచోట చేరడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. గంగా, థేమ్స్ రెండూ తమ తమ ప్రాంతాల నాగరికత, సంస్కృతిపై గణనీయమైన ప్రభావం చూపిన నదులు. ఈ నేపథ్యంలో థేమ్స్ తీరంలో తొలిసారిగా గంగా హారతి నిర్వహించడం రెండు సంస్కృతుల మధ్య ప్రతీకాత్మక వారధిగా నిలిచింది. భారతీయ సంప్రదాయాల వైభవాన్ని ప్రపంచ వేదికపై చాటిచెప్పే అరుదైన ఘట్టంగా ఈ కార్యక్రమం నిలిచింది.

## భారత్ 'ఆర్టిఫిషియల్ సన్ ప్రయోగం సక్సెస్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** భారత్ 'కృత్రిమ సూర్యుడి' పరీక్షను విజయవంతగా నిర్వహించింది. సూర్యుడి కేంద్రం కన్నా 20 రెట్ల వేడి ప్లాస్మాను సృష్టించారు. న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీ రంగంలో దీనిని కీలక ముందడుగుగా అభివర్ణిస్తున్నారు. గుజరాత్‌లోని ప్లాస్మా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఐపీఆర్)కు చెందిన ఎస్ఎస్‌టి-1 టోకామాక్‌పై కొత్త శక్తివంతమైన గైరో ట్రాన్ వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించారు. ఇది 82.6 గిగాహెర్ట్జ్ ఫ్రీక్వెన్సీ, 400 కిలోవాట్ల సామర్థ్యంతో పనిచేస్తుంది. టోకామాక్‌లోని అత్యంత వేడి ప్లాస్మాను మరింత వేడి చేయడానికి ఈ కొత్త పరికరం ఉపయోగపడుతుంది.

**సూర్యుడి కేంద్రం కన్నా ఎన్నో రెట్ల వేడి ఉత్పత్తి..**
స్టడీ స్టేట్ సూపర్‌కండక్టింగ్ టోకామాక్(ఎస్‌ఎస్‌టి-1) అనే పరికరం, నియంత్రిత పద్ధతుల్లో సూర్యుడిపై జరిగే న్యూక్లియర్ ఫ్యూజన్ ప్రక్రియను నిర్వహిస్తుంది. టోకామాక్‌లోని బలమైన అయస్కాంత క్షేత్రం ప్లాస్మాను నియంత్రిస్తుంది. తాజా పరిశోధనల్లో ప్లాస్మా ఉష్ణోగ్రత 20 కోట్ల డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా చేరింది. ఇది సూర్యుడి కేంద్రంలో ఉత్పత్తి అవుతున్న వేడి కన్నా దాదాపు 1020 రెట్లు ఎక్కువ.
గైరో ట్రాన్ అనేది అధిక ఫ్రీక్వెన్సీ మైక్రోవేవ్ శక్తిని ఉత్పత్తి చేసే ప్రత్యేక పరికరం. ఈ శక్తిని టోకామాక్‌లోని ప్లాస్మాలోకి పంపించడం ద్వారా దాని ఉష్ణోగ్రతను మరింత పెంచుతారు. ఎస్ఎస్‌టి-1లో ఇంతకుముందు 42 గిగాహెర్ట్జ్ జైరోట్రాన్ వ్యవస్థను ఉపయోగించారు. ఇప్పుడు ఏర్పాటు చేసిన 82.6 గిగాహెర్ట్జ్ వ్యవస్థ అధిక సామర్థ్యంతో ప్లాస్మాను వేడి చేయడానికి సహాయపడుతుంది.
ఫ్యూజన్ ప్రక్రియలో ప్లాస్మాను అత్యంత వేడికి చేర్చడమే కాకుండా, దానిని తగిన సమయం పాటు స్థిరంగా ఉంచడం కూడా అత్యంత కీలకం. కొత్త గైరో ట్రాన్ ఈ ప్రయోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సైంటిస్టులకు ఉపయోగపడింది.

**ఫ్యూజన్ ఎనర్జీ ఎందుకు ముఖ్యం:** ఫ్యూజన్ (కేంద్ర సంలీన చర్య) ముఖ్యంగా సూర్యుడి వంటి నక్షత్రాల్లో జరుగుతుంది. దీని వల్ల అపారమైన శక్తి వెలువడుతుంది. స్వచ్ఛమైన భారీ స్థాయిలో శక్తిని అందించగల సామర్థ్యం దీని సొంతం. ఇందులో హైడ్రోజన్ ఐసోటోపులను ఇంధనంగా ఉపయోగించే అవకాశం ఉంది. హైడ్రోజన్ ఐసోటోపులు ఢీకొని హీలియంగా మారి, భారీ శక్తి విడుదల అవుతుంది. ప్రస్తుతం సాంప్రదాయ అణు విద్యుత్ కేంద్రాల్లో జరిగే న్యూక్లియన్ ఫిజన్(కేంద్ర విచ్ఛిత్తి చర్య) వల్ల యురేనియం లేదా ప్లూటోనియం ఢీకొట్టుకోవడం వల్ల చిన్న కేంద్రకాలుగా విడిపోతుంది. దీని వల్ల శక్తి విడుదల అవుతుంది. ఫిషన్‌తో పోలిస్తే ఫ్యూజన్ చర్యలో దీర్ఘకాలికంగా నిల్వ చేయాల్సిన రేడియోధార్మిక వ్యర్థాల సమస్య తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. తక్కువ ఇంధనంతో భారీ శక్తిని ఉత్పత్తి చేయవచ్చు.
అణు రియాక్టర్లలో న్యూక్లియన్ ఫిషన్ చర్య ఒక విచ్ఛిత్తి మరో విచ్ఛిత్తికి దారి తీసే చైన్ రియాక్షన్ ఉంటుంది. ఫ్యూజన్‌లో ప్లాస్మా పరిస్థితులు కొనసాగకుంటే ఫ్యూజన్ చర్య వెంటనే స్వయంగా ఆగిపోతోంది. దీని వల్ల పెద్ద ప్రమాదాలు ఉదాహరణకు చెర్నో బిల్ వంటి ప్రమాదాలు ఉండవు. ఫ్యూజన్ చర్యలో విడుదలయ్యే హీలియం రేడియో యాక్టివ్ కాదు. అణు వ్యర్థాల సమస్యే ఉండదు. అయితే, అత్యంత అధిక ఉష్ణోగ్రత, సాంద్రత అవసరం ఇదే ఫ్యూజర్ చర్యలో అసలైన సవాల్.

# నవంబర్ 19 నుంచి యువ వికాసం అమలు

### ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి పెద్దపీట: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** నవంబర్ 19న రాజీవ్ యువ వికాసం యూనిట్ల పంపిణీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రూ.లక్షలోపు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తొలి విడతలో యూనిట్లు మంజూరు చేయాలన్నారు. లబ్దిదారుల నుంచి దరఖాస్తులను కార్యాలయాల్లోనే స్వీకరించాలని, ఎంపిక ప్రక్రియను కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం, అభ్యున్నతికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు, విద్యారంగ అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. పేద, బహుజన వర్గాల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. యువతకు ఇచ్చిన మాటకు కట్టు బడి ఉన్నామని, ఇందులో భాగంగా రాజీవ్ యువ వికాసం పథకానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించామని చెప్పారు. రాష్ట్రంలోని ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిత్యం శుభ్రమైన, నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

## సచివాలయంలో కొండా సురేఖ ఛాంబర్ గదులు సీజ్

**హైదరాబాద్,సెప్టెంబరు15,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మాజీ మంత్రి కొండా సురేఖకు కేటాయించిన గదులను అధికారులు సీజ్ చేశారు. సెక్రటేరియట్‌లోని 4వ అంతస్తులోగల 4ఎఫ్ విభాగంలోని 10, 11, 12 నంబర్ కార్యాలయ గదులకు తాళం వేసి సీల్ వేశారు. మంత్రిగా పదవిలో ఉన్న సమయంలో ఈ గదులను ప్రభుత్వం కొండా సురేఖకు కేటాయించింది. అయితే ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆమెకు కేటాయించిన చాంబర్లను సెక్రటేరియట్ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకుని, వాటికి తాళాలు వేసి సీల్ వేసేశారు.

## సముద్ర మార్గంలో దేశం దాటేసిన హువావే బాస్

**బీజింగ్, సెప్టెంబరు 15:** టెక్ దిగ్గజం 'హువావే' సిఇఒ రెన్ జెంగ్‌ఫీ కుటుంబ సభ్యులతో కలిసి దేశం దాటేశారంటూ నెట్టింట ప్రచారం సాగుతోంది. టెక్నాలజీ కంపెనీలపై చైనా ప్రభుత్వం కొత్త ప్రయాణ ఆంక్షలు తెచ్చింది. సెప్టెంబర్ 15 నుంచి ఇవి అమల్లోకి రానుండగా, ఆలోపే ఆయన సముద్ర మార్గంలో వెళ్లిపోయారని అధికారులు గుర్తిం చినట్లు సమాచారం. షెన్‌జెన్‌లోని హువావే హెడ్ ఆఫీస్ వద్ద పోలీసుల మోహరింపు ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తోంది. అయితే దీనిపై అటు హువావే సంస్థ గానీ, ఇటు చైనా ప్రభుత్వ వర్గాలు గానీ ఇప్పటివరకు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.

## కోర్టులో లొంగిపోయిన తరుణ్ తేజ్‌పాల్

**పనాజీ, సెప్టెంబరు 15:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2013 నాటి లైంగిక దాడి కేసులో 'తెహెల్కా' పత్రిక మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ తరుణ్ తేజ్‌పాల్ సోమవారం గోవా కోర్టులో లొంగిపోయారు. హైకోర్టు విధించిన 10 యేళ్ల కఠిన కారాగార శిక్షను అనుభవించేందుకు ఆయన జైలుకు తరలించబడ్డారు. లొంగిపో వడం నుంచి మినహాయింపు ఇవ్వాలన్న తేజ్ పాల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. మూడు వారాల్లోగా లొంగిపోవాలంటూ గత ఆగస్టు 25న సుప్రీం కోర్టు జస్టిస్ అలోక్‌అరాధే నేతృత్వంలోని ధర్మా సనం ఆదేశాల మేరకు సోమవారం హాజరయ్యారు.



## స్వాతి నక్షత్ర వేడుకలకు పోటెత్తిన భక్తజనం

### యాదగిరిగుట్టలో వైభవంగా ప్రత్యేక పూజలు..

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం యాదాద్రి పుణ్యక్షేత్రం భక్తజన సందోహంతో కళకళలాడింది. స్వామివారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని యాదగిరిగుట్ట లక్ష్మీ మ్నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో కొండపై ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆలయ ముఖమండపంలో అర్చకులు వేద మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలతో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కొండకింద వైకుంఠ ద్వారం పాదాల వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి భవాని శంకర్ ఐఏఎస్ (రిటైర్డ్)తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి భవాని శంకర్ స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు అందజేశారు.

## బేకరీపై ఎస్ఓటి పోలీసుల దాడి: పదార్థాల సీజ్

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** బేకరీపై ఉప్పల్ ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి గడువు ముగిసిన పదార్థాలను స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఘట్‌కేసర్ మెయిన్‌రోడ్డులో ఉన్న ప్రిన్స్ బేకరీలో మంగళవారం ఎస్ఓటీ బృందం తనిఖీలు నిర్వహించింది. దాడి సమయంలో బేకరీలో ఉత్పత్తుల తయారీలో గడువు ముగిసిన ఆహార రంగులు, గడువు ముగిసిన ఆహార పదార్థాలను వినియోగిస్తున్నారని, బేకరీ లోపల పరిసరాలను అపరిశుభ్రంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.

ఆహార కల్తీ, ఆహార భద్రతా ఉల్లంఘనల నేపథ్యంలో ఇద్దరు నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. ఘట్‌కేసర్‌కు చెందిన సూపర్‌వైజర్ షేక్ నజీర్‌బాషా (22), బేకరీ యాజమాని షేక్ అక్బర్ (35)లను అదుపులోకి తీసుకొని ఘట్‌కేసర్ పోలీసులకు అప్పగిం చారు. గడువు ముగిసిన బుష్ సింథటిక్ ఫుడ్ కలర్ 1 బాటిల్, కేక్‌స్ప్రే రెయిన్‌బో 11 బాటిల్స్, బుష్ రెడ్ కలర్ 1 బాక్స్, గడువు ముగిసిన హాట్ చిల్లి 30 ప్యాకెట్లు, గడువు ముగిసిన గ్లోబ్ ఐసింగ్ సుగర్ 1 కిలో ప్యాకెట్, గడువు ముగిసిన క్రస్ట్ క్రంబ్ ముఫిన్ మిక్స్ పొడి 1 ఐదు కిలోల ప్యాకెట్, గడువు ముగిసిన హిందుస్థాన్ కొకొనట్ ఫ్లేక్స్ 5 కిలో ప్యాకెట్లు, గడువు ముగిసిన 10 ట్రేల గుడ్లు, త్రిశూల్ సింథటిక్ ఫుడ్ కలర్ 12 బాటిల్స్, ఎగ్ పఫ్స్ తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, గడువు ముగిసిన బ్రెడ్, వనస్పతి, కలర్‌మిస్ట్ 4, అరకిలో బరువున్న కేకులు 5, కిలో బరువున్న 5 కేకులను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిర్వాహకులతో పాటు సీజ్ చేసిన పదార్థాలను ఘట్‌కేసర్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేశారు.

# ఇడ్లీ, దోశలే మేలు!



అమ్మో! బరువు పెరుగుతాం. ఆ ఇడ్లీ, దోశలు మేం తినం బాబోయ్.. అనేఅమ్మాయిల సంఖ్యా ఇప్పుడు పెరిగింది. దాంతో రకరకరాల పాశ్చాత్య అల్పాహారాలకే వారు ఓటేస్తున్నారు. మీరూ అంతేనా? అయితే, ఆ అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన సమయం వచ్చింది. ఎందుకంటే, రుచిలో రాజీ పడకుండా, బరువు పెరగకుండా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారాలు మన దక్షిణాదికే సొంతమని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. అదెలా అంటే.. దక్షిణాది రుచుల్లో ఇడ్లీ, దోశ, ఉప్మా, పొంగల్, బిసిబెళె బాత్, ఊతప్పం, అప్పం.. వంటివి కొన్ని ఇక వాటికి సాంబార్, చట్నీ కలిస్తే రుచి అమోఘం. సాధారణంగా మన టిఫిన్లలో పులియబెట్టే ప్రక్రియ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థకు ఎంతోన మేలు. వీటిల్లో ప్రధానంగా వాడే బియ్య, పప్పుల్లో శరీరానికి అవసరమైన కార్బోహైడ్రేట్లూ, ప్రొటీన్లూ పుష్కలంగా ఉంటాయి. కండరాల మరమ్మతు,పెరుగుదలలోవీటి పాత్ర కీలకం.

◆ ఇక, దాదాపు మన వంటలనింట్లోనూ పసుపు, జీలకర్ర, ఆవాల్లాంటివి ఉండాల్సిందే. పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణదాలు..రుతుక్రమ సమస్యలను రానీయవు. జీలకర్ర, ఆవాలు జీర్ణ ప్రక్రియను సులభ తరం చేస్తాయి.

◆ కిచిడీ, బిసిబెళె బాత్ లాంటి అల్పాహారాల్లో చిక్కుళ్ల సహా పలు కూర గాయలు వాడటంవల్ల పీచు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి బరువు పెరగకుండా చూస్తాయి. ◆. ఇడ్లీ, ఉప్మా.. ఆవిరి పట్టడం, ఉడకబెట్టడం వంటి పద్ధతుల్లో తయారుచేయడం వల్ల ఆ పదార్థాలు పోషక సమగ్రతను కలిగి ఉంటాయి. దాంతో కొవ్వులు, కెలోరీలు తక్కువపాళ్లలో ఉంటాయి.◆.సాంబారు, చట్నీల్లో వాడే చింతపండు, కరివేపాకు, కొబ్బరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లను అందించి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ◆ రాగి దోశ లాంటి తక్కువ గ్లైసమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించడంలో సాయపడుతుంది. ఆకలినీ నియంత్రిస్తుంది. కాబట్టి, మన అల్పాహారాలు రుచికి రుచీ, ఆరోగ్యానికి ఆరోగ్యాన్నీ ఇస్తాయన్నమాట. □

# ప్యాకులతో చెక్ !

ఒత్తిడి, నిద్రలేమి, హార్మోన్ల అసమతుల్యత కారణంగా కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడుతుంటాయి. ప్రారంభంలోనే వీటిని గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకుంటే మేలు. అందుకు ఉపకరించే ఇంటి చిట్కాలివి.

**బంగాళాదుంపలు:** వీటిలో చర్మానికి మేలు చేసే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కళ్ల చుట్టూ ఉన్న నలుపును తగ్గిస్తాయి. ఈ దుంపల్ని సన్నని చక్రాల్లా తరిగి కళ్లపై పది నిమిషాలు ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడిగేయండి. ఇలా రోజూ చేస్తే ఫలితం ఉంటుంది.



**పుదీనా:** ఈ ఆకుల్లో మిథనాల్ ఉంటుంది. దీనికి చర్మాన్ని తాజాగా ఉంచే గుణం ఉంది. అలాగే కళ్లకింద నల్లని వలయాలకూ, ముడతలకూ ఇది చక్కని మందు. గుప్పెడు పుదీనా ఆకులను చూర్ణం చేసి కళ్లకింద పలుచగా రాయాలి. ఐదు నిమిషాలుంచి ఆపై చన్నీళ్లతో శుభ్రం చేసుకుంటే సరి.

**పసుపు :** దీనిలో కర్క్యుమిన్ అనే ప్రత్యేక రసాయనం ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతిమంతంగా మెరిసేలా చేస్తుంది. అలానే హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను పరిష్కరించి నల్లటి వలయాలను తగ్గిస్తుంది. అరచెంచా పసుపులో సరిపడా బాదం నూనె వేసి పేస్ట్‌లా చేసిరాసుకోవాలి. పావుగంట తర్వాత కడిగేయాలి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తూ ఉంటే నల్లటి వలయాలకు చెక్ పెట్టిచ్చు. **పాలు మేలు :** పాలల్లోని లాక్టిక్ యాసిడ్ చర్మానికి మేలు చేస్తుంది. కంటికింద వలయా లను, ముడతలను మాయం చేస్తుంది. పాలల్లో ముంచిన దూదితో కంటికింద మృదువుగా రుద్దాలి. 15 నిమిషాల తర్వాత నీటితో కడిగేస్తే సరి.

**ఐప్యాక్ :** నల్లటి వలయానలు తగ్గించటంలో ఈ ప్యాక్ బాగా ఉపయోగపడుతుంది. నాలుగు చుక్కల నిమ్మరసం, అరచెంచా కొబ్బరినూనె, చెంచా దోసగుజ్జును తీసుకోండి. వీటిని కలిపి కంటి కింద రాసి.. పది నిమిషాలు మసాజ్ చేయాలి. తర్వాత నీటితో శుభ్రం చేస్తే చాలు. వారానికోసారి చేసినా ఫలితం కనిపిస్తుంది. □



# అన్నులమిన్న 'కుంచె' తీరే మిన్న!

కళ్లెదుట రూపాన్ని ఉన్నది ఉన్నట్లుగా తీర్చిదిద్ది ఆ ప్రతిమకు తనదైన రూపలావణ్యాలకు ప్రాణ ప్రతిష్ట చేయడమంటే ఎంతో సృజనాత్మకత సొంతమై ఉండాలి. తండ్రి చేతిలో 'ఉలి' సవ్వడులు, 'శిల్పి'గా అతనికున్న రూపకల్పనల గురించి తెలిసున్నా ప్రస్తుత కాలంలో జీవనగమనాకి అవేమీ కలిసి రావని భావించి వారసత్వకళను వృద్ధి చేసుకోడానికి 'రేష్మా' అనే ముంబయి భామ. ఆమె తటపటాయించింది. ఆమె ఎవరో కాదు ఒక సీనియర్ రూపశిల్పి విజయ్ ఖాతు తనయ. ఎన్నోసార్లు తనకు జరుగుతున్న సత్కార కార్యక్రమాలకు రావేటమ్మా? అని విజయ్ రేష్మాను అడుగుతున్నా ఎంతో అన్యమనస్కగా చూసేది. దుర్గామాత, గణేషుడు, ఆంజనేయస్వామి, వంటి దేవుళ్లు, మహాత్మగాంధీ, నెహ్రూ, వంటి 'మహా'నేతల ప్రతిమలకు ప్రాణం పోసే విజయ్ అకస్మాత్తుగా చనిపోయారు. ఎంతోమంది కస్టమర్లు తాము విజయ్‌కిచ్చిన ఆర్డర్లకోసం తన ఇంటి చుట్టూ తిరిగేసరికి ఇష్టం లేకుండానే, తాను వాటిని ఆమోదించకపోతే తన తండ్రి గౌరవ మర్యాదలు మంటకలిసి పోతాయి. ఆందోళన చెందింది. ఆ మరు క్షణమే తండ్రి బాధ్యతను నెత్తి మీద వేసుకొంది ఏదో నేతలు, దేవుళ్ల ఆకారాలకు 'మూసపోత' పోశామనుకుంటే సరిపోదు. వాటి కళ్లు, రూప లావణ్యాలను కుంచెతో దిద్దకుండా వాటి రూపాలు వాటికి రావు. మెరుగులు దిద్దాల్సిందేనని కుంచె పట్టుకుంది ప్రతిమలకు ప్రాణం పోసే పనికి దాసానుదాసులైంది. తన తండ్రికి ఎంతో పేరు ప్రఖ్యాతులుంటేనే కదా! వారంతా తమ 'శిల్పస్థలి'కి వచ్చిచేరేవారు. అదే భావనలో వారెవరినీ నిరుత్సాహ పరచడానికి ఆమె ఇష్టపడలేదు. తండ్రిపేరు నిలబెట్టేందుకే 'కుంచె' పట్టుకుంది. ఆమె సృజనాత్మతను వెచ్చుకోవాల్సిందే. తాతలనాటి కాలంలో 1947లో ప్రారంభమైన కుటుంబ వృత్తిని తన తర్వాతి తరాలను కూడా పెంచి పోషిస్తుందన్న దీమాతో ఉదయం లేచినప్పట్నించి తమ వర్క్‌షాపుకే అంకితమై పోయింది 39 ఏళ్ల రేష్మా! ఇపుడు చెప్పాలంటే ముంబయి నగరంలోనే ఏకైక మహిళా శిల్పి ఆమెనే. ఏడాది పొడవునా తన 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' చిత్రకళకు చేతినిండా పని ఉంటుంది. తనతోపాటు ఎంతో మంది కళాకారుల కుటుంబాలు కూడా బతుకుతాయనుకోవడం కన్నా తనకు కావాల్సిందేముంది. అదే తనకు సంతోషాన్నిస్తోందని రేష్మా తృప్తిగా చెప్పకోవడం విశేషం. □

# మంత్రం, తంత్రం, యంత్రం



మంత్రం దేవతా శబ్దరూపం. దైవానుగ్రహం పొందటానికీ, ఆధ్యాత్మిక ఉన్నతికీ మంత్రాలను జరిపించటం వేదకాలం నుంచి వస్తున్న సంప్రదాయం. మంత్రాల్లో కొన్నిఉపకారం చేసేందుకు ఉద్దేశించినవి. కొన్ని విధ్వంససాధనాలుగా, ఆయుధాలుగా ఉపయోగపడేవి. అక్షరాల సంఖ్యను బట్టి మంత్రాలకు పేర్లున్నాయి. 6 అక్షరాలంటే బాల,12 వర్ణాలుంటే కౌమారి, 15 అక్షరాల మంత్రాన్ని యౌవని, 24 అక్షరాలుంటే వృద్ధ అంటారు. అక్షరాల పరిమితి లేకుంటే అది మాలామంత్రం. మంత్రానికి రేఖారూపామైన చిహ్నం యంత్రం. ఇది దేవతను ఆవహించి ఆరాధించే కేంద్రం, ఆలంబన, బీజాక్షరాలతో కూడిన చక్రం. సరళరేఖలు, త్రిభుజాలు, బహు భుజాలు, వృత్తాలు, కోణాలతో రూపొందిన యంత్రంలో ఆయా దేవతాశక్తుల బీజాక్షరాలుం టాయి. ఇవి రాగిరేకులపై లిఖించి ఉంటాయి. ఆలయాల్లో విగ్రహాన్ని ప్రతిష్ఠించేటప్పుడు పీఠం దిగువన విధిగా యంత్రం ఉంటుంది. అందులో ఆ దేవతకు సంబంధించిన బీజాక్షరాలుం టాయి. మంత్ర, యంత్ర రెండింటి శక్తి కలిగింది విగ్రహం. ఇక ఆరాధన, ఉపాసనా ప్రక్రరియ, విశేషాలను తెలియజేసేది తంత్రం. అంటే మంత్ర, యంత్ర ఉపాసనా జ్ఞానమే తంత్రం. ఒక్కమాటలో చెప్పాలంటే దేవతలూ, ప్రకృతి శక్తులను వశం చేసుకోవడానికి ఉద్దేశించిన మంత్రాలు, చక్రాలు తదితర అంశాల వివరణే తంత్రం. ఇవన్నీ శాస్త్రీయ నిరూపణలతో కూడిన పదాలు. మన మహర్షులు సాధనతో వీటిని ఆవిష్కరించారు. □

# మీ గొడవలే వారి మనసులో..



మీ ఆలుమగలు తరచూ పోట్లాడుకుంటున్నారా? పై చేయి సాధించే వరకూ అరిచేసుకుంటున్నారా? అయితే, మీ తీరు భవిష్యత్తులో మీ బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని తెలుసా? అమ్మానాన్నల గొడవలు పిల్లల మానసిక స్థితిపై ప్రభావం చూపిస్తాయని చెబుతున్న అధ్యయనాలెన్నో. కానీ, అమెరికాలోని బేలార్ యూనివర్సిటీ పరిశోధకులు. మీ గొడవలు పిల్లలు మధ్యవయసుకి వచ్చే సరికి వారిలో ఇరవై ఎనిమిది రకాల వ్యాధులకు కారణం అవుతుందని చెబుతోంది. ముఖ్యంగా క్యాన్సర్, శ్వాసకోస, నరాల వ్యవస్థ, ఇన్ఫెక్షియస్- పారాస్టిక్ వ్యాధులతో పాటు చర్మ, జీర్ణ సంబంధిత సమస్యలకు గురవుతారని అంటున్నారు. ఈ విషయాన్ని జర్నల్ ఆఫ్ హెల్త్ అండ్ సోషల్ బిహేవియర్ జర్నల్‌లో వెల్లడించారు. సంతోషంగా కలిసి ఉన్నప్పుడు తినే ఆహారమూ ఆరోగ్యంగా ఉంటుందట. లేదంటే..పిల్లలు ఎక్కువ కొవ్వు కలిగిన పదార్థాలు, స్నాక్స్ వంటివాటికి అలవాటు పడతారు. ఫలితంగా ఊబకాయం, నిద్రలేమికి గురవుతారు. క్రమంగా ఒత్తిడీ, ఇతర అనారోగ్యజీవనశైలి బారిన పడతారనీ అంటున్నారు. దంపతుల సఖ్యత ఇంటిని ఆనందంగా ఉంచడమే కాదు.. పిల్లల ఆరోగ్యాన్నీ కాపాడుతుందన్న మాట. □

# ఎన్నిసార్లు బరువు చూసుకోవాలి?



బరువు తగ్గాలనే లక్ష్యంతో ఉండేవాళ్లు..మంచి ఫలితం రావాలంటే, ఎంత తరచుగా బరువుని గమనించు కోవాలనే అంశంపైన యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా, యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా ఉమ్మడిగా ఓ అధ్యయనం చేశాయి. అధిక బరువు లేదా ఊబకాయం సమస్యతో బాధ పడుతున్న 74 మందిపైన ఈ అంశాన్ని పరిశీలించారు. ఒక వెయిట్‌లాస్ ప్లాన్‌ను మూడు నెలలపాటు పాటించిన సమయంలో, ఆపైన తొమ్మిది నెలలపాటు ఆ బరువుని కొనసాగించే ప్రయత్నంలో ఉన్నప్పుడు వీరిని పర్యవేక్షిం చారు. ఆహార నియమాల్ని పాటిస్తూ, వ్యాయామాల్ని చేస్తూ.. వారంలో మూడు రోజులైనా కచ్చితంగా బరువు చూసుకునేవాళ్లు పెరగకుండా ఉన్నారట. వారంలో అయిదే రోజులు చూసుకున్నవాళ్లు కాస్త బరువు తగ్గారట. వారంలో ఒకట్రెండు రోజులే చూసుకున్నవాళ్లు మాత్రం తిరిగి బరువు పెరిగారట. □

## తెర

# భారతరత్న ఎంఎస్ సుబ్బలక్ష్మి పాత్రలో రశ్మికామందన



తన అమృత గాత్రంతో ప్రపంచవ్యాప్తంగా శ్రోతలను దశాబ్దాల పాటు ఉర్రూత లూగించిన సంగీత సామ్రాజ్ఞి, గాయని భారతరత్న ఎంఎస్ సుబ్బలక్ష్మి జీవిత చరిత్రను సినిమాగా రూపొందించే భారీ ప్రయత్నం ప్రారంభించారు విజనరీ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, రాక్ లైన్ వెంకటేష్, బన్నీ వాస్. ఈ ప్రెస్టీజియస్ మూవీలో ఎంఎస్ సుబ్బలక్ష్మిగా నేషనల్ క్రష్ రశ్మిక మందన నటిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ రోజు ఎంఎస్ సుబ్బలక్ష్మి 110వ జయంతి సందర్భంగా ఈ భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ను అనౌన్స్ చేశారు. చెన్నైలోని మ్యూజిక్ అకాడెమీ వేదికగా ఈ చిత్ర అనౌన్స్ మెంట్ ఘనంగా చేశారు. తన నట ప్రతిభతో దేశవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్న హీరోయిన్ రశ్మిక మందన్న ఎంఎస్ సుబ్బలక్ష్మి పాత్రకు ప్రాణం పోసి, ఆ పాత్రలో జీవించబోతున్నారు. ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్ అనౌన్స్‌మెంట్ సంగీత ప్రియుల్లో ఆనందాన్ని నింపుతోంది. వరల్డ్ క్లాస్ మేకింగ్, హై టెక్నికల్ వ్యాల్యూస్‌తో ఈ సినిమా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.


# 'ఈ పాట కోరినవారు...' టీజర్ విడుదల

'ఆ నలుగురు', 'మధుమాసం', 'అందరి బంధువయా', 'ఇదీ సంగతి', 'ఆటగదరా 'వా' తదితర సినిమాలతో విలక్షణ దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకున్నారు చంద్ర సిద్ధార్థ్. ఆయన తెరకెక్కించిన తాజా సినిమా 'ఈ పాట కోరినవారు నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగు వారు'. ఎ ఫర్‌బిడెన్ రాగ ఫ్రమ్ ఎ ఫర్‌బిడెన్ సాగా... అనేది ఉపశీర్షిక. తెలుగు సినిమా చరిత్రలో అత్యంత పొడవైన టైటిల్‌తో వస్తున్న సినిమాగా రికార్డులకు ఎక్కింది. ప్రముఖ దర్శక రచయిత మదన్ అందించిన కథతో వై.వి.సత్యనారాయణ రాజు సమర్పణలో ఫిల్మోత్సవ్ పతాకంపై చంద్ర సిద్ధార్థ్ నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 18న విడుదల కానుంది.



బ్లాక్ బస్టర్ హిట్ మెషీన్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా టీజర్ విడుదల చేశారు. 'ఈ పాట కోరినవారు...' టీజర్ విడుదల చేసిన అనిల్ రావిపూడి, సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇంత పెద్ద టైటిల్‌తో సినిమా రావడం ఇంట్రెస్టింగ్‌గా ఉంది. చంద్ర సిద్ధార్థ్ గారి దగ్గర మధుమాసం, హౌస్‌ఫుల్,, అందరి బంధువయా చిత్రాలకు నేను స్క్రిప్ట్ విభాగంలో పని చేశాను. ఆయన సెన్సిబుల్ సినిమాలు తీశారు. దర్శక నిర్మాత చంద్ర సిద్ధార్థ్ మాట్లాడుతూ... మా సినిమా టీజర్ విడుదల చేసిన అనిల్ రావిపూడిరికి థాంక్స్. మేం అడిగిన వెంటనే ఓకే చెప్పారు. ఆయన బిజీ షెడ్యూల్‌లో మాకు కొంత టైమ్ ఇచ్చారు. ఆయనకు టైటిల్, టీజర్ నచ్చడం పాజిటివ్ సైన్. మాకు సంతోషంగా ఉంది.హర్ష హీరోగా, అమైరా గోస్వామి, సుజనా రెడ్డి హీరోయిన్లుగా పరిచయ మవుతున్న ఈ పాట కోరినవారు... సినిమాలో ఇనాయా సుల్తానా, రవివర్మ, అశోక్ వర్ధన్, నీ రేడియో కావాలి అంటూ హీరో హర్ష ఒకరి ఇంటికి వెళతాడు. అక్కడ రేఖా నిరోషా 'నేను వద్దా' అని అడుగుతారు. అది చూసి ఆమె భర్త ఓ లుక్ ఇస్తారు. 'ఆ నలుగురుతో మానవ సంబంధాలు, భావోద్వేగాలను బలంగా ఆవిష్కరించిన చంద్ర సిద్ధార్థ్, ఈసారి ఆధునిక థ్రిల్లర్ నేపథ్యంతో మరో భిన్నమైన చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు.మాటల రచయిత: పులగం చిన్నారాయణ.

# 'మిస్సింగ్ మేఘన' 18న విడుదల



ఫస్ట్ కాపి మూవీస్, కేడి కో బ్యానర్ పై పంచుమర్తి నరేష్ బాబు ప్రొడ్యూసర్ గా, వాచస్పతి దర్శకత్వంలో రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజా లియా, అంకిత్ కొయ్య ప్రధాన పాత్రలో గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులు ముందుకు వస్తున్న చిత్రం మిస్సింగ్ మేఘన. ఇటీవల ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్ లుక్, టైటిల్ రివీలింగ్ పోస్టర్ లాంచ్ సెన్సేషనల్ డైరెక్టర్ వి. వి. వినాయక్, ఫస్ట్ సింగిల్ ప్రొడ్యూసర్ సురేష్ బాబు చేతుల మీదుగా జరిగింది. శామ్. కె. నాయుడు సినిమాటోగ్రాఫర్ గా పనిచేసిన ఈ చిత్రానికి ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందించారు. సెప్టెంబర్ 18న థియేటర్స్ లో విడుదల ఈ సందర్భంగా తంత్ర చిత్ర దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి మాట్లాడుతూ... "నా స్నేహితుడు వాసు సినిమా వేడుకకు రావడం చాలా సంతోషంగా ఉంది. నరేష్ నిర్మాతగా వస్తున్న ఈ సినిమాకు నా స్నేహితుడు వాసు దర్శకత్వం చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ నెల 18న విడుదల కానున్న కానున్న ఈ సినిమా మంచి విజయం సాధించి అందరికీ మంచి పేరుప్రఖ్యాతులు తీసుకుని రావలసిందిగా కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ... ఫస్ట్ కాపీస్ బ్యానర్ ద్వారానే నేను పరిచయం కాబడ్డాను. నాకు గుర్తింపు ఇచ్చిన ఈ బ్యానర్ పై రానున్న మిస్సింగ్ మేఘన సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సింగర్ సాకేత్ మాట్లాడుతూ... "సినిమాను సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియా వారికి థాంక్స్. నటుడు గోపరాజు రమణ మాట్లా డుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన తేజ కి థాంక్స్. సంగీత దర్శకుడు ఆర్ ఆర్ ధ్రువన్ మాట్లాడుతూ... "ఈ సినిమా గురించి నేను విన్నప్పుడు సినిమాకు సంగీతం అందించడం కొంచం కొత్తగా అనిపించింది. సినిమాకు మంచి పాటలు అందించాలని అనుకున్నాను. సినిమా కోసం దర్శకులు చాలా కష్టపడ్డారు. అన్నారు.



ధామా టేల్స్ బ్యానర్ పై ఆకర్ష ఆలపాటి సమర్పణలో నిఖిల్ ప్రేమ్ రాజ్ దర్శకత్వం చేయగా ఆకర్ష ఆలపాటి నిర్మాతగా రానున్న చిత్రం మెస్సి లవ్ ఫ్రమ్ ఇండియా'. ఆంటోని వర్గీస్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో జమునా అబ్దు రెహ్మాన్, విజయన్ , సైజు కురుప్, లుక్మన్ అవరణ్, అర్చన వాసుదేవ్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఫైజ్ సిద్ధిక్ సినిమాటోగ్రఫీ చేసిన ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు జేమ్స్ బిజాయ్ సంగీతం అందించారు. నౌఫల్ అబ్దుల్లా ఎడిటింగ్ చేయగా అశోక్ మల్లికార్జున విఎఫ్ఎక్స్ వర్క్ చేశారు. వినాయక చవితి సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ టైటిల్ గ్లింప్స్ స్కూల్ పిల్లల చేతుల మీదగా లాంచ్ చేయడం జరిగింది. నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవం సందర్భంగా ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత ఆకర్ష ఆలపాటి మాట్లా డుతూ... "అందరికీ నమస్కారం. మా చిత్ర గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నేను నా చిన్నతనం నుండి క్రియేటివ్ గా ఆలోచిస్తూ ఉంటాను. ఇదే మార్గంలో చిన్న వారిని బాగా ప్రోత్సహించాలని అనుకున్నాను. అదే విధంగా మలయాళ చిత్రమైన మెస్సి సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకుని వచ్చాను. ఈ సినిమా కోసం నాకు సపోర్ట్ గా నిలిచిన నా బృందం అందరికీ థాంక్స్. బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14వ తేదీన మెస్సి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకుని రానున్నాము. ఎక్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అరవింద్ బత్తిని మాట్లాడుతూ... "మా సినిమాకు సపోర్ట్ గా నిలిచిన అందరికీ థాంక్స్. అర్జున్ మాట్లాడుతూ... "నేను ఈ కార్యక్రమానికి వచ్చిన మొదటి కారణం ఆకర్ష. మెస్సి సినిమా గురించి చెప్పాలి అంటే ప్లేయర్ ఎలా బాగా ఆడతారు అలాగే సినిమా కూడా బాగా ఆడాలని కోరుకుంటున్నాను. మాకు సపోర్ట్ ఇచ్చిన మీడియాకు థాంక్స్.

# 'మెస్సి' చిత్ర ఫస్ట్ లుక్ లాంచ్

# 'అనుమాన పక్షి' హిలేరియస్ ట్రైలర్



డీజే టిల్లుతో దర్శకుడిగా తనదైన ముద్ర వేసిన విమల్ కృష్ణ.. మరో క్విర్కీ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అనుమాన పక్షి' . రాగ్ మయూర్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా.. హ్యూమర్, క్యారెక్టర్స్, కథనంలో పూర్తిగా డిఫరెంట్ గా ఉండబోతోంది. . ఈ సినిమా సెప్టెంబర్ 18న విడుదలకు సిద్ధమవుతోంది. ప్రతి విషయాన్నీ అతిగా ఆలోచించే సన్నీ.. తన చుట్టూ జరిగే దాదాపు ప్రతిదాంట్లోనూ ఏదో అనుమానాస్పదమైన విషయం ఉందని భావిస్తుంటాడు. కశ్మీర్ వెళ్లిన తర్వాత ఓ అమ్మాయిని కలుసుకుంటాడు. ఆమెతో పరిచయం క్రమంగా ప్రేమగా మారుతుంది. 1 డీజే టిల్లులో తన మార్క్ కామెడీని చూపించిన దర్శకుడు విమల్ కృష్ణ.. మరోసారి డిఫరెంట్ ఎంటర్‌టైనింగ్ కథతో వస్తున్నారు. ఈసారి రాగ్ మయూర్ పోషిస్తున్న ఓవర్‌థింకర్ క్యారెక్టర్ చుట్టూ కథను నడిపిస్తూ.. ఆద్యంతం మంచి కామెడీని జనరేట్ చేశారు. ఓవర్‌థింకర్ పాత్రలో రాగ్ మయూర్ చాలా ఎఫెక్టివ్‌గా కనిపించారు. ఆయన కామిక్ టైమింగ్ ట్రైలర్‌లో మెయిన్ హైలైట్స్‌లో ఒకటిగా నిలిచింది. ఆయన లవ్ ఇంట్రెస్ట్‌గా మెరిన్ ఫిలిప్ చార్మింగ్‌గా కనిపించడంతో పాటు.. రాగ్ మయూర్‌తో మంచి కెమిస్ట్రీని పంచుకున్నారు. సునీల్ కుమార్ నామా కశ్మీర్ అందాలను అద్భుతంగా క్యాప్చర్ చేశారు. విజువల్స్ సినిమాకు మంచి ఎట్రాక్షన్‌ను తీసుకొచ్చాయి. శ్రీచరణ్ పాకాల తన సంగీతంతో కథనంలోని ఫన్ క్వొటియెంట్‌ను మరింత ఎలివేట్ చేశారు. చిలక ప్రొడక్షన్స్ మెయింటైన్ చేసిన ప్రొడక్షన్ వాల్యూస్ ఆకట్టుకునేలా ఉన్నాయి. జేకే మూర్తి ఆర్ట్ డైరెక్టర్‌గా, చోటా కె. ప్రసాద్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. అనుమాన పక్షిఫుల్ ఆన్ ఎంటర్‌టైనింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించబోతున్నట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తోంది. ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచడంతో పాటు మంచి బజ్‌ను క్రియేట్ చేస్తోంది.

# KA13 వినాయక చవితి స్పెషల్ పోస్టర్ రిలీజ్



ప్రామిసింగ్ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లో సరికొత్త దశలోకి అడుగుపెడుతున్నారు. 'క', 'కెర్యాంప్' వరుస విజయా లతో అదరగొడుతున్న కిరణ్ అబ్బవరం, ప్రస్తుతం తన కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్ అయిన KA13తో బిజీగా ఉన్నారు. 'ఎస్ఆర్ కళ్యాణ మండపం' తో కథా రచయితగా తన ప్రతిభను నిరూపించుకున్న ఆయన, ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, హీరోగా అన్ని బాధ్యతలను స్వయంగా స్వీకరించారు.భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం.. కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతోంది. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ సుధాకర్ చాగంటి తొలిసారి నిర్మాతగా మారి జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహారిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా చిత్ర బృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో కిరణ్ అబ్బవరం, దేవిక భట్ .. అందంగా అలంకరించిన గణేశుడి విగ్రహం ముందు నిలబడి ప్రార్థనలు చేస్తున్నారు. వార్మ్ గోల్డెన్ లైటింగ్, పూల అలంకరణలు, సంప్రదాయ వాతావరణం, భారీ గణేశుడి విగ్రహం పోస్టర్‌కు పండుగ కళను తీసుకొచ్చాయి. ఈ చిత్రంలో శరత్ కుమార్, సాయి కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరితో పాటు కథలో ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో పలువురు ప్రముఖ నటీనటులు కనిపించనున్నారు.ఈ చిత్రానికి విశ్వాస్ డేనియల్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు.

# ప్రభుత్వ అనుమతికి లోబడి..

## పాక్ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ భారత్ పర్యటన

**చైనా:** వచ్చే నెల భారతదేశంలో జరగనున్న పురుషుల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ పాల్గొనడం ఆ ప్రభుత్వం నుండి లభించే అనుమతిపై ఆధారపడి ఉంటుందని పాకిస్తాన్ హాకీ ఫెడరేషన్ చీఫ్ మొహియుద్దీన్ అహ్మద్ వానీ తెలిపారు. ఈ టోర్నమెంట్ అక్టోబర్ 27 నుండి నవంబర్ 5 వరకు జలంధర్ మరియు మొహాలీలలో జరగనుంది. ఇందులో భారత్, పాకిస్తాన్, చైనా, జపాన్, మలేషియా మరియు కొరియా పోటీపడనున్నాయి. ఏవైనా జట్లు వైదొలిగితే, వాటి స్థానంలో ఆడేందుకు ఒమన్ మరియు బంగ్లాదేశ్‌లను రిజర్వ్ జట్లుగా ప్రకటించారు. పాకిస్తాన్ అంతర్‌ప్రాంతీయ సమన్వయ మంత్రిత్వ శాఖకు ఫెడరల్ కార్యదర్శిగా కూడా ఉన్న వానీ, జాతీయ జట్టు భాగస్వామ్యానికి సంబంధించి ప్రభుత్వ నిర్ణయాన్ని పీహెచ్‌ఎఫ్ అనుసరిస్తుందని అన్నారు. ప్రస్తుత విధానం ప్రకారం భారత్‌పాకిస్తాన్ ద్వైపాక్షిక సిరీస్‌లు నిషేధించబడ్డాయని స్పష్టం చేస్తూనే, టోర్నమెంట్ కోసం పాకిస్థాన్ భారత్‌కు వస్తుందని పంజాబ్ ముఖ్యమంత్రి



భగవంత్ మాన్ మంగళవారం తెలిపారు. బహుళ జాతీయ టోర్నమెంట్లలో ఎలాంటి సమస్య లేదు. భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగలేవన్నారు. క్రీడా మంత్రిత్వ శాఖ కార్యాలయ మెమోరాండం ప్రకారం, భారతదేశం ఆతిథ్యం ఇచ్చే బహుళపక్ష క్రీడా ఈవెంట్లలో పాకిస్తానీ ఆటగాళ్లు, జట్లు పాల్గొనవచ్చని పేర్కొంటూనే, అథ్లెట్లు, అధికారులు మరియు అంతర్జాతీయ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల కోసం మరింత సహాయక వీసా విధానాన్ని సూచించింది. కాగా ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ దశ అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు జలంధర్‌లో జరగనుంది. అనంతరం నవంబర్ 4న సెమీఫైనల్స్, నవంబర్ 5న ఫైనల్ జరుగుతాయి. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్‌పాకిస్తాన్ లీగ్ మ్యాచ్ నవంబర్ 1న జలంధర్‌లో జరగనుంది మరియు ఇది పంజాబ్ దినోత్సవంతో ఏకకాలంలో జరుగుతుంది.




# ఆసియా కప్‌లో 17 ట్రోఫీలతో భారత్

## పురుషుల టీమ్‌కు 9, మహిళలకు 8 టైటిళ్లు



| YEAR | WINNER |
|---|---|
| 2004 | INDIA |
| 2005-06 | INDIA |
| 2006 | INDIA |
| 2008 | INDIA |
| 2012 | INDIA |
| 2016 | INDIA |
| 2018 | BANGLADESH |
| 2022 | INDIA |
| 2024 | SRI LANKA |

న్యూఢిల్లీ: క్రికెట్ ప్రపంచంలో ఆసియా కప్ టోర్నమెంట్‌పై భారత జట్లు సంపూర్ణ ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. పురుషుల జట్టుతో పాటు మహిళల జట్టు కూడా అద్భుత ప్రదర్శనలతో అదరగొడుతోంది. రెండు జట్లు సాధించిన విజయాల సంఖ్యను కలిపి చూస్తే ప్రపంచ దేశాలు విస్తుపోయే అసాధారణ రికార్డు భారత్ పేరున ఉంది. పురుషులు అలాగే మహిళల జట్లు సాధించిన విజయాలను సంయుక్తంగా పరిశీలిస్తే ఆసియా కప్ చరిత్రలో భారత్ మొత్తం 17 ట్రోఫీలను తన ఖాతాలో వేసుకుంది.

శ్రీలాంక జట్టు పురుషుల విభాగంలో ఆరు అలాగే మహిళల విభాగంలో ఒకటి కలిపి మొత్తం 7 ట్రోఫీలతో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక పాకిస్థాన్ జట్టు కేవలం పురుషుల విభాగంలో రెండు ట్రోఫీలు మాత్రమే సాధించగా, మహిళల జట్టు ఒక్కసారి కూడా ఈ టైటిల్‌ను గెలుచుకోలేకపోయింది. దీనివల్ల పాకిస్థాన్ కేవలం రెండు ట్రోఫీలతో చాలా వెనుకబడి ఉంది. పురుషుల ఆసియా కప్ చరిత్రలో భారత జట్టు అత్యంత విజయవంతమైన జట్టుగా కొనసాగుతోంది. పదేపదే మెరుగైన ప్రదర్శన కనబరుస్తూ భారత పురుషుల జట్టు ఈ మెగా టోర్నీలో తిరుగులేని శక్తిగా అవతరించింది. ఇప్పటివరకు జరిగిన టోర్నమెంట్లలో టీమిండియా ఏడుసార్లు వన్డే సిరీస్‌లు, అలాగే రెండుసార్లు టీ20 ఫార్మాట్లలో కలిపి మొత్తం 9 సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ఈ జాబితాలో శ్రీలంక 6 ట్రోఫీలతో రెండో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ కేవలం రెండు సార్లు మాత్రమే ఈ ఘనత సాధించింది. ఇక పురుషుల క్రికెట్‌లోనే కాకుండా మహిళల ఆసియా కప్ టోర్నీలలోనూ భారత జట్టు తిరుగులేని జోరును ప్రదర్శించింది. ఇటీవల ముగిసిన ఫైనల్ పోరులో ప్రత్యర్థి శ్రీలంక జట్టును చిత్తుగా ఓడించి 8వ సారి టైటిల్‌ను కైవసం చేసుకుంది.

ఈ విజయంతో మహిళల విభాగంలో భారత్ తన విజయాల పరంపరను మరింత విస్తరించింది. శ్రీలాంక అలాగే బంగ్లాదేశ్ జట్లు చెరో ఒక్కసార మాత్రమే ఈ ట్రోఫీని గెలుచుకోగా, భారత మహిళల జట్టు 8 సార్లు విజేతగా నిలిచి రికార్డు సృష్టించింది.

### జావెలిన్లు విరిగిపోవడంతో

# రుమేష్‌కు ఎదురుదెబ్బ

**కొలంబో:** శ్రీలంక స్టార్ జావెలిన్ త్రోయర్ రుమేష్ పతిరాగే, విమాన ప్రయాణంలో తన అనేక జావెలిన్లు దెబ్బతినడంతో, ఐచినగోయాలో జరగనున్న 2026 ఆసియా క్రీడల సన్నాహాలకు ఎదురుదెబ్బ తగిలింది. సెప్టెంబర్ 13న హంగేరిలోని బుడాపెస్ట్‌లో జరిగిన తొలి ప్రపంచ అథ్లెటిక్స్ అల్టిమేట్ ఛాంపియన్‌షిప్‌లో పతిరాగే పురుషుల జావెలిన్ త్రో టైటిల్‌ను గెలుచుకున్నాడు. శ్రీలంక నివేదికల ప్రకారం, అతను కొలంబోకు తిరిగి వస్తుండగా అతని జావెలిన్‌లు దెబ్బతిన్నాయి."నేను 90కి పైగా విసుర్లకు ఉపయోగించిన మూడు జావెలిన్‌లు దెబ్బతిన్నాయి. ఇది విమానయాన సంస్థ పొరపాటు అయి ఉండవచ్చు, కానీ ఇలాగే జరుగుతుంది. ఇది



పెద్ద సమస్య కాదు. నేను ముందుకు సాగిపోతాను," అని శ్రీలంక తో పతిరాగే చెప్పినట్లుగా ఉటంకించారు. 23 ఏళ్ల ఈ ఆటగాడు ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ, బుడాపెస్ట్‌లో 91.09 మీటర్ల భారీ త్రోను నమోదు చేశాడు. ఈ ఏడాదిలో అతను మూడుసార్లు 90 మీటర్ల మార్కును అధిగమించగా, ఇది అతని కెరీర్‌లో తాజా హైలైట్‌గా నిలిచింది. జూలైలో, గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ నీరజ్ చోప్రాను ఓడించి పతిరాగే స్వర్ణం గెలుచుకున్నాడు. ఈ నెల ప్రారంభంలో, అతను బ్రస్సెల్స్‌లో జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్‌లో కూడా విజయం సాధించాడు. ఇక భారత ఆటగాడు చోప్రా ప్రస్తుతం గాయంతో ఆటకు దూరంగా ఉండగా, పాకిస్థాన్ ఆటగాడు అర్షద్ నదీమ్ ఫామ్ కోల్పోయిన ఇబ్బంది పడటం, పురుషుల జావెలిన్ స్వర్ణ పతకానికి ప్రధాన పోటీదారులలో ఒకరిగా పతిరాగే ఆసియా క్రీడల్లోకి అడుగుపెట్టనున్నాడు.

# డేవిస్ కప్‌కు యూకీ భాంబ్రి దూరం

**న్యూఢిల్లీ:** భారత కీలక డబుల్స్ క్రీడాకారిణి యూకీ భాంబ్రి, దక్షిణ కొరియాతో జరిగే డేవిస్ కప్ క్వాలిఫయర్ మ్యాచ్‌కు దూరమైనట్లు జట్టు కెప్టెన్ రోహిత్ రాజ్‌పాల్ మంగళవారం ధృవీకరించారు. "యూకీ కాలి గాయంతో అంతగా బాగా లేడు, అతను డేవిస్ కప్‌లో ఆడేందుకు అందుబాటులో ఉండకపోవచ్చు. కాబట్టి, మా జట్టు కూర్పు ఎలా ఉండబోతుందో చూడటానికి మేము ఆ అంశంపై కసరత్తు చేస్తున్నాము. నిజానికి డేవిస్ కప్‌కు ముందు వారంలో మేము అలా చేయకూడదు.



కానీ దురదృష్టవశాత్తు, మేము అలా చేయవలసి వస్తోంది," అని రాజ్‌పాల్ అన్నారు. ఈ నెల ఆరంభంలో జరిగిన యూఎస్ ఓపెన్‌కు ముందు భాంబ్రి కుడి తొడ కండరాల నొప్పితో బాధపడ్డాడు. తొలి రౌండ్‌లో ధక్షినేశ్వర్ సురేష్‌తో జతకట్టిన 34 ఏళ్ల అతను, నెదర్లాండ్స్‌పై భారత్ సాధించిన విజయంలో కీలక పాత్ర పోషించాడు. భంబ్రి లేకపోవడం భారత జట్టుకు పెద్ద సవాలుగా మారింది, దీంతో వారు కొత్త డబుల్స్ జోడీని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇటీవల యూఎస్ ఓపెన్ పురుషుల డబుల్స్‌లో రెండో రౌండ్‌కు చేరిన ఎన్. శ్రీరామ్ బాలాజీ, తుది జట్టులో చోటు దక్కించుకునేందుకు ప్రధాన అభ్యర్థిగా ఉన్నారు.




### మహిళల టి20 ర్యాంకింగ్స్‌లో

# అగ్రస్థానంలో శ్రీచరణి

## రెండో స్థానంలో దీప్తి

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 ప్లేయర్ ర్యాంకింగ్స్ మంగళవారం విడుదలయ్యాయి. భారత స్పిన్నర్ శ్రీ చరణి తన కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, ఆమె సహచరి దీప్తి శర్మ నాలుగు స్థానాలు ఎగబాకి రెండో స్థానానికి చేరుకుంది. శ్రీలంకతో జరిగిన మహిళల టీ20 ఆసియా కప్ ఫైనల్‌లో చరణి 4/20తో అద్భుత ప్రదర్శన కనబరచడంతో, ఈ లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్నర్ తొలిసారిగా 800 పాయింట్ల మార్కును దాటి, తన కెరీర్‌లోనే అత్యుత్తమమైన 804 పాయింట్లకు చేరుకుంది. అలాగే ఆసియా కప్‌లో 14 వికెట్లతో టోర్నమెంట్ యొక్క అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచిన దీప్తి రెండవ స్థానానికి చేరుకుంది. బంతితో అద్భుతమైన టోర్నమెంట్ ప్రదర్శన తర్వాత సీమర్ నందాని శర్మ 10 స్థానాలు ఎగబాకి 94వ స్థానానికి చేరుకోగా, లెగ్ స్పిన్నర్ ప్రేమా రావత్ ఈ వారంలోనే అతిపెద్ద పురోగతిని సాధించి, 50 స్థానాలు ఎగబాకి 96వ స్థానానికి చేరుకుంది. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో, షఫాలీ వర్మ యొక్క అద్భుత ప్రదర్శన ఆమెను ఏడవ స్థానం నుండి ఆరవ స్థానానికి ఎగబాకేలా చేసింది. ఆసియా కప్‌లో షఫాలీ 236 పరుగులతో అత్యధిక స్కోరర్‌గా నిలిచి 741 రేటింగ్ పాయింట్లను కలిగి ఉంది. ఐదు ఇన్నింగ్స్‌లలో 213 పరుగులు చేసి 745 పాయింట్లతో ఐదవ స్థానంలో స్మృతి మంధాన ఉంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో కూడా షఫాలీ గణనీయమైన పురోగతి సాధించింది. ఐదు స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి చేరుకోవడంతో పాటు, కెరీర్‌లోనే అత్యుత్తమమైన 221 రేటింగ్ పాయింట్లను కూడా అందుకుంది.



# అమ్మకాల ఒత్తిడి

వాణిజ్యం

## సెన్సెక్స్ 778 పాయింట్లు, నిఫ్టీ 280 పాయింట్లు నష్టం




**ముంబై, సెప్టెంబరు15 :** పెరుగుతున్న చమురు ధరలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌పై ప్రభావం చూపడంతో, ట్రేడింగ్ సెషన్ చివరి దశలో అమ్మకాలు తీవ్రతరం కావడంతో భారత బెంచ్‌మార్క్ సూచీలు మంగళ వారం భారీ నష్టాలతో ముగిశాయి. మెటల్, రియల్టీ, కెమికల్ స్టాక్‌లు భారీ అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో, ప్రధాన సూచీలు కూడా నష్టాల్లోకి జారాయి. సెన్సెక్స్ 777.94 పాయింట్లు లేదా 1.04శాతం క్షీణించి 74,003.82 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 279.50 పాయింట్లు లేదా 1.19 శాతం నష్టపోయి 23,118.60 వద్ద ముగిసింది. నిఫ్టీ టెక్నికల్ ఔట్‌లుక్‌పై వ్యాఖ్యానిస్తూ, నిఫ్టీ 23,300 మద్దతు స్థాయిని నిర్ణయాత్మకంగా ఛేదించిందని, ఇప్పుడు కీలకమైన 23,000 మార్కుకు చేరువవుతోందని మార్కెట్ నిపుణులు తెలిపారు. "23,000 స్థాయి కంటే దిగువకు నిలకడగా పడిపోతే, సూచీ 22,800 వైపు మరింత బలహీనపడే అవకాశం ఉంది. అదే సమయంలో, మార్కెట్ తిరిగి పుంజుకున్నప్పుడు 23,300-23,500 స్థాయిలు మొదటి నిరోధక శ్రేణిగా (రెసిస్టెన్స్ బ్యాండ్‌గా) పనిచేసే అవకాశం ఉంది" అని ఒక మార్కెట్ నిపుణుడు పేర్కొన్నారు. నిఫ్టీ సూచీలో భారత్ ఎలక్ట్రానిక్స్ (బిఇఎల్), శ్రీరామ్ ఫైనాన్స్, ఇండిగో అగ్ర నష్టాల స్టాక్‌లుగా నిలిచాయి. బ్రాడ్‌మార్క్ సూచీలతో పోలిస్తే విస్తృత మార్కెట్ వెనుకబడింది, ఇది పెట్టుబడిదారులలో బలమైన రిస్క్ విముఖతను సూచిస్తుంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 2.12 శాతం పడిపోగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 2.43 శాతం క్షీణించింది. రంగాల వారీగా కూడా పనితీరు చాలా వరకు ప్రతికూలంగా ఉంది. ముఖ్యంగా రియల్టీ స్టాక్‌లు అమ్మకాల ఒత్తిడిని ఎక్కువగా ఎదుర్కొన్నాయి. నిఫ్టీ రియల్టీ సూచీ 4 శాతం పతనమై, ఈ సెషన్‌లో అత్యంత పేలవమైన పనితీరు కనబ రిచిన రంగాల సూచీగా నిలిచింది. దానితర్వాత నిఫ్టీ కెమికల్ సూచీ ఉంది. దీనికి విరు ద్ధంగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాక్స్ విస్తృత మార్కెట్ ధోరణికి భిన్నంగా పయనిం చాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ సుమారు 2శాతం లాభపడి, సెషన్‌ను లాభాలతో ముగించిన ఏకైకరంగాల సూచీగా నిలిచింది.



# ఆగస్టులో ఆటోమొబైల్ అమ్మకాల మోత

**ముంబై, సెప్టెంబరు 15:** భారత ఆటో పరిశ్రమ పటిష్ఠమైన వృద్ధి దశలో ఉందని తెలిపిన ఎస్ఐఎఎం భారత ఆటోమొబైల్ రంగం సరికొత్త రికార్డులతో దూసుకుపోతోంది. 2026 ఆగస్టు నెలలో ప్యాసింజర్ వాహనాలు (పివి), త్రీ వీలర్లు, టూ వీలర్ల హోల్‌సేల్ విక్రయాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే అమ్మకాలు భారీగా పెరిగాయని 'సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మానుఫ్యాక్చరర్స్' విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తు న్నాయి. ఎస్ఐఎఎం డేటా ప్రకారం.. ఆగస్టులో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 4,39,309 యూనిట్లుగా నమోదయ్యాయి. అదేవిధంగా త్రీవీలర్ల విక్రయాలు 22.8 శాతం వృద్ధితో 93,764 యూనిట్లకు, టూవీలర్ల అమ్మకాలు 10.5 శాతం వృద్ధితో 20,34,698 యూనిట్లకు చేరాయి. ఈ రికార్డు స్థాయి వృద్ధిపై ఎస్ఐఎఎం డైరెక్టర్ జనరల్ రాజేశ్ మేనన్ మాట్లాడుతూ "భారత ఆటోమొబైల్ పరిశ్రమ ప్రస్తుతం పటిష్ఠమైన వృద్ధి దశలో ఉంది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే తక్కువ బేస్ ఉండటం, మార్కెట్లో బలమైన డిమాండ్ వాతావరణం నెలకొనడం ఈ వృద్ధికి దోహదపడ్డాయి" అని వివరించారు.

# ద్రవ్యోల్బణం ఎఫెక్ట్..

## వడ్డీ రేట్లు పెంచేందుకు ఆర్‌బిఐ రెడీ?




**ముంబై, సెప్టెంబరు 15:** ద్రవ్యోల్బణం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఆర్‌బిఐ) వడ్డీ రేట్ల పెంపు సైకిల్‌ను ప్రారంభించే అవకాశం ఉందని సిస్టమాటిక్స్ గ్రూప్ నివేదిక పేర్కొంది. అక్టోబర్ తొలి వారంలో జరిగే ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) సమావేశంలో ఇందుకు సంబంధించిన తొలి సంకేతాలు కనిపించొచ్చని తెలిపింది. ప్రస్తుతం 5.25 శాతంగా ఉన్న రెపో రేటు క్రమంగా 6.5 శాతానికి చేరే అవకాశముందని అంచనా వేసింది. ఆగస్టులో రిటైల్ ద్రవ్యోల్బణం 4.82శాతానికి పెరిగింది. జులైలో ఇది 4.45 శాతంగా ఉంది. కొత్త సిరీస్‌లో ఇదే అత్యధిక స్థాయి. వరుసగా మూడో నెలలోనూ ఆర్‌బీఐ లక్ష    ్యంగా పెట్టుకున్న 4 శాతం మధ్యస్థ స్థాయిని దాటింది. ఆహార ద్రవ్యోల్బణం కూడా 5.95 శాతానికి చేరింది. జులైలో ఇది 5.52 శాతంగా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార ధరల పెరుగుదల మరింత ఎక్కువగా ఉంది. అక్కడ ఆహార ద్రవ్యోల్బణం 6.13 శాతంగా ఉంది. హోల్‌సేల్ ధరల ద్రవ్యోల్బణం కూడా ఆగస్టులో 9.92 శాతానికి పెరిగింది. జులైలో ఇది 9.78 శాతంగా ఉంది. కూరగాయలు, సుగంధ ద్రవ్యాల ధరలు ప్రధాన ఒత్తిడిగా మారాయని నివేదిక తెలిపింది. ఇంధనం, ఇంధన ఆధారిత ఉత్పత్తుల ధరలు, తయారీ వ్యయాలు కూడా ధరల పెరుగుదలను విస్తృతం చేస్తున్నాయని పేర్కొంది. ద్రవ్యోల్బణం ఇదే వేగంతో కొనసాగితే అక్టోబరు- నవంబరు నాటికి ఆరు శాతాన్ని దాటొచ్చని అంచనా వేసింది.

# రూ.3.93 లక్షల కోట్లను వెనక్కి తీసుకున్న ఆర్‌బిఐ

**ముంబై, సెప్టెంబరు 15:** బ్యాంకింగ్ వ్యవస్థలో పేరుకుపోయిన అదనపు ద్రవ్య లభ్యతను (లిక్విడిటీ) నియంత్రించేందుకు ఆర్‌బిఐ మరోసారి రంగంలోకి దిగింది. తాజాగా నిర్వహించిన 'వేరియబుల్ రేట్ రివర్స్ రెపో' (విఆర్‌ఆర్‌ఆర్) వేలం ద్వారా రూ.3,93,352 కోట్లను ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంది. బ్యాంకింగ్ వ్యవస్థలో అదనపు నిధులను తగ్గించి, మనీ మార్కెట్ రేట్లను రెపో రేటుకు అనుగుణంగా ఉంచడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టింది. ఈ వేలం కోసం ఆర్‌బిఐ రూ.5 లక్షల కోట్ల నోటిఫైడ్ మొత్తాన్ని ప్రకటించగా, బ్యాంకుల నుంచి రూ.3,93,352 కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి. వచ్చిన బిడ్లన్నింటినీ ఆర్‌బిఐ ఆమోదించింది. ఈ నిధులను 5.24 శాతం కటాఫ్, వెయిటెడ్ యావరేజ్ రేటుతో స్వీకరించినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. సెప్టెంబర్ 11 నాటికి బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత సుమారు రూ.10.73 లక్షల కోట్లుగా ఉన్నట్లు అంచనా. బ్యాంకులు ఇటీవల భారీగా ఫారిన్ కరెన్సీ నాన్‌రెసిడెంట్ (ఎఫ్‌సిఎన్‌ఆర్‌బి) డిపాజిట్లను సమీకరించడమే ఈ అదనపు నగదుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ డిపాజిట్ల ద్వారా వచ్చిన విదేశీ కరెన్సీని బ్యాంకులు ఆర్‌బిఐతో స్వాప్ చేసుకోవడంతో వాటికి పెద్ద మొత్తంలో రూపాయి ద్రవ్యం అందుబాటులోకి వచ్చింది. ఈ అదనపు నిధులను నియంత్రించేందుకు గత నెల నుంచి ఆర్‌బిఐ వరుసగా విఆర్‌ఆర్‌ఆర్ వేలాలను నిర్వహిస్తోంది. విఆర్‌ఆర్‌ఆర్ వేలంతో పాటు మరో కీలకమైన చర్యను కూడా ఆర్‌బిఐ ప్రకటించింది. అదనపు ద్రవ్యాన్ని మరింత సమర్థంగా నియంత్రించేందుకు ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ (ఓఎంఓ) కింద రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను విక్రయించనుంది. మూడు విడతల్లో ఈ అమ్మకాలు జరగనున్నాయి. మొదటి విడతలో భాగంగా సెప్టెంబరు 17న రూ.50వేల కోట్ల విలువైన సెక్యూరిటీలను విక్రయిస్తారు. ఆ తర్వాత సెప్టెంబర్ 21, 28 తేదీల్లో రూ.25వేల కోట్ల చొప్పున రెండు విడతల్లో వేలాలు జరుగుతాయి. ఇదే నెల ఆరంభంలో నిర్వహించిన ఓవర్ నైట్ విఆర్‌ఆర్‌ఆర్ వేలంలో కూడా ఆర్‌బిఐ రూ.3.53 లక్షల కోట్లకు పైగా నిధులను సమీకరించింది.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.